REGD. NO. A. 18

విడిప్రతి 0-20 న. పై.

శుక్రవారం 5-4-63

విరోధి

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [సంచిక 14

పెమ్మరాజుపైక్రమశిక్షణచర్య?

ఇటు పార్టీనాయకుడు, అటు ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షులిరువురిచే పరిశీలన?

కార్యదర్శిత్వాన్నుండి తొలగించాలనే ఆలోచనగూడానట

హైదరాబాదులేఖ
మా విలేఖరి

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు, కాంగ్రెస్ క్రమశిక్షణ నిబంధనలకు, అధిష్ఠానవర్గంవారు అడపా, దడపా యిచ్చిన ఆదేశాలకు తిన్నంగా, కాంగ్రెస్ గౌరవ, ప్రతిష్ఠలకు భంగకరంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణపై క్రమశిక్షణ గైకొంటారా అనే సమస్య యిక్కడ రాజకీయవర్గాలలో ప్రముఖంగా వినవస్తున్నది.

కాంగ్రెసుకు, కాంగ్రెస్ నాయకులకు మొదటినుంచి కొండమీది కోమటివారి రహస్యపు గోలవలె, అన్ని విషయాలను బహిరంగంగా బజారుస్థాయిలో అలోడనలు, తర్జనభర్జనలు జరుపుకోవడం పరిపాటి అయిపోయింది. "నాకు రహస్యం అంటూ యేమిలేదు. అంతా బహిరంగమే" అన్న గాంధీజీని యీ ఒక్కవిషయంలో నైనా, కాంగ్రెస్‌వాదులు యింకా అంటిపట్టుకోని వుండటం వారికి గర్వకారణం గావచ్చును. ఐతే గాంధీజీ పరిభాషలో "రహస్యము"కు అర్థం అన్యాయాలేరు, వాటి ప్రమాణస్థాయిలు వేరు. అంతేగాని అన్నివిషయాలను, అందరికి, అయినవి, గానివి బజార్లలో దండోరా వేయకోవాలని గాంధీజీ యిన్నడు కోరలేదు. కాని యీ మినహాయింపులను, పరిధులను పదలిపేసి కాంగ్రెస్‌వాదులు సంస్థాగత అంతరంగిక విషయాలనుగూడా బజారుల కెక్కింది, కాంగ్రెసుకు అప్రతిష్ఠను కొరి తెచ్చుకుంటున్నారు.

ఇలాంటివి తగవని, సంస్థాత్మక వ్యవహారాలన్నింటిని బజార్లకు ఎక్కించరాదని, బహిరంగవిమర్శలకు ఆ విషయాలను గురిచేయరాదని అధిష్ఠానవర్గం గత దశాబ్దం లోనూ ఎంతచేదన్నా బయటపొర్లయినా హెచ్చరికగా అదేపదేపదే చెపుతూనేవుంది. అలా జాతరుచేయకుండా, అంతరంగిక విషయాలను బజారులకీడ్చడం క్రమశిక్షణా నిబంధనలక్రింద శిక్షార్హమని అధిష్ఠానవర్గం హెచ్చరించిందిగూడా. కాంగ్రెస్ వాదులు ఒకరినొకరు బహిరంగంగా విమర్శించుకోవడం, ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడం, ఒకరిపై ఒకరు పరువునష్టం దావాలు వేసుకోవడం, ఒకరిపై ఒకరు పోలీసు కేసులు పెట్టుకోవడం, ఒకరిపై ఒకరు కోర్టులలో కేసులు వేసుకోవడం, ఒకరిపై ఒకరు ప్రివిలేజ్ మోషన్లు యిచ్చుకోవడం, ఒకరిపై ఒకరు ప్రివిలేజ్ కమిటీలకు ఫిర్యాదులు చేస

జమీన్‌రైతు

శ్రీ శోభకృత్ చైత్ర శుద్ధ ద్వాదశి
శుక్రవారం 5-4-1963

తీవ్రమైన ఆరోపణ

నెల్లూరు జిల్లాలో దేశరక్షణనిధి సేకరణకు సంబంధించి, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ పి. సి. సుబ్బారెడ్డి గారు చేసిన ఆరోపణ చాల తీవ్రమైనది. యథాలాపంగా అనధికార్ల ప్రస్తావన గూడా జరిగినా, వారి విమర్శ, ఆరోపణ ముఖ్యంగా అధికార్లమీదనే కేంద్రీకృతమైనది.

రక్షణనిధికి ప్రజలిచ్చిన విరాళాలన్నీ పూర్తిగా జమకాలేదని, అందులో కొంత గుటకాయస్వాహా అయినదని వారు వెలిబుచ్చారు. జిల్లాకు కేటాయించబడిన మొత్తం (80 లక్షలు) ఈపాటికెప్పుడో వసూలైనదని, కాని అది యిచ్చిన మొత్తంలో చేరలేదనిచెప్తూ, ఆ కొరవ 4, 5 లక్షలు ఎవరి జేబిలోకి పోయినవో చూడవలసిందిగా వారు హెచ్చరించారు. రక్షణనిధిసేకరణ అనధికార్ల ఆధ్వర్యంలో జరిగినంతవరకు ఎలాంటి అంకోశన రాలేదని, అది అధికార్లకు మారిన విమ్మటనే ఇలాంటి ఆరోపణలు వస్తున్నవని వారన్నారు. తాను నెల్లూరుకు వచ్చినప్పటినుండి వినబడుతున్న వాటిని ఆధారంచేసుకొని తాని విమర్శ గావిస్తున్నాననిగూడా శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారన్నారు.

శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు ఈ విమర్శలను యథాలాపంగా చేయలేదు. ఈ విషయమై వారి ఉపన్యాసాలు ఉద్రేకంతోను, ఆవేశంతోను జరిగాయి. దేశ రక్షణకు ఉద్దేశింపబడిన ధనాన్ని మింగ్రింగినవాళ్లే ఉరితీయాలని యుద్ధాయపాలెం సభలోను; ఆ ధనాన్ని అలాంటివారి పొట్టలు చీల్చి బయటకు తీయాలని నిడిగుంటపాలెం సభలోను శ్రీ పి. సి. అన్నట్లు వార్తలు. వారు ఇంత తీవ్రంగా, కఠినంగా మాట్లాడినారంటే, కేవలం నిరాధారంగా, బాధ్యతా రహితంగామాట్లాడివుంటారని భావించలేము. వారి మాటలలో ఎంతో హృదయావేదన, బాధ వ్యక్తమైనది.

అసలు ఈ రక్షణనిధి సేకరణ వ్యవహారమంతా గందరగోళంగా జరిగింది. ఇందులో ఏమాత్రం నిర్బంధంలేదని ప్రకటించిన ప్రభుత్వం, ప్రతి జిల్లాకు మొత్తాన్ని నిర్ణయించి, ఆ లక్ష్యసాధనలో అధికార్లను నిర్బంధించింది. అలాంటి పరిస్థితిలో అధికార్లు సైతం, ప్రభుత్వ నీతినే అనుసరించారు; ఒకవైపు నిర్బంధంలేదంటూనే, మరొకవైపు బలప్రయోగానికిదిగక తప్పలేదు. గ్రామ మునసబు మొదలు ప్రతి స్థాయిలో, ప్రతి అధికారికి, ఉద్యోగికి ఈ నిధిసేకరణ బాధ్యత అప్పగించబడింది. ఇంత విస్తృత ప్రాతిపదికపై, ఇన్నివందల మంది చేతిమీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో లొటుపాట్లకు, అవినీతికి ఆస్కారం వుండవచ్చు. అవి ఎంత వరకు, ఏరూపంలో అనేదితెలియకుండా చెప్పడం బాధ్యతారహితంగా వుంటుంది.

అసలు ఈ పరిస్థితి కలుగుటకు కారణం ప్రభుత్వం. రక్షణనిధిని మాటలలోవలె చేతలలోగూడా ప్రజల స్వేచ్ఛకు వదలి, అధికార్లకు అందులో ప్రమేయం కల్పించకుంటే, ఈనాడు ఈ అపవాదుకు ఆస్కారముండేదికాదు. ఒకవేళ నిర్బంధంగా వసూలు చేయదలచి వచ్చుడు, దానిని శాసనబద్ధంగా నిర్వర్తించివుంటే, ఈ అనారోగ్యకర, అవాంఛనీయమైన వాతావరణం ఏర్పడి వుండేదికాదు. రక్షణనిధి దేశంకొరకు ఉద్దేశింపబడింది; అది స్వచ్ఛందంగా జరిగినంతవరకు తాను తన దేశంకొరకు చేస్తున్నానని ప్రతిఒక్కరు సంతోషపడి వారు. కాని నిర్బంధంలేదంటూ అధికార్లచే నిర్బంధం ప్రయోగింపబడడంతో అది దేశంకొరకుగాక, అధికార్లకొరకు చేసినట్లయినది. ఇది యిచ్చిన ప్రజలకు, సేకరించిన అధికార్లకుగూడా జుగుప్సాకరంగానే వుండినది. అధికార్లు రక్షణనిధిపై తమకాలాన్ని కేంద్రీకరించడంతో ప్రభుత్వ నిత్య కార్యకలాపాలు కుంటుపడడమేగాక; 17 లక్షల రక్షణనిధి కొరకు, కనీసం 50 లక్షల భూమిశిస్తులు వగైరాల వసూలు నిల్చిపోయింది. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యతవహించవలసివుంటుంది.

రక్షణనిధికి సంబంధించి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు చేసిన ఆరోపణ త్రోసివేయదగినదిగాదు. అది జిల్లా పాలన మీద, జిల్లా అధికార్లమీద మాయని మచ్చ. ఈ విషయంలో ప్రజలనే విచారణకు పూనుకోవలసిందిగా శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు కోరారు. ప్రజలలో ఆ మాత్రం చైతన్యముంటే, అపాటి బాధ్యతనువారు గుర్తించేవారైతే రక్షణనిధికి అధికార్ల నిర్బంధాలు అవసరమయ్యేదిగావు; అవినీతికి, దుర్వినియోగానికి అవకాశమేవుండేదిగాదు. అధికార్లలో అవినీతి వున్నదంటే, అందులో సగం బాధ్యత ప్రజలది. అందువల్ల రక్షణనిధి దుర్వినియోగం విషయంలో విచారణ ప్రజలకు సాధ్యమయ్యేదికాదు; అది జరిగేదిగూడాగాదు. అందువల్ల శ్రీ సుబ్బారెడ్డిగారి ఆరోపణ యదార్థమయితే, విచారించి దోషులను ఏరి వారిపై చర్య జరపడం; అది కేవలం అపోహేఅయితే తమనిర్దోషిత్వాన్ని రుజువుచేసుకోవడం రక్షణనిధి సేకరణకు జిల్లా స్థాయిలో ఆధ్వర్యం వహించిన జిల్లాకలెక్టరు బాధ్యతైయున్నది. ఈ కళంకం కేవలం జిల్లా అధికార్లదేగాదు; ప్రభుత్వానిది గూడా.

ఈ విషయంలో సమగ్రవిచారణ జరిగి, వాస్తవిక పరిస్థితులు ప్రజలకు తెలియనప్పుడు, ఈ కళంకంతో జిల్లాలోని అధికారులు తమ బాధ్యతలను గౌరవప్రతిష్ఠలతో నిర్వర్తించలేరని మాత్రం చెప్పక తప్పదు.

శ్రీ ఉమామహేశ్వర రావుకు హైదరాబాదులో సన్మానం

కేంద్రప్రభుత్వ నూనె గింజల కమిటీ ఉపాధ్యక్షులుగా శ్రీ గోగినేని ఉమామహేశ్వరరావుగారు బాధ్యతవహించిన సందర్భంలో, 1 తేది హైదరాబాదులో, ఆ కమిటీ ఉద్యోగులు, సిబ్బంది వారి గౌరవార్థం అల్పాహారవిందు చేసారు. ఈ సందర్భంలో కమిటీ కార్యదర్శి డాక్టరు ఎం. ఎస్. పటేల్ ఉపన్యసిస్తూ, కమిటీకి స్వంత కార్యాలయ భవనము, ఉద్యోగుల గృహవసతి కల్గించిన పుణ్యం శ్రీ ఉమామహేశ్వరరావుగారిదని ప్రశంసించారు. రాజకీయవేత్తలు, పార్లమెంటు సభ్యులు వున్న ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా శ్రీ ఉమామహేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక గావడం వారి సుహృద్భావానికి నిదర్శనమన్నారు, అకౌంట్ ఆఫీసరు శ్రీ నార్ల గౌరీశంకరరావు. శ్రీ ఉమామహేశ్వరరావు ఈ సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, కమిటీ ఉద్యోగుల రిక్రియేషన్ క్లబ్బుకు రూ 10/-లు విరాళమిచ్చారు.

—ఓ. వి.

ఈ వారం లో మనదేశం

చైనా మరొక ఎత్తు!

తాను ఖైదీలుగా పట్టుకున్న 3213 మంది భారత యుద్ధఖైదీలను ఏప్రెల్ 10 తేదినుండి భారతప్రభుత్వ స్వాధీనంచేయుగలనని చైనా ఆకస్మికంగాతెల్పడం సంభ్రమాశ్చర్యాలను కొల్పుతున్నది. అనాడు సరిహద్దుయుద్ధంలో పురోగమనంగావిస్తూ, వున్నట్లుండి యుద్ధవిరమణ ప్రతిపాదన చేసింది. ఈనాడు, ఇండియాలోని చైనా పౌరులను భారతప్రభుత్వం హింసలకు గురిచేస్తున్నదని, యుద్ధవిరమణరేఖను వుల్లంఘిస్తూ తనను రెచ్చగొడుతున్నదని భారత ప్రభుత్వంపై తీవ్రమైన ఆరోపణలు గావిస్తూ, భారతయుద్ధఖైదీల విడుదల ప్రకటన గావించింది. చైనావాళ్లు ఎప్పుడు, ఎందుకు, ఏపనిచేస్తారో ఈశ్వరునికిగూడా అంతుదొరికేట్లులేదు.

నిజంచెప్పడమనేది, నిష్కపటంగా వ్యవహరించడమనేది చైనావారి బాణకానికి విరుద్ధమైన విషయాలు. తాను ఖైదీలుగా తీసుకున్న భారతసైనికులసంఖ్య 3287 అని డిసెంబరు 26 తేది చైనా చెప్పింది. అందులో 716 మందిని మనకు స్వాధీనంచేసింది. ఇప్పుడు 3213 మందిని స్వాధీనంచేయగలనని చెప్తున్నది. అంటే వాళ్ళలెక్కప్రకారం కనీసం 3929 మంది ఖైదీలు వారిస్వాధీనంలో వుండివుండాలి. కాని మొదట తప్పుడులెక్కలు యిచ్చింది. కాని యిప్పుడు తెల్పుతున్న 3213 మంది అనే సంఖ్యగూడా సరైనదికాదు. జనవరి 21 తేది పార్లమెంటులో మన రక్షణ మంత్రి శ్రీ చవాన్ ప్రకటించినదానినిబట్టి మనసైనికులు 5490 మంది ఆచూకీ తెలియవలసివున్నది. అంటే వీరందరూ దాదాపు చైనాఖైదీలుగానే పట్టుబడివుండాలి. ఇప్పుడు విడుదలచేయబడేవారుగాక, మరొక 2 వేలమందైనా చైనానిర్బంధంలో వుండిపోతారనేది స్పష్టం. వీరివిడుదలకు చైనా తిరుగా ఎప్పుడు ముహూర్తం నిర్ణయించుకుంటుందో తెలియదు. ఇప్పుడు చైనా స్వాధీనంచేయబోతున్న 3 వేలమందిలో కంపెన్గ్రేడు ఆఫీసర్లు 30 మంది వున్నారట; తక్కినవారందరూ మామూలు సైనికులు.

భారత ప్రభుత్వ నిర్బంధంలోవున్న 2,100 మంది చైనా పౌరుల మార్పిడి వుద్దేశ్యం, భారతసైనికులు విడుదల ప్రతిపాదనలోవున్నా, ఆ ప్రస్తావనమాత్రం చైనా ఆ ప్రకటనలో చేసినట్లు లేదు. కాని తన పౌరులను చేరవేసుకొనుటకు ఒక ఓడను పంపగలనని చైనా భారత ప్రభుత్వానికి వ్రాయడాన్నిబట్టి, భారత సైనికుల విడుదలలో చైనా వుద్దేశ్యాన్ని కొంతవరకు గ్రహించవచ్చు. మనదేశంలో పిల్ల మేక అందరూ కలసి చైనీయులు 20,000 మంది వున్నారు. ఇందులో 12,000 మంది పెద్దవాళ్లు; ఇందులో ప్రస్తుతం ప్రభుత్వ నిర్బంధంలో వున్నవారు 2,100 మంది; ఇందులో 1,400 మంది తమ స్వదేశానికి పోగలమని కోరుకోగా, తక్కినవారు యిచ్చటే వుండి పోగలమని చెప్పారు. వెళ్లేవారిని వుండమని నిర్బంధించడంగాని, పోనివారిని పొమ్మని ప్రాణంతీయడంగాని జరుగదని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

భారతయుద్ధఖైదీలను విడుదల చేయుటకు చైనాచేసిన ఈ ఆకస్మిక ప్రతిపాదన వెనుక ఒక బ్రహ్మాండమైన సరికొత్త ఎత్తుగడ గర్భితమై వుంటుందని రాజకీయ పరిశీలకుల వూహ. కొలంబో ప్రతిపాదనలకు తిలోదకాలిచ్చిన చైనా ఈ విధంగా అదేశాల సానుభూతిని పొందతలపెట్టి వుండవచ్చునని ఒకవూహ. తాను ఇంత ఔదార్యంను హృద్భావంతో వ్యవహరిస్తున్నా, ఇండియా సంభాషణలకు సిద్ధంకాలేదనే అపవాదును మననెత్తిన వేయుటకు పన్నిన పన్నాగమని మరొకవూహ. ఏమైతేనేమి చైనా ఈ ప్రతిపాదన కుయుక్తితో కూడినదనుటలో సందేహంలేదు. అది ఏమిటో అనేది బయటపడకుండాపోదు.

ప్రస్తుతానికి మూడువేలమంది భారత వీరులు క్షేమంగా స్వదేశానికివచ్చి, వారి కుటుంబాలతో చేరబోతున్నందుకు మనం సంతోషపడకుండా వుండలేము.

ఏమిజరుగుతుంది?

సరిహద్దు సమస్య ఏమవుతుంది? తిరుగా చైనా దండయాత్ర చేస్తుందా? దీనికి ఎవ్వరూ సమాధానం చెప్పలేకున్నారు. టిబెట్‌లో సైనికసమీకరణ, యుద్ధ ప్రయత్నాలనుబట్టి, వేసవిలో చైనా దాడివుండవచ్చునని అభిప్రాయం సర్వసాధారణంగా ఏర్పడింది. అక్టోబరు యుద్ధం మనలను నిద్రలేపినట్లే, ఇప్పుడు ఈ యుద్ధవాతావరణంగూడా మనకు అవసరమేమోననిపిస్తుంది.

కాని పశ్చిమరాజ్యాలు ఇంతతొందరలో చైనాదండయాత్ర ప్రమాదముంటుందని భావించడంలేదట. ఈ విషయం 'హిందుస్థాన్ టైమ్స్' పత్రిక లండన్ విలేఖరి కథనాన్నిబట్టి తెలుస్తున్నది. చైనా ప్రస్తుతం ఇండియాకు పంపుతున్న శ్రీముఖాలు, దానిపై గావిస్తున్న ప్రచారము, చైనా స్వంతసమస్యలు, ఇండియాకు పశ్చిమరాజ్యాల రక్షణసాయం, చైనా-రష్యా సంబంధాలలోవచ్చిన క్రొత్తమార్పు ఈ అన్ని కారణాలనుబట్టి లండన్‌లోని చైనా విషయజ్ఞులు అవిధమైన నిర్ణయాలకు వచ్చినట్లు ఆ విలేఖరి కథనం.

ఇండియాపై చైనా ప్రచారయుద్ధం ఇండియాబలహీనతలు, చైనా-రష్యా సంభాషణలకు జరిగిన నిర్ణయం ఏమ్మకే వుత్పత్తమైనదని; ఇండియా యుద్ధప్రయత్నాలను తన శాంతి సామరస్య కృషితో పోల్చి ప్రపంచానికి చూపడం; సోషలిస్టు ప్రపంచంమీద జరిగేకుట్రలలో ఇండియా,సామ్రాజ్యవాదుల, ముఖ్యంగా అమెరికా, పక్షమే వహిస్తుందని సోషలిస్టు రాజ్యాలకు చాటడం చైనా ప్రచార వుద్దేశ్యమని భావింపబడుతున్నది. చైనా బెదరింపులలోగూడా, అక్టోబరు ముందునాటి పదప్రయోగం కనబడడం లేదని ఈ వర్గాల వుద్దేశ్యం. పశ్చిమ రాజ్యాలతో ముఖ్యంగా ఇంగ్లండు, పశ్చిమ జర్మనీ, తనకు సమీపంగావున్న జపాన్‌తో వర్తక వాణిజ్యాలను పెంపొందించుకొనుటకు ప్రయత్నిస్తూ, దానికి భంగకరంగా ఇండియాపై తెంతవరకి చైనా సిద్ధంకాబోదనిగూడా వారి నమ్మకం. రష్యాతో తనభేదకారణాలలో ఇండియాపైయుద్ధం ఒకటికాబట్టి, తానుగా రష్యాతో సంభాషణలకు ఆరాటపడుతున్న ప్రస్తుత సమయంలో దానికి భంగకరంగా చైనా వ్యవహరించబోదని ఆవర్గాల విశ్వాసం. చివరి కారణం కొరియాయుద్ధంతర్వాత అమెరికాతోగాని, అది బలపరచే మరేదేశంతోగాని ప్రత్యక్షంగా ఘర్షణపడకుండడం చైనా నీతిగా వుంటున్నదని, ఇండియావట్ల అది ఇప్పుడు తద్భిన్న వైఖరిని అనుసరించబోదనిగూడా అంటున్నారు. ఈ సందర్భంలో ఫార్మోసా వుదహరింపబడుతున్నది. వీటన్నిటికిమించి ఇండియా అన్నివిధాల సమాయత్తమై, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధంగావడం. విజయం తప్పదు అన్నప్పుడుతప్ప ముట్టడికి పూనుకోగూడదనేది మావో సిద్ధాంతం. ఆ పరిస్థితి నేడు ఇండియాలోలేదు.

అయితే చైనా మనసరిహద్దు పొడవునా సైనిక సన్నాహం చేయడంలోని వుద్దేశ్యమేమి? అంటే, యిదమిద్ధమైన సమాధానం దొరుకుటలేదు. ఇండియాను కలవరపెట్టి, చికాకుపరచి, దాని దీక్షను, ప్రయత్నాన్ని సడలించి, అదమరపించి దెబ్బతీయడం చైనా వుద్దేశ్యంగా వుంటుందా? కమ్యూనిస్టుల సహజలక్షణాన్నిబట్టి చైనా ఇప్పుడు అనుసరించబోయేమార్గం శాంతి, సామరస్యాల నాటకంగా వుంటుందని చైనా విషయజ్ఞులవూహ. యుద్ధఖైదీల విడుదల చైనా యీ కపట నాటకాన్ని రుజువు చేస్తున్నదిగదా!

ఏమైనా ప్రధాని శ్రీ నెహ్రూ పలుపర్లు హెచ్చరిస్తున్నట్లు ఎలాంటి విపత్కర పరిస్థితినైనా విజయవంతంగా ఎదుర్కొనుటకు సంసిద్ధంగావడమే నేడు మనకర్తవ్యం.

మహారాష్ట్ర ఆడపడచు-ఆంధ్రుల కోడలు

పార్లమెంటులో నీటి పంపకం చర్చ అనంతరం మధ్యప్రదేశ్ సభ్యులొకరు అన్నారట-"ఎట్లయినా మహారాష్ట్రకు కొంత అన్యాయం జరిగినట్లే నా అభిప్రాయం"-అని.దానికి ఆంధ్రసభ్యురాలు శ్రీమతి విమలాదేవి సమాధానమిచ్చిందట- "కృష్ణ మహారాష్ట్ర ఆడపడుచు, ఆంధ్రుల కోడలు. తన కోడలిని చక్కగా ఏలుకుంటానంటుంది ఆంధ్ర. కాని పద్ధతికి విరుద్ధంగా తన కూతురు (కృష్ణ)ను తన యింటివద్దనే వుంచుకుంటానంటుంది మహారాష్ట్ర."

విమలాదేవిగారి ఈ చమత్కారానికి, సామ్యానికి నదీజలాల వివాదవేడి వటాపంచలై చుట్టూ వున్నవారు విరగబడి నవ్వారట.

అపహాయిత్యం

కృష్ణ, గోదావరి నదీజలాలపంపకం విషయంలో కేంద్రప్రభుత్వ పరిష్కారంపై మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు, ఆ ప్రజాప్రతినిధులు అటు ఆయాశాసనసభలలోను, యిటు పార్లమెంటులోను చేస్తున్న అపహాయిత్యానికి హద్దులున్నట్లులేదు. వీరి వాదమంతా 1951 ఒడంబడికకంటే తమకు తక్కువనీరు కేటాయింపబడినదనిగాదు; ఆంధ్రప్రదేశ్‌కు అన్నిప్రాజెక్టులు అనుమతింపబడినవనే ఈర్ష్యాసూయలుమాత్రమే.

ఇరిగేషన్‌శాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ పార్లమెంటులో అంకెలవివరాలతో మైసూరు మహారాష్ట్రలవాదాలు ఎంత చేసబలైనవో స్పష్టంచేసారు. 1951 ఒప్పందముప్రకారం మహారాష్ట్రకు 206, మైసూరుకు 300, ఆంధ్రకు 600 శతకోటిఘనపుటడుగులనీరు వచ్చివుండేది. కాని ఇప్పటి తాత్కాలికఏర్పాటుప్రకారం ఆ రాష్ట్రాలకు వరుసగా 400, 600, 800 శ.కో.ఘ.అ. నీరు రాగలదని శ్రీ అలగేశన్ చెప్పారు. ఇదిగూడా ఆ రెండురాష్ట్రాలవారిని సమాధానపరచలేదు. పార్టీతత్వాలు వదలి, ప్రాంతీయవాదాలతో, ముఖ్యంగా మహారాష్ట్రీయులు వీరావేశాన్ని ప్రదర్శించారు. ఒకపత్రికవ్రాసినట్లు ప్రాంతీయతత్వాలకు ఎప్పుడూ దూరంగావుండే ఆర్. కె. ఖడిల్కర్‌గూడా నిలకడనుకోల్పోయి, చివరకు ఆంధ్రసభ్యురాలు శ్రీమతి విమలాదేవి "నోరుమూయించండి" అనే అనర్హపువర్తనకుగూడాదిగారు. ఆదార్యరంగా, విమలాదేవి, శ్రీమతి యశోదారెడ్డి వగైరా ఆంధ్రసభ్యులందరూ ఈ మహారాష్ట్ర, మైసూరుసభ్యుల అహంయిత్యానికి సరైన

—తరువాయి 7 వ పేజీలో

ఇదీ లోకవృత్తం

లోకసంచారి

★ చైనాతో పాకిస్థాన్ ఎందుకు సరిహద్దుసంధి చేసుకున్నది?
★ క్యూబాలో మళ్లీ రేగింది!
★ అరబ్బీ ఐక్యతకు అన్నీ చిక్కులే!
★ భాయీభాయీ మహామాయ

చైనాతో పాకిస్థాన్ ఎందుకు సరిహద్దు సంధిచేసుకున్నదీ వివరంగా తెలియ వస్తున్నది. 1959 లో మనం చైనాతో సరిహద్దు విషయంలో సర్దుకుంటామని భయపడి, అట్టి సర్దుబాటును పాకిస్థాన్ ఆక్షేపించింది; 1960 లో ఆ అభిప్రాయాన్నే పునరుద్ఘాటించింది. ఐతే మనం ఆ రోజుల్లో చైనామీద గట్టి అనుమానం కలిగివుండలేదు; మన దృష్టిలో పాకిస్థానే మనకు ప్రబల శత్రువుగా కనిపించెను. మనకు దగ్గరవున్నది, మనకూ దానికీ తగాదావున్నది, అమెరికన్ ఆయుధాలు తెచ్చిపెట్టుకుని కూర్చున్నది. అందువలన అప్పటి మీననాయకులలో మన బుద్ధి ఆ విధంగా వికసించింది. అందువల్లనే ఆ సమయంలో పాక్-ఇండియా సంయుక్త రక్షణసంధికి రమ్మని మనల్ని అయూబ్ ఖాన్ స్వయంగా ఆహ్వానించినా మనం లెక్కచేయలేదు. ఎక్కిన కొమ్మ దిగకూడ దనుకుంటిమి.

దివెలే కొంత వింటూవున్నా, మన కెందుకనో అప్పుడు చైనావైపుకు దృష్టి పోలేదు. దాపునవున్న ఈ దాయాదిపోరే పరమ కంటకంగా కనిపించినది.

ఇక ఇప్పుడు పాకిస్థాన్ భావించిందేమంటే (ఇది పాక్ ప్రవృత్తిని ఊహించి వ్యాఖ్యానించేవారి అభిప్రాయసారాంశం): "మీరు అనాడు మేము రమ్మంటే ఒప్పందానికి రాలేదుగనక, అందుకు ఫలితం మీరిప్పుడు అనుభవిస్తూవున్నారు. ఇప్పుడు మీతోపాటు మమ్మల్నెందుకు చైనా వారి ఆగ్రహానికి గురికమ్మంటారు? అమెరికాతో ఒప్పందం వున్నదిగనక మీరు మమ్మల్ని ఏమీచేయలేరు; పైగా మేమంటే మీకే భయం. ఇప్పుడు చైనాతో ఒప్పందం కుదిరిందిగనక ఆ వైపునుంచీ భయంలేదు. మీ అలీనవిధానాన్నే మేమూ మా రీతిగా అవలంబించినాము. మీరిద్దరిదగ్గరా ఇచ్చిన మట్టుకు అన్నీ పుచ్చుకుని ఎవరికీ చెందని వంటారు. మేము ఒకపక్షానికిచెందివున్నా రెండోపక్షానికి చెందివుంటే మా తటస్థతకు రానికేమీ భంగంరాదుగదా!"

ఇంకొకరి వ్యాఖ్యానమేమంటే 'ఇప్పటి ఈ ఆవాస్తవిక వాదుల ప్రభుత్వం భారత కేంద్రంలో వున్నన్నాళ్లూ మాకు పొత్తు కుదరదు. వాస్తవిక వాదులను అందులో చేర్చుకోవలసిందని మీకిదే నోటీసు' అని పాకిస్థాన్ అంటున్నట్లు అర్థం తీయవచ్చునట.

ఈ పిచ్చి పోకడలకంటె ఒక విధంగా పాకిస్థాన్ అనిపించవచ్చుగదా! 'ఇప్పటి చైనా తెలిసిందా చైనా మాయ! ఇకరండి. మన తగాదాలెన్నివున్నా మన భూఖండం మీదకు ఎవరినైనా రానిస్తామా?' ఇట్లా

—కొరవ 8 వ పేజీలో



విమానాలు శ్రేణులుకట్టి పయనించడం వైమానికదళం విన్యాసాలలో ఒకటి; ఇది పరిపూర్ణ రక్షణకుగూడా ఎంతో ముఖ్యం. హిమాలయ శ్రేణుల దాపున భారత రక్షణ విమాన శ్రేణులను పై చిత్రంలో చూడవచ్చు.

బద్వేలు ఉపఎన్నికలో త్రిముఖ పోటీ
రత్న సభాపతిబలం తమకు వుండగలదని కమ్యూనిస్టుల ఆశ

ఉపసంహరణలు పూర్తి కాగా, పోటీలో ముగ్గురు అభ్యర్థులు నిలబడినారు. (1) కాంగ్రెస్-శ్రీ వాగిరెడ్డి సుబ్బారెడ్డి (2) స్వతంత్రపార్టీ-శ్రీ వడ్డెమాని వెంకటరామారావు (3) కమ్యూనిస్టుపార్టీ-శ్రీ గజ్జెల మల్లారెడ్డి.

ఇందులో శ్రీ సుబ్బారెడ్డి మంచిపేరు గల సామాన్య పాతకాంగ్రెస్‌వాది. సంస్థ పరంగా ఏదైనా చెడ్డపేరువుంటే అదితప్ప, వ్యక్తిగతంగా మచ్చలేని వాడంటారు. కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మల్లారెడ్డి ప్రస్తుతం డిటెన్యూగా జైలులో వున్నారు. ఎన్నిక కొరకు విడుదల గావింపబడలేదు. ఇక నిది ఈ నియోజకవర్గం గాక పోయినా, జిల్లా కమ్యూనిస్టు నాయకుడు కాబట్టి కమ్యూనిస్టులకు సంబంధించి స్థానికాభిమానాలు అడ్డురావు. ఇక స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ రమణరావు స్వర్గీయ చిదంబరం కుమారుడని తప్ప, రాజకీయాలకు క్రొత్త. కాంగ్రెస్ స్వతంత్రపార్టీ అభ్యర్థులిరువురూ ఒకే (కమలకూరు) గ్రామస్థులు.

ఇందులో ఎవరి అవకాశాలు ఎట్లా వుంటాయి? మొదటిసంగతి ఇది ఏనాడూ కమ్యూనిస్టులను అభిమానించినస్థానంగాదు. ఆ సంగతి కమ్యూనిస్టులకు బాగా తెలుసు. కాంగ్రెస్-స్వతంత్ర పోటీవుండి, అది తమ స్థానం కానిచోట కాంగ్రెస్‌ను సమర్థించాలనే కమ్యూనిస్టుపార్టీ విధానానికిగూడా యిది విరుద్ధం. అయితే వారు పోటీకి ఎందుకు దిగినట్లు? చైనా యుద్ధంతర్వాత ప్రజలలో తమ పరపతి ఏవిధంగావుందేది మీరు పరీక్షించదలచుకున్నారా? జైలులో నిర్బంధింపబడిన అభ్యర్థికాబట్టి, ప్రజల సానుభూతికి పాత్రమయ్యే అవకాశముం

—కొరవ 11 వ పేజీలో

వ్యర్థవ్యయం మానండి
విలాసాలకు
స్వస్తి చెప్పండి
దేశరక్షణ కృషిని
బలపరచండి

నరముల సత్తువకు-
-బలకరమైన ఆహారము

ఆఫ్రికాట్లు -	స్పెషల్ బ్రెడ్ -
అత్తిపండ్లు -	ద్రాక్షబన్ -
చెర్రిఫ్రూట్సు -	క్రీమ్‌కేక్ -
పెద్దద్రాక్ష -	బటర్ బిస్కట్సు -
బాదం - అక్రోట్ -	క్రీమ్‌రోల్సు -

పూర్ణ బిస్కట్ ఫ్యాక్టరీ

టెలిఫోన్ :: 294

సుబేదారుపేట — నెల్లూరు.

ఈవారంలో ఆంధ్ర శాసనసభ
జైళ్లు, సహకారం, మంత్రిమండలి పద్దులపై చర్చల సమీక్ష

ఆంధ్రప్రదేశ శాసనసభ క్రిందటివారం జైళ్లు, న్యాయశాఖ, సహకారం, సాధారణ పరిపాలనా శాఖల తాలూకు గ్రాంట్లను వరుసగా ఆమోదించింది. ఆలోపున నదీ జలాల సమస్యపై భారతప్రభుత్వ నిర్ణయం ప్రకటించడం, దానిపై కొంత చర్చకూడ జరిగింది. ఆ నిర్ణయం కాంగ్రెసుపార్టీ సభ్యులలో చాలావరకు సంతృప్తి, ప్రతిపక్ష సభ్యులలో తీవ్ర అసంతృప్తి కలిగించింది. సభాపతి హక్కులను గురించీ, శాసనసభ హక్కులనుగురించీ సభాపతి చేసిన ఒక ముఖ్యప్రకటన, న్యాయ నిర్వాహణలో మంత్రులజోక్యం కలిగించుకుంటున్నారని ఆరోపిస్తూ శ్రీ కె. వి. నారాయణరెడ్డి తెచ్చిన ప్రతిపాదనపై న్యాయవ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆ ఆరోపణను నిరాకరిస్తూ చేసిన ప్రకటన గతవారపు శాసనసభా కార్యకలాపాలలోని ముఖ్యాంశాలు.

నెల్లూరు జిల్లాలో కొందరు పోలీసు ఉద్యోగులపైన, కొందరు ఉన్నతవర్గాల కులపైన కమ్యూనిస్టు సానుభూతిపరులు దౌర్జన్యం జరిపారని ఆరోపిస్తూ ఆ జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిని గురించి ప్రభుత్వ

శ్రీ సి. వి. హెచ్. రావు

దృష్టికితెస్తూ మరొక ప్రతిపాదనకూడా వచ్చింది. కొన్ని ప్రశ్నోత్తర సందర్భాలలోనూ, సాధారణ పరిపాలనా శాఖ విషయాలపై చర్చలోనూ కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలనీ, వారికి జైలులో సౌకర్యాలనీయాలనీ, కమ్యూనిస్టు పార్టీ సభ్యులకోరికను ప్రభుత్వం నిరాకరించిన కారణంగా ఆ పార్టీ సభ్యులు వాకౌట్ చేయడం జరిగింది

న్యాయ, జైళ్లశాఖపై చర్చ

న్యాయ, జైళ్లశాఖ పద్దు పై చర్చ అంత క్రితం వారంనుండీ సమీక్షావారంలోకూడా కొనసాగింది. జైళ్ల నేరస్థులు కేవలం శిక్ష అనుభవించేందుకుగాను ఉన్నవి కావనీ, వారిలో పరివర్తన కలిగి తమ్ముతాము సంస్కరించుకోడానికి అవకాశాలు కల్పించే దన్నదృష్టితో జైళ్ల నిర్వహణ పద్ధతిలో మార్పులు చేయబడుతున్నాయనీ, ఆరు బయలుజైళ్లు నెలకొల్పి, శిక్ష అనుభవిస్తున్న వారికి ఉపయోగకరమయిన వృత్తులలో శిక్షణ ఇచ్చి వారు నిరాయుతితో జీవించే అవకాశం కల్పించడానికి కృషి జరుగుతున్నదని ఆ శాఖమంత్రి తమ ప్రకటనలో తెలియజేశారు. అట్టి ఆరు బయలుజైలు పోలాసిలో ఒకటున్నది. కడపలోనూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలోనూ రెండు ఆరుబయలు జైలు ఏర్పాటు చేయబడుతుంది. నాగార్జునసాగర్‌లో ఖైదీలను ప్రాజెక్టుపనికి ఉపయోగించవచ్చును.

—కొరవ 11-వ పేజీలో

పేరుపొందిన చికిత్స

జమ్మివారి లివర్‌క్యూర్

పసిబిడ్డల లివర్, స్ప్లీన్ వ్యాధులకు పరమౌషధము

వ్యాధి లక్షణాలను ఆదిలోనే గుర్తించండి:

ఆకలి మందగించటం - అజీర్ణం - విరాళుగా ఏడుస్తూండటం - కొంచెంగా జ్వరం - పొట్ట పెరగటం - మట్టిరంగుగా లేదా తెల్లగా విరేచనం.



జమ్మివారి డాక్టర్లు ముఖ్యమైన పట్టణాలకు ప్రతి నెలా వస్తారు.
వివరాలకు వ్రాయండి:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్

హెడ్ ఆఫీసు: మద్రాసు-1.

బ్రాంచిలు: బొంబాయి-4 — బెంగుళూరు-2 — కలకత్తా-7 — ఢిల్లీ-6 — సికింద్రాబాదు — లక్నో — నాగపూరు-1 — పాట్నా-4 — తిరుచిరాపల్లి-7 — విజయవాడ-3 — విజయనగరం.

ఇతర జిల్లాలు

అర్థ శతాబ్దంపాటు విద్యారంగాన్ని
అలంకరించిన మహావ్యక్తి

ఆచార్య వెంకటరంగయ్య

*** హైదరాబాదులో గురుపూజ ***

దాదాపు అర్థశతాబ్దంపాటు విద్యారంగంలో సేవచేసి, వేలాదిమందిని విజ్ఞానవంతులనుగావించి, కీర్తిగౌరవాలనుపొందిన ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య గారికి, శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి దంపతులు గురుపూజ గావించి, ఘనతర సత్కారం జరిపారు.



ప్రసిద్ధ రాజకీయవాదులు, సాహితీవేత్తలు, న్యాయమూర్తులు సభ్యులుగాగల అహ్వానసంఘం పక్షంగా, ఈ 'గురుపూజ' కార్యక్రమం, మార్చి 30 వ తేది ఆంధ్రరాజధానిలోని రవీంద్ర భారతిభవనంలో భక్తిగౌరవ వాతావరణంలో కన్నుల పండుగగా జరిగింది.

రమ్యాలంకృతమైన వేదికమీద శ్రీ వెంకటరంగయ్య దంపతులు ఆసీనులై వుండగా, శ్రీ షేక్‌హుసేన్ బృందంవారి మంగళవాద్యాలమధ్య తెర తొలగింది. 'రండి దయచేయండి పండితులు రసజ్ఞులు' అని మృదుమధురకంఠంతో శ్రీమతులు సీత, అనసూయలు స్వాగతగీతం పాడారు. 'గురువే నమస్తే' అని శ్రీ రజనీకాంతరావు భక్తిగీతాన్ని ఆలపిస్తుండగా శ్రీ కృష్ణశాస్త్రి దంపతులు, ఆచార్య వెంకటరంగయ్య దంపతులను పుష్పమాలలతో, సుగంధంతో, పన్నీరుతో అర్చించి, నూత్నవస్త్రాలు సమర్పించారు. వెంకటరంగయ్యగారికిమ్మలు, ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ సత్యనారాయణరాజుగారు సన్మానపత్రం చదివి, దానిని ఒక పేటికలో వుంచి గురుసమర్పణం గావించుకున్నారు.

ఈ గురుపూజ మహోత్సవానికి శ్రీ వెంకటరంగయ్యగారి సహపాఠకులు శ్రీ కొంత వెంకటరామమూర్తిగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ, అలనాటి ద్రోణాచార్యులు;

—కొరవ 10 వ పేజీలో

హిమగిరి తైలం



యింతవరకును తగ్గించగల శక్తిగలది. మెదడు, నేత్రములకు, చలువనిచ్చి శిరోజములను పెంపొందింప చేయును.

కన్నడ, కేరళ, తమిళ, ఆంధ్ర దేశములలో అనేక సంవత్సరములుగా ప్రఖ్యాతి బడసినది.

అన్నిషాపులలోనుదొరకును

Ratan Misri Depot,
Mallikarjunappa St.,
Avenue Road Cross,
BANGALORE-2.

అశోకా రాయల్ టాల్కు పౌడర్ డీలక్సు



నూతనోత్సాహానికి, మరులు గొలుపు పరిమళానికి, వేలాది సిసీకారలు, సౌందర్యవతులు ఈ అపూర్వమైన రాయల్‌టాల్కు పౌడరుడీలక్సును ఉపయోగించి, వారి సౌందర్యమును పెంపొందింపకొనుచున్నారు.

విజయా కెమికల్సు, 35, క్లెమెన్సురోడ్డు - వేపేరి - మద్రాసు-7.

స్టాకిస్టు:. రామా ఏజన్సీస్ - నెల్లూరు.

పస్తులెరుగని పంజాబు
పాడిపంటలతో సరితూగే సైనికజీవనం

[ఇటీవల పరిశోధకులతోపాటు పంజాబురాష్ట్రం పర్యటించివచ్చిన శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, ఆ రాష్ట్రాన్ని వ్యాసరూపంలో 'జమీన్‌రైతు' పాఠకుల కండ్లముందు వుంచుతున్నారు. గతంలో మధ్యప్రదేశ్, బీహారు, రాజస్థాన్ లను గూర్చి శ్రీ రాఘవయ్యగారు వ్రాసిన వ్యాసములు పాఠకులను మిక్కిలిగా ఆకర్షించాయి. పంజాబు వ్యాసావళిలో మొదటిభాగాన్ని చదవండి.

—సం. జ. రై.]

పాకిస్తాను వంపకం జరిగిన తరువాత పంజాబు త్రైఆబ్ అయింది. పంచఆబ్ (నీరు) అనగా అయిదు నదులు ప్రవహించే రాష్ట్రం కాబట్టి దేశ విభజన జరిగే వరకు పేరును సార్థకపరచుకున్నది. జీలం, చీనాబ్ నదులు పాకిస్తానుకు వెళ్ళినందువల్ల రవివ్యాస్ (మనం బియ్యాస్ అని పొరపాటుగా పిలిచేపేరు) సాత్‌లేజ్ (మనం సట్లేజ్ అంటాము) లతో నేటి విభక్త పంజాబు ప్రజలు తృప్తిపడవలసి వచ్చినది. పైనచెప్పిన మూడు నదులేకాక ఇక్కడికి సమీపమైన ఢిల్లీ దూరంలోవుండే యమునకూడ కాలువల గుండ కావలసినన్ని నీళ్లను అవసరాన్ని బట్టి పంపిస్తు వుంటుంది. అందువల్ల పంజాబులో నీటికొరత వుండనేవుండదు. అదికంగా వెల్లువవచ్చే నీటిని వెళ్లగొట్టుకోవడమే ఈ రాష్ట్రముయొక్క ముఖ్యమైన సమస్య.

పాడిపంటలకు పంజాబు పేరుపడ్డ భూమి. ముఖ్యంగా హరియానా ప్రాంతంలో 25 శేర్ల పాలు (52 పౌన్లు) దినానికి అన్ని చెప్పే గున్నఏనుగవలె విస్తరించి వుండే బర్రెగొడ్డు ఖరీదు 3 వేలనుండి 4 వేల రూపాయలవరకు పలుకుతుంటుంది. 8 శేర్ల పాలిచ్చే (అంతకుమించియివ్వడం సకృతు) ఆవువెల అయిదువందలుంటేహెచ్చు. కృష్ణవర్ణాన్ని యమునాసైకతంలో తప్ప వికోశం ఎరుగని ఇక్కడి ప్రజలు నల్లపశువులపై ఇంత ప్రేమ ఎందుకు పెర్చుకుందో ఊహించలేక పోయినాను. 15 శేర్లపాలు ఇచ్చే బర్రెల వెల 2000 రూపాయలకు వరకు పెరుగుతుంటుంది. కొన్నిటికి వుండే ముక్కుతాడు ఇనుపగొలుసులే. రేపుడి సందులను వరిహసించే హరియానా ఎద్దుల జత 2 వేలకు తగ్గదు; బరువు బండ్లను లాగే కంచరగాడిద (మ్యూల్) ఖరీదు వేయి రూపాయలు. అడవులు అంతగా లేనందువల్ల ఉత్తరప్రదేశంలోవలె పీనుగలు వుండవు. ఇసుకప్రాంతాలు లేనందువల్ల రాజస్థానలోవలె ఒంటెలు కనపడవు. చాలు తప్పకుండ ప్రపంచ యుద్ధాలకు బలిహారణను సమర్పిస్తుండే పంజాబీయులు రంజిత్ సింగు నాటి గుఱ్ఱాలపిచ్చిని వదలిపెట్టి [150 సంవత్సరాలక్రితం పంజాబును కాశ్మీరును పరిపాలించిన ఒంటికంటి రంజిత్‌సింగు సుందరమైన శ్వేతాశ్వం కొరకు పారుగునవున్న ఒక సుల్తానుతో యుద్ధంలోపడించి, గుఱ్ఱాన్ని గెలుచుకొని, దానికి వెండితోతాపిన లాయాన్ని కట్టించి, బంగారు రేకుతో గిట్టలను అలంకరించి తనివితీర్చినాడు] బ్రిటిషువారు తక్కువ వ్యయంతో ఎక్కువ ఫిరంగి బరువులను లాగుటకు మొట్టమొదట ఇండియాలో ప్రవేశపెట్టిన కంచరగాడిదలకు అలవాటుపడడానికి వారి సమరశీలతమే కారణము కావచ్చు. ఈ ఖరములకు పుట్టిల్లు అఫ్‌గనిస్తానము, పర్షియాదేశాలు. గుఱ్ఱాలకుగూడ పర్షియా, అరేబియాలే జన్మస్థానాలు. వాటి పరిసరాలలో వున్నందువల్ల ఇండియా మెట్టినయిల్లుగా ఏర్పడడంలో విచిత్రమేమి లేదు. తూర్పుకు పొమ్మేకొద్దీ నాలుగైదు అడుగుల ఎత్తుకు ఎదిగే ఈ జంతువులు చిన్నచిన్నవై దారిలిమూటలు మోయుటకు

> ### శ్రీ వెన్నెలకంటి
> ### రాఘవయ్య

మాత్రమే పనికివచ్చును బహు చెడ్డ సిందాగర్భితమైన తిట్టుగా మారుట వాటి దురదృష్టము. నేటి పంజాబులో కంచరగాడిదలు బండ్లులాగుటకు, సవారికి ఉపయోగపడుచున్నవి.

బర్రెలకున్న గౌరవం ఆవులకు లేదు

పంజాబులో ఎక్కడబట్టినా బర్రెలపాడి భూ జీవనానికి, సైనిక జీవనానికి కొంచెం వెనక ముందుగా వస్తుంటుంది. దేశంలో కంతటికి మేలైన పాడి బర్రెలను కలిగినందుకు రోహతక్ నివాసి కృష్ణలాల్ పశువుల కొట్టానికి నిన్ననే వెళ్ళి చూచాము. లచ్చమ్మ అనే బర్రెను చూపించి, బహుమతి యోగ్యతాపత్రాన్ని చదివి వినిపించి నాల్గువేలకు అడిగినా ఇయ్యలేదన్నాడు. దున్నపోతు తీమను చూపి 2000 ధర వచ్చు నన్నాడు. పంజాబురైతులకు దున్నపోతులసేద్యము సరిపడదు. ఆపోతుల కవసరమైనవాటిని నిలుపుకొని మిగతవాటిని పరాయి దేశాలకు అమ్మకొంటుంటారు. బర్రెలకున్నంత గౌరవం ఆవులకు లేదు. ఆవుపాల ఖరీదు శేరు 7 అణాలు. బర్రెవి 10 అణాలు. బర్రెల కొమ్ములు పొట్టేళ్లవలె వంకరలు తిరిగివుంటాయి. ఎద్దులవి ముందుకువాలిన బుంగకొమ్ములు.

జాట్‌లు: శిక్కులు

ఖండింపబడిన 14 పంజాబుజిల్లాలను హరియానా అని, శిక్కులప్రదేశమని రెండుగా భాగించవచ్చు. హరియానాఅంటే ఆకుపచ్చని సారవంతమైనదేశమని అర్థం. దక్షిణ, తూర్పుజిల్లాలైన రోటక్, కర్నాల్, హిస్సార్, గుర్గాం ఢిల్లీకి ఆనుకొనివున్నందువల్ల, హిందీనిమాట్లాడుతూ హిందూమతస్థులైన జాట్‌ప్రజలకు ఉనికిపట్టు. గట్టిగా నిలువబడి యుద్ధంచేయడంలో జాట్లు పేరువడ్డవారు. వీరి ప్రస్థానం రాజస్థానంలోకి కూడ తొంగిచూస్తుంటుంది. ఉత్తర, పడమటిప్రాంతంవారు శిక్కుమతాన్ని అవలంబించినందువల్ల ప్రత్యేకతను పాటిస్తారు. భాష యిద్దరికీ ఒకటే. మతంలో కొంతే భేదం. శిక్కులకు మానవగురుపూజహెచ్చు. పటాటోపం పట్టరానంత. గడ్డాలకు మతాన్ని ఏకరువుపెట్టుతుంటారు. చేతులు బరలమీదనేవున్నట్లు మాట్లాడుతుంటారు.

—కొరవ 10-వ పేజీలో

బాలనేరస్థులపట్ల
మన బాధ్యతలు

భగవంతుని సృష్టిలో పుట్టగానే ఎవరూ నేరస్థులు, దుర్మార్గులు కారు. పుట్టిన ప్రతి శిశువు తాను పెరిగే పరిసర పరిస్థితులు ప్రభావములవలన, సాంఘికమశిక్షణవలన భవిష్యత్‌లో మంచి,చెడుగా తయారౌతాడు. విజ్ఞాన సత్ప్రవర్తకుడుగా తీర్చి దిద్దవలసిన బాధ్యత తల్లిదండ్రులది. అందులో ముఖ్యంగా తల్లిది. ఒక పురుషుడు విజ్ఞానవంతుడైతే తానుమాత్రమే లాభం పొందుతాడు. స్త్రీ గనక విజ్ఞానవంతురాలైతే కుటుంబం అంతా లాభం పొందుతుంది.

నేటి పిల్లలే రేపటిబాలురు. భావి జీవితంలో దేశభవిష్యత్ బాధ్యతను మోయవలసిన నేటిబాలురు సత్ప్రవర్తనులై, క్రమశిక్షణతో, దేశభక్తితో మహా నాయకులుగా రూపొందాలి. నేటి బాలురలో క్రమశిక్షణ లోపిస్తే రేపటి దేశంగతి అధోగతే.

పిల్లలు అసలు నేరంచేయడానికి కారణం వారిలో క్రమశిక్షణ లోపించటమే. ఈ నేరాలుచేసే పిల్లల్లో చాలవరకు తల్లిదండ్రులు వారి విషయంలో తగినశ్రద్ధ తీసుకోకపోవటమే మూలకారణమనిపిస్తుంది. తండ్రి తన ఉద్యోగ, వ్యాపార విషయాల్లో తీరికదొరకక పిల్లలగురించి శ్రద్ధతీసుకోలేకపోవడము; తల్లి బహుసంతానవతో, అనారోగ్యవతో అయి పిల్లల్ని అదుపులో పెట్టుకోలేకపోవటమో జరుతుంది. అంతేగాక భర్త, భార్యను పిల్లలఎదుట హీనంగా, పరుషంగా కేకలువేయుటం, తప్పులు ఎత్తిచూపటం, తిట్టటం, కొట్టటం చేస్తే ఇంక ఆ పిల్లలకు తల్లిఅంటే విలువేముంటుంది? అనుకరణలో పిల్లలు వారికి వారేసాటి. తండ్రి మార్గమే పిల్లలుగూడా అనుకరిస్తారు. దాంతో తల్లికి వారిమీద అదుపాజ్ఞలు పోయి విసిగెత్తి పిల్లల్ని వాళ్ళ కర్మానికి వాళ్ళను వదిలేస్తుంది. తల్లిగూడా ఒక్కొక్కప్పుడు పిల్లలమీద మమకారంతో వారుచేసే తప్పుపనులను, చెడు స్నేహాలను తండ్రికి తెలియకుండా కప్పిపెడుతుంది. మనం తప్పుపనులు చేసినా అమ్మ నాన్నతో చెప్పదు అనే నమ్మకం వాళ్ళలో

> ### శ్రీమతి రేబాల
> ### దమయంతీదేవి

కలుగుతుంది. ఏదో ఒకనాడు వాళ్ళుచేసే అల్లర్లు, తప్పుడుపనులు తండ్రికి తెలియటము, ఆయన కాస్త ఎక్కువ మోతాదులోనే దండించటము జరుగుతుంది. దాంతో భయంవల్లనో, పౌరుషంవల్లనో పిల్లవారు యిల్లువదలి పారిపోవటం మొదలగునవి జరగవచ్చు. ఇల్లంటే విడవగలుగుతారు గాని, ఆకలిని ఎట్లా విడుస్తారు? ఆకలి తీర్చుకోటానికి దొంగతనాలవంటి చిన్న చిన్న నేరాలకు పూనుకుంటారు.

జేబు దొంగతనములు, రైళ్లల్లో పరాకుగావున్నవారి సామానులు పట్టుకుపోయి అమ్మటము, దొడ్లలో అరవేసిన బట్టలెత్తుకుపోయి అమ్ముకోవటము మొదలైనవి ప్రారంభిస్తారు. వీళ్ళని ఎప్పుడో పట్టుకొని కోర్టుకు తీసుకరావటము జరుగుతుంది. ఇటువంటి పరిస్థితుల్లోకూడా తల్లిదండ్రులు

—కొరవ 8-వ పేజీలో

* కనిగిరి బావిస్థలం అక్రమ ఆక్రమణ
* కందుకూరు హైస్కూలు వార్షికోత్సవం
* లేగుంటపాడు పంచాయతీ పిర్యాదు

కనిగిరి ఆక్రమణ

కనిగిరి పంచాయతీలోని తిరుమల రాయుడి బావి నాలుగు వార్డులలోని ప్రజలకు ప్రాణప్రదమైనది. ఈ వార్డులలో మరెచ్చటా బావిత్రవ్వే అవకాశంలేదు; అంతా కొండరాయి. దిగుడుబావిగా వుండిన ఈబావి చేదబావిగామార్చబడింది. ఈబావి ప్రక్కనే పంచాయతీ సభ్యుడు శ్రీ అల్లీ సాహెబుగారి యిల్లు వున్నది. చేదబావిగా మారిన పిమ్మట ఆ బావికి, శ్రీ అల్లీసాహెబు యింటికిమధ్య కొంత ఖాళీస్థలం ఏర్పడింది. అది అవసరమైనది. కాని శ్రీ అల్లీసాహెబు ఆ స్థలాన్ని అంచెలు అంచెలుగా ఆక్రమించుకుంటూ, పెంకుటింటి వసారాలు నిర్మించి, యిప్పుడు బావినానుకొని గోడలు కట్టపోతున్నారు. ఇప్పుడు బావికి సంబంధించిన మురుగుగుంటగూడా అల్లీసాహెబు గారి సందులోకి పోయింది. ఇక రెండు రోజులు పోతే ఆ బావికూడా అల్లీసాహెబు గారి స్వంతమైపోయినా ఆశ్చర్యంలేదు. ఇంత విచ్చలవిడిగా దురాక్రమణ జరుగుతుంటే కిక్కురుమన్న పంచాయతీ పెద్ద గాని, అధికారిగాని లేరు. దీనిని నిరోధించక పోవడమేగాక, ఈ ఆక్రమణను పంచాయతీ అధికారులే ప్రోత్సహిస్తున్నారా అనిపిస్తుంది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారు మౌనానికి అర్థమేమో తెలియదు. పంచాయతీన్యాయం చేయలేకుంటే, ప్రజల ప్రియతమ అధికారిఅయిన కలెక్టరు శ్రీ రాజగోపాల్ గారైనా, ఈ విషయంలో ఆక్రమాన్ని అరికట్టవలసి వుంటుంది.

—ఒకపౌరుడు.

కందుకూరు వార్షికోత్సవం

జిల్లా పరిషత్తు హయ్యర్ సెకండరీ స్కూలు వార్షికోత్సవం, గత 30 వ తేది, జుడిషియల్ సెకండుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ వై. వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగింది. వారే స్కూలు పత్రికను ఆవిష్కరించారు. అందులోని కొన్ని విషయాలను శ్రీ ఎస్. రామమూర్తిగారు శ్రావ్యంగా చదివి వినిపించారు. నెల్లూరు వి. ఆర్. కాలేజి తెనుగు శాఖాధిపతి శ్రీ పోలూరు హనుమజ్జానకీ రామశర్మగారు భారతీయ జీవితవిజ్ఞానాన్నిగూర్చి గంభీరోపన్యాసం గావించారు.

కె. విజయశ్రీ గావించిన రాధాకృష్ణ నృత్యం ప్రేక్షకుల ప్రశంసలనందుకున్నది. 'భరతమాత' నృత్యనాటికలో నాగూరు లక్ష్మికి; మర్చెంట్ ఆఫ్ వెనిస్ విచారణ రంగప్రదర్శనంలో న్యాయవాదపాత్రధారి ఎజా. సుశీలకు; ఆత్రేయగారి 'కప్పల' నాటకలో 'పంకజమ్మ' పాత్రధారి ప్రసాద్‌కు;

—కొరవ 12 వ పేజీలో

కుటుంబనియంత్రణ శిబిరాలు
వివిధసమితులలో శిక్షణ, చర్చలు, సభలు

ఈ క్రింది పంచాయతీ సమితులలో కుటుంబనియంత్రణ సమ్మేళనాలు, శిక్షణ శిబిరాలు జయప్రదంగా జరిగాయి.

అనంతసాగరం: చేజర్ల సమితిలో చేరిన అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో, డాక్టరు దశరథరామ రెడ్డిగారి పర్యవేక్షణలో గత 15 నుండి 17తేది వరకు విజయవంతంగా జరిగింది. చేజర్ల సమితి అధ్యక్షుడు శ్రీ యరకారెడ్డి కృష్ణారెడ్డి శిబిర ప్రారంభోత్సవంచేశారు. బి. డి. ఓ. శ్రీ టి. వి. కామేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా ఆరోగ్య శాఖాధికారి శ్రీ శేషాద్రిరెడ్డి కుటుంబ నియంత్రణావశ్యకత, ప్రభుత్వోద్యోగుల బాధ్యత, ప్రజల సహకారంగూర్చి వివరించారు. కృత్రిమ పద్ధతులననుసరించి సంతాన నిరోధ మార్గములను ఆత్మకూరు మెడికల్ ఆఫీసరు డాక్టరు సుందరరామ రెడ్డి వివరించారు. పాఠశాలల ఆరోగ్య అధికారి డా. వరప్రసాదరెడ్డి అధ్యక్షతన జరిగిన రెండవరోజు సభలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. దశరథ రామరెడ్డి శిక్షితుల ప్రశ్నలకు జవాబు లిచ్చారు. హెడ్మాస్టరు శ్రీ పి. నరసింహం అధ్యక్షతన జరిగిన ఆఖరురోజు సభలో కుటుంబనియంత్రణావశ్యకతను గూర్చి ఎస్. ఐ. ఎ. శ్రీ పి. శశేంద్రనాద్‌బాబు, కుమారి జి. పద్మావతి గార్లు వివరించారు.

> స్వతంత్రానికి
> మీ పెట్టుబడి
> రక్షణబాండ్లు
> కొనుబడి

డాక్టరు దశరథరామరెడ్డి వందన సమర్పణము గావించారు.

ఇనకపాళెం:- వెంకటాచలం సమితిలో చేరిన ఇనకపాళెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గత23 నుండి25 వరకు కుటుంబనియంత్రణ సమ్మేళనము, శిక్షణ శిబిరము నిర్వహించబడినవి. నెల్లూరు ప్రయాణుతి సూపరింటెండెంటు డాక్టరు పి. వి. రామచంద్రారెడ్డి అధ్యక్షతన సభజరిగింది. సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. నెల్లూరు అమెరికన్ హాస్పిటలు సూపరింటెండెంటు డాక్టరు బేర్ కుటుంబనియంత్రణావశ్యకతనుగూర్చి దక్షిణ తెనుగులో వుపన్యసించటం సభ్యులకు ఆశ్చర్యాన్ని గొలిపింది. అమెరికన్ హాస్పిటల్ డాక్టరు జి. ఎస్. జయకర్, స్కూలు హెల్తుక్లినిక్ హెల్తాఫీసరు డాక్టరు వై. వరప్రసాదరెడ్డి, ఇనకపాళెం ఆరోగ్య కేంద్ర డాక్టరు శ్రీ రాజన్ ప్రభృతులు గూడా వుపన్యసించారు. ఎస్. ఐ. ఓ. శ్రీ రాధాకృష్ణమూర్తి వందనసమర్పణం గావించారు. రాత్రి శ్రీ జోసెఫ్‌పార్థి సంగీతం, శ్రీ తియోడార్ వేణుగానం, కుమారి లక్ష్మి నృత్యప్రదర్శనం హృదయ రంజకంగా వుండినవి.

—కొరవ 12 వ పేజీలో

కోట, గూడలి తారురోడ్లు
గాంధీజీ, నెహ్రూ విగ్రహాల ప్రతిష్ఠ

కోట సమితిలో ప్రప్రథమంగా వేయబడిన గూడలి, కోట తారురోడ్లకు కలెక్టరు శ్రీ రాజగోపాల్ గత 26. తేదీ సాయంకాలం ప్రారంభోత్సవం జరిపారు. గూడలి బ్రాంచిరోడ్డులో నిర్మింపబడిన గాంధీజీవిగ్రహాన్ని, కోట బ్రాంచిరోడ్డులో నెలకొల్పబడిన నెహ్రూజీ ప్రతిమను ఆవిష్కరించారు. పై రెండువిగ్రహాలను కోట స్వచ్ఛందసేవాదళంవారు ప్రజల విరాళాలతో నిర్మించారు.

ఈ సందర్భంలో కోట సమితికార్యాలయంలో సభ జరిగింది. కలెక్టరుకువేసిన

—కొరవ 12-వ పేజీలో

పాలేటినీరు బిట్రగుంటకు పారకుండా నిషేధం
పి.డబ్ల్యు.డి.వారివైఖరి పాక్షికమనివిమర్శ

కందుకూరుతాలూకాలో పాలేరు బిట్రగుంటన్నిము వచ్చినందున, ఆ ప్రాజెక్టు క్రింద సాగుబడికివచ్చు భూములకు సంబంధించి కలికవాయిబిట్రగుంట ప్రజలు చాల సంతోషించారు.

కాని ఈ సంవత్సరం ప్రాజెక్టుక్రింద నీరు మా కాల్వద్వారా మా చెరువులోనికి రాకుండాచేస్తూ, 23-3-63 తర్వాత ప్రాజెక్టునీరు వుపయోగించినయెడల ప్రాసిక్యూట్ చేయబడుదురని, పి. డబ్ల్యు. డి. శాఖ సూపర్‌వైజరు పంచాయతీఅధ్యక్షునకు, గ్రామమునసబు తదితరులకు నోటీసులు జారీచేసారు. ఈవిధంగా జారీ చేయుటం అక్రమం, అన్యాయం.

ఒకవైపు పాకలప్రజలు నిరాటంకంగా ప్రాజెక్టునీరు వుపయోగపెట్టుకుంటుండగా మా గ్రామస్థులకుమాత్రం ఈ నిషేధాన్ని అమలుజరుపటం పి. డబ్ల్యు. డి. శాఖవారి పాక్షికవైఖరికి ప్రబల నిదర్శనం. 8-9-62 తేది కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డి గారి సమక్షంలో లామ పక్షపాతం వహించమని కందుకూరు పి. డబ్ల్యు. డి. ఇంజనీరుగారు చేసిన వాగ్దానానికి యిది పూర్తిగా విరుద్ధము. ఇకముందైనా ప్రభుత్వం మా గ్రామప్రజలకు తగు రక్షణ కల్పించనియెడల పాకల, బిట్రగుంట, కలికవాయి గ్రామస్థులమధ్య సంఘర్షణలకు దారితీసి శాంతికి భంగంకలుగవచ్చు. అలాంటిదానికి ఆస్కారంలేకుండా చేయాలని కోరుతున్నాము.

—చిమ్మిరి నరసింహారావు.

రక్షణనిధికి 26 లక్షలు
డివిజన్లలో గూడూరు; తాలూకాలలో కోవూరు; సమితులలో వెంకటగిరి ప్రథమం

31-3-63 తేది వరకు నెల్లూరు జిల్లాలో రక్షణనిధికి రూ.26,19,979-12 న. పై. వసూలైనది.

ఇందులో ఎవరెవరు ఎంతెంత సేకరించింది ఈ క్రింది వివరాలు తెలియచేస్తాయి.

ఆర్. డి. ఓ. లు

రివిన్యూ డివిజనల్ ఆఫీసర్లు:గూడూరు రూ. 3,53,000; నెల్లూరు 68,836-68; కావలి 89,462-93; కందుకూరు 29,068-88.

తాసిల్దార్లు

నెల్లూరు రు. 82,070-26; ముత్తుకూరు 10,597-17; ఆత్మకూరు 1,11,685-89; రాపూరు 33,793-47; కోవూరు 1,73,146-46;ఉదయగిరి 80,220-01; కందుకూరు 1,28,316-22; కనిగిరి 67,195; పొదిలి 36, 411-12; దర్శి 50,300; గూడూరు 98,898-96; కావలి 73,634-41; వెంకటగిరి 22,101-59.

సమితులు

వివిధ సమితుల సేకరణ—

తోటపల్లిగూడూరు రు. 21,120-12; వెంకటాచలం 10,000; ఇందుకూరుపేట 10, 045-32; ఆత్మకూరు 7,326-99; చేజర్ల 20,461-81;రాపూరు 5,088-15; పొదలకూరు 9,088-87; కందుకూరు 15,000; కొండపి 18,274-62; గుడ్లూరు 5,910; కనిగిరి 10,051-50; వలిగండ్ల 9,897-26; పొదిలి 8,866-54; తర్లుపాడు 3,234; దర్శి 4,062; అల్లూరు 7,958-50; గూడూరు 4,324-95; కోట 12,896-07; నాయుడుపేట 12,039-54; సూళ్లూరుపేట 3,567-35; వెంకటగిరి 48,938.

పై అంకాలన్నీ కలిసి మొత్తం రూ. 17,83,142-72. ఇంకా మిగతా రూ. 7,20,198-42 న. పై. జిల్లాపరిషత్తు, జిల్లా అధికారులవల్ల వసూలైనవట.

కనుపర్తి నిర్మాణకృషి కేంద్రం

కలెక్టరు శ్రీ రాజగోపాల్ గ్రామాభ్యుదయ సమీకరణకృషి (ఇంటెన్సివ్‌వర్కు) ప్రారంభోత్సవానికై గత 28 తేది కనుపర్తికి విచ్చేశారు. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ పులుపుత్తూరు మాలకొండయ్య పుష్పమాలతో వారికి స్వాగతం చెప్పారు. బాణసంచామేళతాళాలు, వాయిద్యాలతో కలెక్టరును సభాస్థలికి తీసుకొనివచ్చారు. వృతుత్వం

—కొరవ 12.వ పేజీలో

గూడూరువార్తలు

పింగాణీ కార్మికులకు బోనస్

2 వ తేది సాయంత్రం ప్రభుత్వ పింగాణీ ఫ్యాక్టరీ ఆవరణలో జిల్లా మునసబు శ్రీ యస్. కృష్ణమూర్తిగారి అధ్యక్షతన జరిగిన వైఫ్యాక్టరీకార్మికుల సమావేశంలో సమితి అధ్యక్షుడు శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి 166 మంది కార్మికులకు ఒక నెలజీతముదొప్పున మొత్తం రూ. 6709-82 న. పై. లు, 1961-62 సంవత్సరం బోనసు ఫ్యాక్టరీద్వారా పంచిపెట్టారు. ఆటలలో గెలుపొందిన కార్మికులకు బహుమతులనుగూడా యిచ్చారు. ఈ సమావేశంలో శ్రీయుతులు యస్. కృష్ణమూర్తి, సిరామిక్ ఎక్స్‌పర్టు టి. హెచ్. వి. కె. రాజు, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, శాసనసభ్యుడు పనుపులేటి సిద్దయ్యనాయుడు, నేషనల్ సేవింగ్సు ఆర్గనైజర్ కె. ఈశ్వరరెడ్డి, ఎస్. ఐ. ఒ. చిత్రకవి ఆత్రేయ ప్రభృతులు వుపన్యసించారు. కార్మికులపట్ల, వారికుటుంబాల అభివృద్ధిపట్ల ఎక్కువగా శ్రద్ధవహిస్తున్న శ్రీ టి. హెచ్. వి. కె. రాజును ప్రత్యేకంగా శ్లాఘించారు. శ్రీ ఆత్రేయవ్రాసిన 'జయం మనదే' బుర్రకథను కుమారి సావిత్రి తన బృందంతో మనోహరంగా వినిపించి ఒక వెండికప్పు బహుమతి పొందుకొన్నది. శ్రీ వి.వి. రమణరావు వందనసమర్పణంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. —మా. వి.

మంత్రి బలరామరెడ్డి

2 వ తేది హైదరాబాద్‌నుండి కాళహస్తివెడుతూ వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. బలరామరెడ్డి గూడూరువచ్చిన సందర్భంలో, శ్రీయుతులు పొన్నలూరు కోటా

—కొరవ 12-వ పేజీలో

ఉత్తమ తరగతి కుట్టుపనికి మీ దుస్తులు
ఫోన్ : నె. '444' రులో
యివ్వండి.
*
సిటి డ్రెస్ హోం
ట్రంకురోడ్డు—నెల్లూరు

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

గవర్నరు పర్యటన

ఆంధ్ర్రప్రదేశ్ గవర్నరు జనరల్ శ్రీ శ్రీనగేష్ ఈనెల మూడవవారంలోగాని, నాల్గవవారంలోగాని నెల్లూరుజిల్లాలో పర్య టించగలరని తెలుస్తున్నది. వారి కార్య క్రమం యింకా నిర్ణయంకాలేదు.

మంత్రులు

శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు 3 తేది నుండి జిల్లాలో పర్యటిస్తున్నారు. వెంకట గిరి, రాపూరు, ఆత్మకూరు పూర్తిఅయి, ఈరోజు ఉదయగిరి పర్యటనలో వున్నారు. వీరిపర్యటన దర్శివరకు సాగగలదట.

శ్రీ పి. సి., వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామరెడ్డిగారలు 7, 8 తేదులలో చెలి గండ్లసమితిలో మకాం వేసి గ్రామస్తుల అటుపిబిబ్బందులనుగూర్చి పూర్తిగా విచా రణ జరుపగలరట.

అధికారవర్గం

గూడూరు మైకామైన్సు స్పెషల్ డిప్టీ కలెక్టరుగా శ్రీ ఎస్. మహమ్మద్ జమా లుద్దీన్; కనుపూరుకాల్వ ల్యాండ్ అక్విజి షన్ స్పెషల్ డిప్యూటీకలెక్టరుగా శ్రీ మహ మ్మద్ అలిబుద్దీన్‌గారలు నియమింపబడి, చార్జీతీసుకున్నారు.

• • •

ముత్తుకూరు డిప్యూటీ తాసిల్దారు శ్రీ బి. వెంకటేశ్వర్లు కనిగిరి తాసిల్దారుగా; కని గిరి తాసిల్దారు శ్రీ పి. సి. సుబ్బారావు ఆత్మకూరుకు; ఆత్మకూరుతాసిల్దారు శ్రీ వి. వెంకట్రామయ్యచౌదరి ఉదయగిరికి; ఉదయగిరి తాసిల్దారు శ్రీ ఎల్. లక్ష్మి నారాయణ వెంకటగిరికి; సెలవులోవుండిన శ్రీ ఆర్. రామచంద్రరావు సూళ్ళూరు పేటకు; సూళ్ళూరుపేట తాసిల్దారు శ్రీ టి. రాఘవయ్య కావలికి మార్చబడినారు.

ముత్తుకూరు సబ్‌తాలూకా రద్దయినది.

అల్పాహార విందు

నూతన పురపాలకులు శ్రీ పేమూరు లక్ష్మణగుప్త, శ్రీ పి. పి. సుబ్బారెడ్డిగారల గౌరవార్థం శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి గారు 1 తేది తన పుదాన్యవనంలో అల్పా హారవిందుచేసి, పూలమాలలువేసి గౌరవిం చారు. మంత్రి శ్రీ పి. సి. తో సహా దాదాపు 200 మంది పెద్దలు పాల్గొన్నారు.

వి. ఆర్. కాలేజి

వి. ఆర్. కాలేజి సెలవుల అనంతరం 24-6-63 తేది తెరువబడుతుందని ప్రిన్సి పాల్ శ్రీ ఆర్. సుబ్బారెడ్డిగారు తెలియ జేస్తున్నారు.

మోహనమ్మ పాఠశాల

నెల్లూరు నవరాల వీధిలో మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గుండాల వెంకటసుబ్బారెడ్డి పాలనలో, శ్రీ సంపత్ ప్రధానోపాధ్యాయ త్వంలో పూరిపాకలైనా 650 మంది పిల్లలతో కళకళలాడుతున్న అత్తివరపు మోహనమ్మ పాఠశాలలో, ప్రప్రథమంగా 8 వ తరగతి పరీక్షకు కూర్చుంటున్న విద్యార్థుల వీడ్కోలు సందర్భంలో సంతోష చిహ్నంగా, 2 తేది, శ్రీ వెంకటసుబ్బారెడ్డి అల్పాహారవిందు గావించారు. స్కూల్సు డిప్యూటీ ఇన్‌స్పెక్ట్రస్ శ్రీమతి పద్మావ తమ్మ, శ్రీ పేమూరు వెంకటప్పయ్యగారలు స్కూలుకు శుభాకాంక్షలు తెల్పుతూ, విద్యా ర్థులను ఆశీర్వదిస్తూ ప్రసంగించారు.

పెంచలుకోన

వేణాలయాలకూ అసిస్టెంటు కమీష నరు, నెల్లూరీయులైన శ్రీ బేబిరెడ్డి నంద గోపాలరెడ్డి, పది వేల రూ. 50 వేల రూపా యలు ప్రోగుచేసి, పునరుద్ధరణకృషి శ్రద్ధా సక్తులతో, భక్తిప్రపత్తులతో గావిస్తుండటం ప్రశంసనీయం. వారి కృషితో కోనవరకు బస్‌సౌకర్యంగూడా కలిగింది. మే 5 నుండి జరుగు బ్రహ్మోత్సవములకు స్వయంగా తగిన ఏర్పాట్లు గావిస్తున్నారు.

రిక్షా సహకార సంఘం

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి కృషితో, యానాదుల సహాయార్థం రిక్షా సహకార సంఘాన్ని స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వం 50 వేల రూపాయ లిచ్చిందట. ఈ సంఘం రిజిస్టరుగూడా అయినదట. ఈ ఉత్తమ సేవను శ్రీ రాఘవయ్యగారికి మా అభినందనలు.

నెల్లూరు బజారు

మొలగొలుకుల పాతవి పుట్టి1-కి		365-00
క్రొత్త మొలగొలుకులు	,,	312-00
తెల్లశేనగ్లు	,,	280-00
ఎర్రిశేనగ్లు	,,	270-00
మొ. పాతబియ్యం	160 పా.	51-50
క్రొత్త బియ్యం	,,	41-00

నీటిమట్టం

కలిగిరి రిజర్వాయరు	19.37 అ.
సర్వేపల్లి ,,	6.56 అ.
నెల్లూరు చెరువు	14.15 అ.

కనుపూరు కాల్వ

నాల్గవ ప్రణాళికలో పూర్తిజేయగలమని మంత్రి శ్రీ పి. సి.

సర్వేపల్లి శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, వెంకటాచలం సమితి అధ్య క్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి గారల ఆధ్వర్యాన కనుపూరుకాల్వ రైతులు 50 మంది, ఇరిగేషన్‌మంత్రి శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారిని 2 తేది రాజపాళెంలో కలుసుకొని, కనుపూరుకాల్వ విషయం నివేదించారట;

నగానికి పైగా అయిన మధ్యరకం ప్రాజెక్టుల పని ముందు పూర్తి జేయుటకు మంత్రివర్గం నిర్ణయించిందని; కనుపూరు కాల్వకు మూడవప్రణాళికలో 40 లక్షల కేటాయింపు జరిగిందని; అది పూర్తి అగు టకు 1 కోటి 20 లక్షల రూపాయలు కాగలదని; కొద్దికొద్దిగా పనేళ్ల పాటు చేయడంకంటే; ఒక్కసారి మొత్తం కేటా యించి పూర్తి చేయడం బాగుంటుందని; 1966 లో యిది ప్రారంభించి ఆ ప్రణాళి కాంతంలోగానే ఆ కాల్వపని పూర్తి చేయ గలమని; కనుపూరుకాల్వ రైతుల కష్టాలు తనకు తెలుసునని, వారు నిస్పృహ చెంద వలసిన అవసరంలేదని శ్రీ సుబ్బారెడ్డి గారు రాయబారవర్గ సభ్యులకు చెప్పినట్లు తెలుస్తున్నది. కండ్లేటి గ్రామాలను ఈ స్కీముక్రింద చేర్చించగలవనిగూడా శ్రీ సుబ్బారెడ్డిగారు చెప్పారట.

2 తేది సిడిగుంటపాళెం సభలో కను పూరుకాల్వ విషయంప్రస్తావించి, శ్రీ పి.సి., ఈ కాల్వతవ్వకం అవుతున్నంతవరకు ఆయా చెరువులకు నీరు సరఫరా చేయిం చుటకు ప్రయత్నించగలనని చెప్పినట్లు తెలుస్తున్నది.

మొత్తానికి ఈ కాల్వపని నాల్గవ ప్రణా ళికా కాలంలో పునరుద్ధరింప బడగలదన్న మాట. ఈ సంవత్సరం దీనికి కేటాయింపు లేదని, ఈ కాల్వకు సంబంధించి ఒకరోడ్డు బ్రిడ్జి నిర్మాణం మాత్రం జరుగుతున్నదని తెలుస్తున్నది.

విద్యుచ్ఛక్తి సర్‌చార్జినుండి మునిసిపాలిటీలను మినహాయించలేము

ఇరిగేషన్, వ్యవసాయ మంత్రులకు గూడూరు పౌరసన్మానం

ఈనెల 2 వ తేది పురపాలకసంఘ కార్యాలయ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ జల విద్యుద్వాణామాత్యులు శ్రీ పి. సి. సుబ్బా రెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ పి. బలరామ రెడ్డిగారలకు గూడూరుకౌన్సిల్ పౌరసన్మా నము జరిపింది.

మునిసిపల్ ఛేర్మెన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి మంత్రిద్వయానికి వేరు వేరు స్వాగత పత్రాలు సమర్పించారు. విద్యు చ్ఛక్తిమీద వేయబోయే సర్‌చార్జినుండి మునిసిపాలిటీలను మినహాయించాలని; లక్ష జనాభాకు తక్కువగానున్న మున్సి పాలిటీలలో క్రొత్తగావేయబోయే భూమి పన్నులను మినహాయించాలని; మునిసి పాలిటీలలోని రైతులకు మునిసిపాలిటీ ద్వారానే ఎరువులుపంపకం జరగాలని; గూడూరులో వ్యవసాయ విశ్వవిద్యాల యాన్ని నెలకొల్పాలని స్వాగతపత్రాలలో ఇరువురుమంత్రులను కోరారు.

ఈ సన్మానసభలో నెల్లూరు మునిసి పల్‌ఛేర్మెన్ శ్రీ పి. లక్ష్మణగుప్త, జిల్లా పరిషత్తుఛేర్మెన్ శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, శాసనసభ్యులు శ్రీయుతులు పి. సిద్దయ్య నాయుడు, అల్లం కృష్ణయ్య, కోట సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, తోటపల్లిగూడూరు సమితిఅధ్యక్షుడు శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి ప్రభృతులు పాల్గొ న్నారు.

మద్రాసు మైకా అసోసియేషన పక్షంగా అధ్యక్షుడు పి. కోటారెడ్డి; మైకా కార్మిక సంఘం తరఫున శ్రీ పి. సి. రెడ్డి, శ్రీ సి. సి. సుబ్బయ్యగారలు మంత్రిద్వయా నికి విజ్ఞాపనపత్రాలు సమర్పించారు. వియ్యాం, పిలడిమిల్లు యజమానుల సంఘం గూడా ఒక నివేదిక సమర్పించింది.

శ్రీ పి. సి. సుబ్బారెడ్డిగారు సన్మానా నికి కృతజ్ఞత తెలియజేస్తూ, ఈ ప్రణాళి కలో తలపెట్టిన 42 ప్రాజెక్టులపని ప్రారం భించి అసంపూర్తిగా విడిచిపెట్టడం తమ ధ్యేయం కాదని, తొందర్లో మంచిఫలితాలు సాధించగలిగే ప్రాజెక్టులను కొన్నింటినైనా ప్రణాళికాకాలంలో పూర్తిచేయ నిర్ణయించా మన్నారు.

ఇప్పడు నూటికి 10 గ్రామాలకు ఎక్కువగా విద్యుచ్ఛక్తి సరఫరా యివ్వ టంలో 180 లక్షలు వ్యయం అవుతున్న దని, ఆ లోటును భర్తీజేయుటానికి విధిం చిన సర్‌చార్జివల్ల 120 లక్షలు మాత్రమే లభిస్తుందని, ఆర్థికాభివృద్ధిదృష్ట్యా సర్ చార్జి చెల్లించటంవల్ల ప్రజలు విముఖులు కాకూడదని ఆయన విజ్ఞప్తి చేసారు.

కొత్తగా తలపెట్టిన భూమిపన్ను జనాభా నాధారంచేసుకొని విధింపబోవ టములేదని, పెట్టుబడివిలువ ముదలైన కారణాలను ప్రాతిపదికగా భూమిశిస్తు పన్ను విధించబడుతుంది గాబట్టి తక్కువ జనాభాగల మునిసిపాలిటీల విషయంలో మినహాయింపు సాధ్యంగాదని చెప్పారు.

మైకాగని యజమానులు విద్యుచ్ఛక్తి నుపయోగించుకోటానికి 10 సంవత్సర ముల కనిష్ఠపరిమితిని 2, 3 సంవత్సర ములకు తగ్గించాలన్న మైకాగని యజ మానుల కోరికను తప్పక ఆలోచించగల మన్నారు.

శ్రీ బలరామరెడ్డి మాట్లాడుతూ, 1959 నుండి యితర వస్తువుల ధరలు పెరిగినం తగా, ఆహారధాన్యాల ధరలు పెరగలేదని, ఆహారధాన్యాల ఉత్పత్తి సుమారు 15 శాతంవ పెరగటం సమంజసమైనా, కొన్ని కార ణాలవల్ల 4,5 శాతంకంటే ఆహారధాన్యాల ధరను పెంచటానికి కేంద్రప్రభుత్వం అంగీకరించలేక పోతున్నదని చెప్పారు.



వ్యవసాయమంత్రి
శ్రీ బలరామ రెడ్డి

స్థానిక సంస్థలద్వారా ఎరువుల సర ఫరాచేయమన్న కోర్కెను ప్రస్తావించి, శ్రీ బలరామరెడ్డి, కొన్ని సంఘాలు సక్ర మంగా పంపకంచేయక పోవడాన్ని నిశి తంగా విమర్శించి, స్వార్థకాంక్షనుగాక ప్రజాసేవాధ్యేయాన్ని అలవరచుకోవలసిం దిగా వాటికి సలహాయిచ్చారు. సకాలంలో ఎరువులను వుపయోగించవలసిందిగా రైతు లకు సలహాయిచ్చారు. మైనర్ల అభివృద్ధికి ప్రాథమిక సొసైటీలద్వారా 30 కోట్ల రూపాయల ఋణాలను యిచ్చుటకు ప్రభు త్వం సంకల్పించినదన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం-ఎక్కువ సౌకర్యాలు, తక్కువఖర్చు దృష్ట్యా రాజేంద్రనగర్‌లో స్థాపించాలన్న పాటిల్ కమిటీ చేసిన సిఫారసు ఆమోదింప బడిం దని చెప్పారు.

వైస్‌ఛేర్మెన్ శ్రీ సిద్దారెడ్డి వెంకటరామ రెడ్డి వందన సమర్పణం గావించారు.

—మా. వి.

కమ్మపాళెం డబుల్ మర్డర్ కేసులో

అశ్వర్థనారాయణ ఉరిశిక్ష జీవితఖైదుగా మార్పు

—హైకోర్టుతీర్పు

18-5-62 తేది తన తమ్ముడు రామ కృష్ణయ్యను, మేనమామ నాసా సర సయ్యను హత్యగావించిననేరానికి, కోవూరు తాలూకా కమ్మపాళెం వాసి అయిన అశ్వర్థనారాయణకు, నెల్లూరుజిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎ. ఎల్. నరసింహారావు గారు 18-1-63 తేది విధించిన ఉరిశిక్షను జీవితఖైదుగా మార్చుచేస్తూ, అప్పీలులో, ఆంధ్రహైకోర్టు న్యాయమూర్తులు శ్రీ జగ న్మోహనరెడ్డి, శ్రీ వెంకటేశంగారలు తీర్పు చెప్పారు.

ముద్దాయి అశ్వర్థనారాయణ హత్యా సమయంలో మనస్థిమితాన్ని కోల్పోయి వుండినాడనే ముద్దాయి పక్షపువాదనను న్యాయమూర్తులు నిరాకరించారు. ముద్దాయి హత్యజేసింది యదార్థమని న్యాయ మూర్తులు నమ్మినారు. కాని ఈ నేరానికి మరణశిక్షకంటే జీవితఖైదు చాలునని గూడా న్యాయమూర్తులు అభిప్రాయం వెలి బుచ్చారు.

హైకోర్టులో ముద్దాయిపక్షంగా శ్రీయు తులు పి. రామచంద్రారెడ్డి, బి. వేణు గోపాలరెడ్డి, బి. శ్రీనివాసులురెడ్డిగారలు; ప్రభుత్వానికి పబ్లిక్‌ప్రాసిక్యూటరు శ్రీ ఓ. చిన్నప్పరెడ్డిగారలు వాదించారు.

వాగుపల్లికేసులో 5 ఏండ్లు శిక్ష

కనిగిరి తాలూకా వాగుపల్లిలో 28-10-62 తేది తన అన్న వెంకటా మయ్యను కోకలితో తల పగులగొట్టి హత్యగావించాడని గాలి వెంకటసుబ్బయ్య మీద మోపబడిననేరాన్ని జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎ. ఎల్. నరసింహారావుగారు విచారించి, ముద్దాయికి 5 సంవత్సరాల కఠినశిక్షవిధిస్తూ 8 తేది తీర్పుజెప్పారు.

ప్రాసిక్యూషను శ్రీ సారంగపాణి; ముద్దాయిపక్షంగా ప్రభుత్వనియమిత న్యాయవాది శ్రీ బి. రామమూర్తి వాదిం చారు.

బస్‌స్టాండు హత్య: 2 ఏండ్ల శిక్ష

17-6-62 తేది నెల్లూరు ఉత్తర బస్ స్టాండులో వేలుమొదలియార్ సర్వీస్ స్టాండునూవర్‌డ్రైవరు ఇంగిరాల మరియ న్నను కత్తితోపొడిచి హత్యచేశారని మద్దిన రమణయ్య, పరసల ఆంటోని, రాయపు శౌరిలపై మోపబడిన నేరాన్ని జిల్లాసెష న్సుజడ్జి శ్రీ ఎ. ఎల్. నరసింహారావు విచారించి, మొదటి ముద్దాయి రమణయ్యకు 2 ఏండ్లు కఠినశిక్ష; తక్కిన యిరువురు ముద్దాయిలకు చెరి రూ. 100/- లు జరి మానా, జరిమానాకట్టలేని పక్షంలో ఒక నెల శిక్ష విధిస్తూ, గత 30 తేది తీర్పు జెప్పారు.

మొదటిముద్దాయి హతునివల్ల ప్రమాది ముగా గాయపడినాడని, ముద్దాయి మరి యన్నను వుద్దేశ్యపూర్వకంగా చంపలేదని అభిప్రాయపడుతూ, న్యాయమూర్తి, ఐ. పి. సి. 304 పార్టు 2 క్రింద 2 ఏండ్లశిక్షను విధించారు. తక్కిన యిద్దరికి 323 సెక్షన్ క్రింద జరిమానా వేశారు.

ప్రాసిక్యూషను శ్రీ సారంగపాణి, ముద్దాయిలపక్షంగా శ్రీ సి. శ్రీనివాసులు, శ్రీ సి. సంజీవరావుగారలు వాదించారు.

నదిమూరుహత్య

వింజమూరు తాలూకా నదిమూరులో 28 తేది పట్టపగలు జరిగిన శంకవరపు వెంకటకొండయ్య (40) హత్యకు సంబం ధించి, అదే గ్రామానికి చెందిన బయ్యపు రెడ్డి నాగిరెడ్డి అను యువకుడు అరెస్టు గావింపబడి, రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది. కేసు దర్యాప్తులో వున్నది.

వసూలైన రక్షణనిధిలో 4, 5 లక్షలు గుటకాయస్వాహా అయినట్లు శ్రీ ఏ. సి.

అలాంటివారిని ఉరితీయాలని, ప్రజావిచారణ జరగాలనిసూచన

సంఘసేవకుల పేరుతో లాభపడుతున్నవారు ప్రజలకు ప్రథమ శత్రువులని విమర్శ

జిల్లాలో రక్షణనిధి లక్ష్యానికి (30 లక్షలు) మించి సేకరించడం జరిగిందని, కాని ఈనాడు 26 లక్షలుమాత్రమే వసూలైనట్లు కనపడుతున్నదంటే, మిగతా 4, 5, లక్షల రూపాయలు అధికారుల జేబులలోకి పోయివుండాలని, కానీవిషయాన్ని జిల్లాకువచ్చినప్పటినుండి వింటున్నానని, ఈ మొత్తాలు ఎవరెవరి జేబులలోకి చేరినవో బయటకు తీయవలెనని, దీనికి ప్రజావిచారణ అవసరమని, 2-వతేదీ సాయంకాలం యల్లాయపాళెంలో ఏర్పాటైన ఒక పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఇరిగేషన్ విద్యుచ్ఛాఖామాత్యులు శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు నిశితంగా విమర్శిస్తూ, ఉద్రేకంతో ఆవేశంతో ప్రసంగించారు. రక్షణనిధి సేకరణ అనధికారులనుండి అధికారులు చేపట్టిన నిమ్మటకే ఈ విధంగా జరిగిందని శ్రీ ఏ. సి. స్పష్టంగా తెలియజేశారు.



బ్రిటిష్‌కాలంలో యుద్ధఫండువల్ల లక్షాధికారులైనవారు చాలామందిని తాను చూశానని, యిప్పుడుగూడా అలాంటి వారున్నారేమో విచారించాలని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారన్నారు. రక్షణనిధికి వీరవాదిచ్చిన రూపాయి దిగమింగినవాడుంటే అతనిని ఏమిచేయాలె అని ప్రశ్నిస్తూ, శ్రీ ఏ. సి., అలాంటివాళ్లే ఉరితీయాలని తానే జవాబు చెప్తూ, ఈ విషయంలో ప్రజలు ముందుకు రావాలని,దేశానికిద్రోహంచేస్తున్న వాడిపట్ల పాపం తలచగూడదని, అయ్యో పాపమనే హిందూసాంప్రదాయాన్ని (ఏ లా స కీ) మానేయాలని, ఈ ద్రోహం చేసినవారు అధికారిఅయితే ఆఫీసునుండి తరిమివేయాలని, అనధికారిఅయితే వెలివెట్టాలని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారన్నారు.

అది మనదేశం ఇతరదేశాల హస్తగతం

యల్లాయపాళెం ఆరోగ్య కేంద్రప్రారంభోత్సవము: పంచాయతీఅధ్యక్షుని కృషిప్రశంస

గాకుండా చూచుకొనుటకు వుండిన డబ్బు అని, పాపిష్టిడబ్బుగాదని, అందువల్ల ప్రతి గ్రామంలోని యువకులు పార్టీలకతీతంగా ఒకబృందం(స్క్వాడ్)గావిర్పడి ఎవరెవరు ఎవరెవరు ఎంతెంత ఇచ్చింది సేకరించి,అది రక్షణనిధికి చేరిందిలేనిది నరిచూచి, చేరలేదని రుజువైనతర్వాత ప్రభుత్వం దగ్గరకు పోయి చెప్పాలని, దేశభక్తులైతే ఈ విధముగా లెక్కవేయాలని ఉద్బోధించారు శ్రీ ఏ. సి. ప్రజలు సహకారం లేకుండా మంత్రులు ఏమీ చేయజాలరని, ఎవరినో ఒక అధికారిని పట్టుకునేటప్పటికి, తక్కిన అందరు అధికారులు డబ్బు చేతికి తీసుకోకుండా, స్టెలరీలోకట్టి, దెలాగా తెచ్చిఇవ్వమంటున్నారని శ్రీ ఏ. సి. అనేవరికి ఇచ్చి సమితి అధ్యక్షుడు శ్రీ దొడ్ల లక్ష్మినరసారెడ్డి 'హియర్-హియర్' అన్నారు. ఈ విషయంలో ప్రతిఒక్కరు ఒక సి. ఐ. డి. కావాలని, కమ్యూనిస్టు రాజ్యాలలోవలె గాక, తీసుకున్నాడని తెలిసినా అధికారిని శిక్షించేయడానికి లేదని, కోర్టు విచారణ వున్నదని, శిక్షించబడుటకు అవసరమైన సాక్ష్యాన్ని తయారుచేయాలని, అదే కష్టమని, అందుకే ప్రజలు ముందుకు రావాలని శ్రీ ఏ. సి. కోరారు. అనధికారులలో గూడా అధికార్లకు మించిన వారున్నారని గూడా శ్రీ ఏ. సి. అన్నారు.

ప్రథమ శత్రువులు

పాలపాడి, తదితర విదేశసామానులు దుర్వినియోగాన్ని ప్రస్తావించి, శ్రీ ఏ. సి., పిల్లలకొరకు వేలకొద్దివస్తున్నలు పాలపొడి వగైరాలువస్తుంటే అవి అంతర్గానమవుతున్నవని, ప్రభుత్వమిచ్చే డబ్బుతో గిన్నెలు, కొత్తైలయినా కొంటున్నారో లేదో తెలియదని, వీరు మోసంచేసేది ప్రభుత్వాన్నికాదని, ప్రజలనని; సంఘసేవకులని పేరుపెట్టుకొని లాభపడుతున్న స్వార్థపరులే ప్రజలకు ప్రథమశత్రువులని; అలాంటివారు లీడర్సెక్రెటరీ వద్దకుపోయి వారిమీద వీరిమీద దాడిలుచెప్పి వీరో ఒకరిద్రావిస్తారని, దాంతో క్రిందిఅధికార్లువారికి కెంత పలుకుబడివున్నదోనని భయపడి, వారితోలికిపోరని శ్రీ ఏ. సి. అన్నారు. ఈ పాలపొడి వగైరాలు దుర్వినియోగం కాకుండా పట్టనపరణ చేయబోతున్నామని శ్రీ ఏ. సి. వెల్లడించారు.

ఆరోగ్యకేంద్రం, మంచినీటిపథకం

యల్లాయపాళెంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవము; ఆ భవనానికి, 50 వేల రూపాయల మంచినీటి కుళాయిల పథకానికి శంకుస్థాపన సందర్భంలో ఏర్పాటుచేయబడింది. ఈ మూడు కార్యక్రమాలు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి చేతిమీదుగా జరిగాయి.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి స్వర్గీయ సుప్పూరు సుబ్బరామరెడ్డి సతీమణి శ్రీమతి రుక్మిణమ్మ 10 వేల రూపాయలు, రెండు ఎకరాల స్థలాన్ని యిచ్చింది. ఆరోగ్యకేంద్రానికి శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డి గారు తాత్కాలిక భవనవసతి వుచితంగా కల్పించారు. 50 వేల రూపాయల మంచినీటి పథకంలో జిల్లాపరిషత్తు విరాళం 36 వేలు, పంచాయతీ ధనం 14 వేలు చేరివుంది.

హైస్కూలు ప్రాంగణంలో చక్కగా ఏర్పాటైన సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. పంచాయతీ పక్షంగా మంత్రిగారికి సమర్పించబడిన స్వాగతపత్రంలో యల్లాయపాళెం నీటి పారుదల కాల్వ యాభైవేండ్లకు పూర్వము నిర్మాణమైనదని, దానిని ఆధునిక పద్ధతిలో పునర్నిర్మించినగాని సరియగు నీటి పారుదల వసతిఏర్పడదని, దానికి ప్రభుత్వ సహాయాన్ని లభింపజేస్తే రైతుల సహకారంతో కాలువ నిర్మాణం పూర్తిచేసుకోగలమని కోరారు. ఒక పశు చికిత్సాలయాన్ని నెలకొల్పవలసిందిగాగూడా విజ్ఞప్తిచేశారు. హెడ్మాస్టరు శ్రీ సీతాపతిరావు హైస్కూలు ఉపాధ్యాయుల పక్షంగా మంత్రికి ఒక నివేదికనిస్తూ, స్కూలుకు, ఉపాధ్యాయులకు గృహవసతి కల్పించవలసిందిగా కోరారు.

కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి మంత్రికి, తదితర అతిథులకు స్వాగతమిస్తూ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఇంతతొందరలో నెలకొల్పుకొనుటకు జరిగిన కృషిని వివరించారు. హైస్కూలు భవనానికి గ్రాంట్లు వచ్చేట్లుచేయని, దానికి దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తిచేశారు.

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ,యల్లాయపాళెం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆర్. వి. జి. కృష్ణారెడ్డి గ్రామాభివృద్ధికి 'బ్రహ్మాండంగా' 'మోతగా' పనిచేస్తున్నాడని, సమితి అధ్యక్షతకంటే గ్రామాభ్యుదయమే ఎక్కువని భావించిన త్యాగి అని, ఆదర్శ పంచాయతీ అధ్యక్షుడుగా నిరూపణ చేసుకున్నాడని శ్లాఘించారు.

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అనం సంజీవరెడ్డి డాక్టర్లకొరత, మందులకొరత, హాస్పిటల్సులో జరుగుతున్న అవినీతిని గూర్చి నిశితంగా, నిర్భాగమోటంగా విమర్శించి, ఆత్మకూరుడాక్టరు శ్రీ సుందరరామరెడ్డిగారివంటి డాక్టర్లు ప్రజలకు పూజనీయులన్నారు. యల్లాయపాళెంలో రక్షణనిధిని ప్రస్తావించి, యిచ్చేది ముఖ్యమంత్రి వచ్చినప్పుడుఇచ్చినంతే బాగుండేదన్నారు. పెద్దలందరూ బాగానేయిచ్చారని, అయితే కొంత...అంటూ అసంపూర్ణంగా ఉపన్యాసాన్ని ముగించారు శ్రీ సంజీవరెడ్డి.

శ్రీ రేబాల లక్ష్మినరసారెడ్డిగారు ప్రాథమికఆరోగ్యకేంద్ర దాత శ్రీమతి రుక్మిణమ్మగారిని అభినందిస్తూ; నెల్లూరు 'పెద్దాసుపత్రికి' శ్రీ దొడ్ల సుబ్బారెడ్డిగారు చేసిన 3 లక్షలదానాన్ని ప్రస్తావించి, ఒక్కసారి ఒక్క వ్యక్తి ఒక్కకార్యానికి యింతపెద్దమొత్తంయిచ్చిన దాఖలా రాష్ట్రంలో ఎక్కడలేదని, శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి దాతృత్వం అపూర్వమైనదని అన్నారు.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ, త్యాగానికి, స్వరాజ్య సంపాదనకు యల్లాయపాళెం ఎంత ముందుకు వచ్చిందో, స్వరాజ్యానంతరం కమ్యూనిస్టుల చెప్పుడుమాటలవల్ల అంత వెనుకకు పోయిందన్నారు. స్వరాజ్యోద్యమంలో శ్రీ పందిపాటి సుబ్బరామరెడ్డి అరెస్టయినపుడు; పోలీసు అధికారి కుమారుడుగా తాను ఆ దృశ్యాన్ని చూచుటకు సైకిల్ మీదవచ్చి, లాఠీలతో తరిమిగొట్టబడిన స్మృతులను వివరించారు. పంచాయతీ అధ్యక్షతకు తగినటువంటి ఆర్. వి. జి. కృష్ణారెడ్డి యింత గ్రామాభ్యుదయకారకుడు కావడం సంతోషదాయకమన్నారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్యం (ప్రాథమిక ఆరోగ్యకేంద్రం),విద్య(హైస్కూలు) నీరు (కుళాయిల పథకం) సాధించుకున్న యల్లాయపాళెం గ్రామస్థులు ధన్యులని అభినందించారు. హైస్కూలు భవన గ్రాంట్ల విషయం ప్రస్తావించి, పెద్దమిద్దెలోళ్లందరూ తలా ఒక రూము కడితే గ్రాంట్లు ఎందుకు అని ప్రశ్నించారు. తలలన్నీ ఒకచోటపెట్టి ఆలోచిస్తే యల్లాయపాళెం రైతులకు యిది పెద్ద పనిగాదన్నారు.

మంత్రిగారి గౌరవార్థం, శ్రీ అల్లంపాటి గోపాలరెడ్డిగారి నూతన గృహ ప్రాంగణంలో, విద్యుత్ వెన్నెలలో, పేనికల్ మీద షడ్రసోపేతమైన శాకాహారవిందుజరిగింది.

—మా. వి.

హైదరాబాదులేఖ

(వెంబడి పేజీకొరకు)

ర్చిందుకుంటూ, పత్రికల కెక్కడంగూడా అప్రతిష్ఠాకరమని అధిష్ఠానవర్గం హెచ్చరించింది.

కాంగ్రెస్ శాసనసభకపార్టీలో ప్రజాస్వామికం లోపించిందనీ, పార్టీలో ప్రజాస్వామికమును సువ్యవస్థితంచేయనిదో నియంతృత్వపోకడలు, సైనిక నియంతృత్వాలకు దేశంలో బలంచేకూరే ప్రమాదంవుందనీ శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగారు గత ఆదివారంగావించిన పత్రికాప్రకటన శాసనసభ కాంగ్రెస్‌పార్టీని, ఆ రూపంలో కాంగ్రెస్ మహాసంస్థను అఖాండములకు గురిచేయడమే కాగలదని, యిది క్రమశిక్షణానిబంధనల ప్రకారం శిక్షార్హమేనని రాజకీయవిషయజ్ఞులు యిక్కడ భావిస్తున్నారు.


శ్రీ వెంకట్రావుగారి పత్రికా ప్రకటనను ప్రస్తుతం కాంగ్రెస్ శాసనసభకపార్టీ నాయకుడు, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వేర్వేరుగా పరిశీలిస్తున్నారు. శ్రీ వెంకట్రావుగారి ప్రకటన 'క్రమశిక్షణా నిబంధనల క్రింద శిక్షార్హమనే అభిప్రాయం ధృవపడుతో, ఆయనపై క్రమశిక్షణచర్య గైకొనదగునని అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గ మునకు వారిరువురు వేర్వేరుగా శిఫారసు చేస్తారట. ఈలోగా ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి పదవినుండి ఆయన్ను తప్పించేందుకు శ్రీ బ్రహ్మయ్యగారు నిర్ణయించుకొని,ఆయనస్థానే సిద్దారెడ్డినో, మరొకరినో తాత్కాలికంగా కార్యదర్శిగా నియమించినా నియమించవచ్చును. ఐతే శ్రీ సిద్దారెడ్డి కార్యవర్గ సభ్యులు కాదుకాబట్టి ఆయన్ను ముందుగా కార్యవర్గ సభ్యుడుగా నామినేట్ చేసి, ఆ తర్వాత కార్యదర్శిగ నియమించుకోవలసి వుంటుంది.

మనదేశం

(2-వ పేజీ కొరకు)

సమాధానాలుచెప్పారు. కేంద్రమంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, ఉపమంత్రి అలగేశన్ తమ నిర్ణయంపట్ల దృఢవైఖరినే అవలంబించారు. విద్యుచ్ఛక్తికి వేరుమార్గాలను అనుసరించవచ్చునని, దానికొరకై కృష్ణనీటిని అరేబియా సముద్రానికి అప్పగించడాన్ని తాము అంగీకరించజాలమని ఖచ్చితంగా చెప్పివేశారు. ఇది సంతోషించదగినవిషయం.

అతంతో అహంయిత్వం చేయవలసిందేగాని, తమకు కేటాయించిన నీటిని ఏ రాష్ట్రమూ పూర్తిగా వినియోగించుకోగలిగిన స్థితిలోలేదని అంటారు. ప్రవీణుల అభిప్రాయాన్ని బట్టి ఒక శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించుకొనుటకు 60 లక్షల రూపాయల ఖర్చవుతుందట. ఈ దామాషా ప్రకారం ఐదవ పంచవర్ష ప్రణాళిక అంతంలోగా (అంటే పదమూడేండ్లలో) 240 శ. కో. ఘ. అ. కృష్ణనీటిని, 340 శ. కో. ఘ. అ. గోదావరినీటిని వుపయోగించుకొనుటకు మహారాష్ట్ర 348 కోట్లు వ్యయ పరచవలసి వుంటుంది. అంటే ఏటా 27 కోట్ల రూపాయల కేటాయింపు అవసరమన్నమాట. కాని 1963-64 లో ఈ పద్దుపై మహారాష్ట్ర కేటాయింపు 13 కోట్ల 38 లక్షలు మాత్రమే. అట్లనే 425 శ. కో. ఘ. అ. కృష్ణనీరు, 30 శ. కో. ఘ. అ. గోదావరి నీరు వుపయోగించుకొనుటకు మైసూరు 218 కోట్లు (ఏటా 17 కోట్లు) ఖర్చు చేయవలసి వుంటుంది; కాని ఈ సంవత్సరం కేటాయింపు 6 కోట్ల 25 లక్షలుమాత్రమే! అట్లనేఆంధ్రప్రదేశ్ గూడా ఏటా 27 కోట్లకు తక్కువ లేకుండా దీనిమీద పెట్టవలసి వుంటుంది. కాని ఈ సంవత్సరం దీని క్రింద కేటాయింపు 13 కోట్ల 69 లక్షలు మాత్రమే. ఈ విధంగా మూడింటిలో ఏ రాష్ట్రమూ కేటాయింపును, నిర్ణీత వ్యవధిలో వుపయోగించుకునే స్థితిలో లేవు. అలాంటప్పుడు అభ్యంతరాలెందుకు?



1 తిరుపతి. కంచి కాళహస్తి. మద్రాసు యాత్ర
2 రామేశ్వర. యాత్ర
3 కాశి. బదరి. కాశ్మీర యాత్ర
ప్రతినెలలు బస్సుయాత్ర
శ్రీ సీతారామ యాత్ర స్పెషల్
తిరుపతి. చిత్తూరు జిల్లా A.P.

పనిలో ఉత్సాహానికి రవి కాఫీ

త్రాగండి

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యసౌభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు

స్థాపితం : 1920.
రెడ్డి అండ్ కో.,
(రిజిష్టర్డు)
గోపాలపురం. (తూ. గో జిల్లా)
జొల్లి - కేశవాహన - కేశవ
ఆర్యులు కచ్చితమైన తర్పణస్తులకు
ఆశు ప్రత్యేక చిత్రం,
కార్తికాలు ఆయుర్వేద రామరసము లభించును. కేట్లాగు, సంపాదిరికం.
బ్రాంచి : కొత్తపేట - నెల్లూరు.

జమీన్ రైతు
సంవత్సరం చందా రు. 10-00
6 నెలలకు „ 6-00
చందా ఆదిలోనే చెల్లించవలెను.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు
శాఖ - నెల్లూరు.

టెండరునోటీసు

* * *

పనిపేరు:- తిరుపతి వ్యవసాయ కళా శాల ఉద్యోగస్థులకు వసతి గృహములు నిర్మించుట.

నూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో 20-4-63 తేదిన సాయంకాలం 4 గంటల వరకు ఏ-క్లాసు కంట్రాక్టర్లనుండి పై పనికి యస్. యస్. ఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు డాక్యుమెంటు ఖరీదు రూ. 10-20 న. పై. లు. 15-4-63 తేది వరకు టెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు స్వీకరించబడును. టెండరు ధరావతు రుసుం రూ. 6000/-, మరొక రూ. 6000/- లు హామీ గా ఉంచవలెను.

—ఎం. లక్ష్మీరుక్మిణీ అహమ్మద్ ఖాన్,
నూపరింటెండింగు ఇంజనీరు, నెల్లూరు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

S. Cs. No. 227 of 1962.

దేవతా వెంకటకృష్ణయ్య —వాది.

(1) పి. వేణయ్య (2) వేమసాని వెంకట సుబ్బానాయుడు [వురఫ్] వి. వి. యస్. నాయుడు —ప్రతివాదులు.

2.ప్రతివాదికినోటీసు:- ఈ దావాలోని 2-ప్రతివాదికి నోటీసు ఎన్నిపర్యాయంలు పంపిన జారీకానందున పత్రిక ప్రకురణ ద్వారా నోటీసు పంపవలసినదిగా వుత్తర్వు చేయు చూ పై దావాను 8-4-63 తేదికి వాయిదావేసివున్నారు. గనుక మీకు ఆక్షేపణ వున్నయెడల వాయిదారోజున కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకునేది.

—పుమను శ్రీకంఠం—వాదిఅడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E.P. 239 of 62. O S 420 of 53

కామిశెట్టి సుబ్బరాయుడుశెట్టి —డి. హో.

పువ్వాడ సుబ్బరాయుడుశెట్టి—జె. డెటర్.

యీ నెంబరు డిక్రీబాకీగాను యీక్రింది షెడ్యూలు దాఖలా జె. డి. గారికు స్థిరాస్తిని కోర్టువారివల్ల 8-4-63 తేదిన బహిరంగముగా యాలము వేయబడును.

— షెడ్యూలు —

నెల్లూరు డి. ది. యిలాకా నెల్లూరు స. రి. లో చేరిన నెల్లూరు గ్రామం బిట్టు II సబాబుపేటలో నె 1967 రు పట్టాదాఖలా సర్వే నె. 1576/247-2 రు నందు వుండు ఒకిన కాళీస్థలమునకు హద్దు లు:- [తూ] ముంగమూరు వేమరెడ్డి కాళీస్థలం [ద-ఉ] రోడ్డు [ప] కామిశెట్టి సుబ్బరాయుడుశెట్టి గారి కాళీస్థలం. ఈ హద్దులలోని ఘమారు 30 అంకణములు కాళీస్థలం.

—సర్కారుపాట రూ.-2500/- లు.

—సి. వి. నరసింహ్వారావు—అడ్వకేటు.

రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. No. 328 of 1962.

దొనేపి సూర్యప్రకాశరావు —వాది.

(1) వీరారవు బసవయ్య S/o కోటయ్య (2) పాగోలు సుబ్బారావు S/o వీరయ్య 1, 2 ప్రతివాదులు - సా॥ - చాతిపూడి-శి॥ వాకావారిపాలెం —ప్రతివాదులు.

— వాదితరపు నోటీసు —

ఈ నెంబరున వాది మీమీద ప్రయింటు దాఖలా పరిహారములు పొందుటకు దావా చేయగా మీలో 2-వ ప్రతివాదికి నోటీసు నిమిత్తము 23-4-1963 తేదికి వాయిదా వేసినారు. గనుక మీకుగల ఆక్షేపణలు వాయిదారోజున కోర్టువారి సముఖ హాజరై తెలుపుకోనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

—సింగం బసవపున్నయ్య,
వాది అడ్వకేటు - రేపల్లె.

★★ ఇదీ లోకవృత్తం ★★

(3-వ పేజీ కొరవ)

అనివుంటే పాక్ నియంతల రాజనీతిజ్ఞత విశదమయ్యేది. కాగడావెట్టి వెతికినా అట్టి మనోవైశాల్యం కన్పించదు.

• • •

భుట్టో పాక్ చర్యను సమర్థిస్తూ అయిదువేల వదాలం గలిగిన పత్రాన్ని తయారుచేసి మనకు పంపినాడట. ఇంకొ పదివేల మాటలు అందులోచేరినా వివరణ ముగియదు.

ఇదివరకు ఒకవేళ మనపై ఆరోపించ దానికి అస్కారమున్నా, ఈ సమయంలో, మనల్ని తాను చేయవద్దన్న పనిచేసి ముగించి, ఏమీ పరవాలేదులెండి' అని లోకాన్ని మెప్పించడానికి ఎన్ని డొంకలు తిరగవలె, ఎన్ని బొంకులు బొంకవలె? భుట్టో తలపెట్టింది నిజంగా పెద్ద ఫీట్!

• • •

క్యూబాలో మళ్ళీ రేగింది. ఉన్మాదం ప్రాకిందికూడాను. ఒక రష్యా ఓడ, ఒక అమెరికన్ ఓడ దెబ్బతిన్నవి. క్యూబా మీదకు దాడిగా వెళ్ళడంలేదే శత్రుల నౌకాదళాలను అమెరికా అడ్డుపెట్టలేదు కాని ఇటువంటి చర్యలు శోచనీయమని వెల్లడిచేస్తున్నది. ఇదంతా మొసలి కన్నీరు అని కాస్ట్రోవ్యాఖ్య.

కొన్ని లాటిన్ అమెరికా దేశాలు ఒక చోటకూడి, అమెరికా అధ్యక్షుడైన కెన్నడీ ఆశీర్వాదంతో క్యూబా ఉద్యమ వ్యాప్తి గాకుండా చేయవలెనని తీర్మానించినవి. ఇది జరిగిన వారంరోజులకు ఇంకొకచోట క్యూబా సానుభూతిపరుల సభ జరిగింది. దానికి రష్యానియంత కృశ్చెవ్ ఆశీర్వాదం పంపుతూ, కెన్నడీ ప్రోత్సహించిన తతంగంవలన లాటిన్ అమెరికాలో స్వేచ్ఛకు (!) భంగం కలిగిందన్నాడు.

ఏమైనప్పటికి పెద్దలిద్దరికీ క్యూబావలన గొప్ప కలహం రాజని తోస్తుంది.

• • •

అరబ్బు ఐక్యతకై సభలధికం, ఫలితం అత్యంతల్పంగా వున్నది. నాజర్ కొన్ని పాఠాలు నేర్చుకొంటేగాని, అయిదుసీమల కలయిక సాధ్యంకాదు; తాత్కాలిక ఖావో ద్రేకంలో అది సంభవమయినా, దానికి నిర్వేశక్తి వుండదు.

ఇజ్రాయిల్‌తో ఐతడు పోరు మాను కుంటే, ఈజిప్టు-ఇజ్రాయిల్ సీమలుకలిసి సర్వ అరబ్బు ప్రజానీకపు తరతరాల అభినందనలను పొందగలవు. అట్టి సౌభాగ్యం ఇంకా కలుగ లేదుగనక నాజర్ అతి జాగ్రత్తగా మిగిలిన అయిదు సీమలవారితో నడుచుకోవలెను.

మొదటి విషయం: ఈ సీమల నాయకులు ఒక్కొక్కరు తమతమ దేశాలలో అసహాయశూరులు. వీరిని కల్పడానికి ఒక ప్రబలకారణంకావలెను. పైగా కల్పేవానిలో వీరికి విశ్వాసం కుంటుపడకుండా వుండవలెను.

ఈ రెండూ సరిగా ఒక పథకంలో కుదరకనే ఇంతదీర్ఘంగా చర్చలు కొనసాగడం.

అయా సీమలవారు నాజర్ సాయంతో తమ ప్రత్యర్థుల శక్తులను పూర్తిగా అణచి పైకివచ్చినారు. ఇప్పుడా దేశాలలో నాజర్ శక్తులనేవి క్రొత్తగా పుట్టుకవచ్చినవి. వీటిని నెత్తిన ఎక్కించుకోవడమా లేక వాటిని శీర్షం చేసుకోవడమా అనే ప్రశ్న ఒకటున్నది.

అసియావారంతా ఒకటి, ఆఫ్రికన్లంతా ఒకటి, అరబ్బులంతా ఒకటి అనే సూత్రాలు నిత్యం నడిచే రాజకీయాలలో కుదరవు.

సౌదీ అరేబియా, జోర్డాన్ రాజ్యాలలోని ప్రభుత్వాలు హతమైపోయి క్రొత్తవి తమ కనుకూలమైనవి వచ్చేవరకు ఈ అయిదు సీమలు ఒకటిగా ఫెడరల్ పద్ధతిమీ వ్యవహరించగలవేమో?

సౌద్ పరిపాలకుడు ఒకప్పుడు మహాశూరుడు. బ్రిటిష్‌వారిని గడగడలాడించి, ముస్తఫా కెమల్‌పాషావలె పేరుపొంది, స్వతంత్రజాపుటా నెగరవేసెను. ఆతడి సంతతివారికి బ్రహ్మమెక్కువై కథ అడ్డం తిరిగింది చమురు గనులలో ఈ ప్రభుప్ప లకువచ్చే రాయల్టీలను (అపారమైన ధన సంచయాన్ని) సౌదీ అరేబియాలో అధునిక జీవననిర్మాణానికి వీరు వినియోగించి వుంటే, సర్వ అరేబియా ప్రజానీకం వీరి ఛత్రఛాయక్రిందకు ఏదోవిధంగా రావే వచ్చురు. ఈజిప్టులో నసీర్ లేక నాజర్‌వంటి శక్తులుగాక మరొకరకమైన, సౌమ్యతరమైనశక్తులు పైకివచ్చి వుండవచ్చును. అ పరిణామమే వేరుగావుండేది. కాని, అట్లా జరగలేదు.

ఆ ఖాళీలో నాజర్ శక్తి ప్రవేశించింది; తాండవిస్తున్నది; తాండవమాడిస్తున్నది.

ఇప్పుడు కలియవలసిన అయిదు రాజ్యాలకు వేటి ప్రత్యేక సమస్యలు వాటికి వున్నవి. ఉమ్మడిగా ఈ రాజ్యాలు పోరవలసిన సమస్యలా అవి? ఒక్కొక్కటి పైకివస్తేగాని తెలియదు.

అల్జీరియాఅధికారి బెన్‌బెల్లా ఫ్రాన్సుతో గానీ, అమెరికాతోగానీ విశేషం పేచీ లేకుండా పోదలచుకున్నాడు. సహారా అటంబాంబుప్రయోగం విషయంలో, అతడి ఆక్షేపణ వుంటావుండగానే ప్రయోగం నడిచింది, మళ్ళీ ఆక్షేపించాడు. అంతకంటె ఇంకేమిచేయలేడు.

మొరాకోసంగతి మనకింకా పూర్తిగా తెలియదు. ఇది కేవలం నాజర్‌శక్తులను బలపరిస్తే, ముమ్ముందు సమాఖ్యలో పేచీ వస్తుంది.

ఇరాక్ ఈజిప్టుతో సమానస్థాయిపొంది వర్ధిల్లడం ఒకసమస్య. చూదాం ఎట్లవుతుందో.

సిరియా మునుపటివలె మొదట ఈజిప్టులో కలిసి, పిదప విడిపోయిన ముగ్గురినిరమ్మంటే, అది పంచరాజ్యసమాఖ్య కాదే? మరి సిరియాలోజరిగిన విప్లవం ఎందుకోసం? ఈజిప్టు కలయికకోసం కాదా?

ఈవిధంగా అన్నీ చిక్కులే. అయినా, జాగ్రత్తగా మెలగితే నాజర్‌పథకం నెగ్గుతుంది.

ఈ మధ్యప్రాచ్యంలో వారికితెలియక వీరూ, వీరికితెలియక వారూ రెండుబ్లాకుల వారూ కావలసినన్ని ఆయుధాలగ్రామాలను నష్టయిచేసిపెట్టినారు. వాటి వినియోగాన్ని గూర్చి ఉభయబ్లాక్ శిబిరములు ఆలోచించవలసిన సమయంవచ్చింది.

అటంబాంబు ప్రయోగాల కట్టడితో బాటు, మధ్యప్రాచ్యసీమలకు ఆయుధ నష్టయి కట్టడికూడా విజ్ఞులు కావలెనంటున్నారు. అట్టి కట్టడిలేనిచో, మధ్యప్రాచ్యాన ఎక్కడ భగ్గుమన్నా ఉభయబ్లాకులవారి కొంపలంటుకుంటవి. ఇది తప్పిదికొనుక్కున్న శనేశ్వరంవంటిది!

• • •

చైనా రష్యా ఇదివరకుచేసినసాయంతోనే ఒక అటంబాంబును తయారుచేసి దానిని ప్రేల్చి తన తడాఖా ఒకసారి లోకానికి చూపుతుందని అమెరికా రక్షణ ఉపమంత్రి మాక్ నమారా అంటున్నాడు.

ఇందులో మనం గమనించవలసిన విషయం ఏమంటే, భాయీ - భాయీ హయాంలో మన్నుదిన్న పాములవలె మనం పడివుండినాము. రష్యా వలన సాయంపొంది మన అదర్శవాద ప్రత్యర్థి మహాబలం సంపన్నుడవుతూవుంటే, రష్యాను మందలించక ఊరుకున్నాము. టిబెట్ కాజేసి, అక్కడనుంచి మనమీదకు దాడికి ఎదటి 'ఖాయీ' సిద్ధమవుతూవుంటే, అపరిమితమైన సుహృద్భావంతో ఏమి శంకించక ఊరుకున్నాము. ఈవేళ ఇందుకై పరస్పరం నిందించుకుంటారుగాని ఆవేళ అందరం మత్తుమందు పుచ్చబడినవారివలె వుండిపోతిమి.

ఇప్పుడనిపిస్తున్నది: 'ఒక రాజ్యాన్ని చేబట్టి, అంకుశంతో అణేక జనాభాను నడిపించే కమ్యూనిస్టుహాలాన్ని నమ్మడం అనేమాట మనకు లోపల ఎట్లాదూరింది?' కాని చైనావారు తమ సల్లమందుభాయీ తనాన్ని విసర్జించి మనపై దానిని ప్రయోగించినట్లున్నది. భాయీ-భాయీ మహామాయలో ఇదంతా జరిగిపోయింది.

రాజకీయాలలో ఏక తత్వంగల రాజ్యాలే పరస్పరం నమ్మవు. 'కరణము గరణము నమ్మిన మరణాంతకమవును గదా! అటువంటిది విభిన్న తత్వాలుగల రాజ్యాలు విధిలేక సహజీవనం చేస్తేగాని పరస్పర విశ్వాసంతో అవినాభావంగా వుండడంకల్ల.ఇది రుజువైనది.

విశ్వాసము సిద్ధాంతమునకు మూలము. చాణక్యము రాజకీయమునకు మూలము.

• • •

మేము కీర్తి కలో గతవారం సూచించినట్లుగా కేంద్రంలోనూ, రాష్ట్రస్థాయిలోనూ రాజకీయ పరిణామం రాక పోతే, పన్నాయక ప్రహసనాలకు కొదువ వుండదు. మా దృష్టిలో ముద్దాయిలిద్దరు: 1) ప్రధానమంత్రికి సలహా యచ్చేవారు 2) ప్రతిపక్షాలనునడిపే మహానుభావులు. వీరుభయులలోనూ సద్బుద్ధి ప్రవేశిస్తేగాని ఈ దేశం బాగుపడదు. పరిస్థితుల ఒత్తిడి వలన అట్టి సద్బుద్ధి సత్వరమే ప్రవేశిస్తుందని మా విశ్వాసం.

తమ పట్టు నెగ్గినా ఇంకా విరోధించవలెననే మనస్తత్వం మనదేశంలోని అపాతిపక్షనాయకులకు వున్నదిగాని ప్రపంచంలో ఎక్కడా అటువంటిది కానరాదు.

బాల నేరస్తులు

(4-వ పేజీ కొరవ)

ఆ అబ్బాయిని బాలనేరస్తుల స్కూలుకు పంపటానికి అంగీకరించక తమ పిల్లవాడు చాల మంచివాడనిచెప్పి యింటికి తీసుకుపోతారు. తర్వాత యింకాస్త పెద్దనేరాల్లో చిక్కుకొని జైళ్ళలో చేర్తారు. పిల్లలలో నేరముచేసే భావమును పోగొట్టి గౌరవంగా బ్రతకడం నేర్పించడం తల్లిదండ్రుల బాధ్యత.

తల్లిదండ్రులు వున్నవారు, వున్నత కులములో పుట్టినవారు, గౌరవనీయమైన కుటుంబములనుండి వచ్చినవారిలోగూడా యిలా నేరములు చేసే బాలురు కనిపిస్తారు. వీళ్ళ విషయంలో తరచిచూస్తే ప్రేమ, వాత్సల్యము లోపించి అనగా మిగతా పిల్లలను ఎక్కువ ప్రేమగా అభిమానంగా చూచి, ఆ అబ్బాయిని వారిముందరే అసహ్యించుకోవటం, స్కూలులో ఫెయిలైనాడనో, అందవిహీనుడనో అవమానించడం, శిక్షించడము చేస్తారు. పాపం ఆ పిల్లల మనసులో 'మనం మంచివాళ్ళముకాము, ఎన్నటికి కాలేము' అనేభావం నాటుకొనిపోతుంది.

దండింపబడమువలన సరియైన తోవకు రాడు సరిగదా మొండితెత్తడం లేకపోతే రోషం తెచ్చుకొని తల్లిదండ్రుల లోపము ఎత్తి వారుచేయగాలేంది, తాను చేయుడము నేరమా అని నేరములుచేయ మొదలుపెడతాడు. అలాంటివాళ్ళని బాలనేరస్తుల స్కూళ్లుగాని, కోర్టులుగాని సన్మార్గంలోకి తిప్పలేవు సరిగదా యింకాస్త మొండివాళ్ళగాను, నేరస్థులుగాను చేస్తాయి. వాళ్ళని తల్లిదండ్రులు అభిమానించి, ప్రేమించి వాళ్ళ నేరాలను వాళ్ళఎదుట అనకుండా సన్మార్గంలోకి మరల్చటానికి ప్రయత్నించాలి.

కొందరు నేరస్తులకు స్థిరమైన తల్లిదండ్రులు ఉండరు. యెవరిదగ్గరనో సంకానం కల్గడం, పిల్లలు పుట్టగానే వాళ్ళు వెళ్ళిపోవటం, తిరుగా వేరొకరితో ఉండడం జరుగుతుంది. ఈ పిల్లలకు అలనా పాలనా ఉండదు. చదువు సంధ్యలు అసలే పట్టుబడవు. వాళ్ళయిష్ట ప్రకారం తిరిగి అన్ని చెడ్డ అలవాట్లు నేర్చుకొంటారు. మంచికంటె చెడే పిల్లల్ని ఎక్కువ ఆకర్షిస్తుంది. కొందరు నిరుపేదలైన తల్లులు వీళ్ళను ఏదనైనా చివరికి దొంగతనమైనాచేసి డబ్బు తెమ్మంటారు. తప్పులు చేయుడం తప్పనే భావన వాళ్లలో పోయి పక్కవాడికన్నా ఎక్కువ సంపాదించాలనే ఆతృతలో దొంగతనాలు చేయడం, జేబులు కత్తిరించడంలో ప్రావీణ్యత సంపాదించి, గ్రూపులు గ్రూపులుగా తయారయి తిరునాళ్ళల్లోను, పెద్దసభల్లోను, ఉత్సవములలోను చేరి కొంగుముడులు విప్పడం, నగలు కత్తిరించడం వరకూ సాగిస్తారు.

వీళ్ల పోలీసులకు చిక్కడం, కోర్టుకు తీసుకపోబడడంజరుగుతుంది.కాస్తమంచిగా అడుగగానే ఒకరుచేసిన తప్పులు యింకొకరు బయట పెడ్తారు. ఎన్నినేరములు చేసినది, ఏమేమి దొంగిలించినది వెల్లడిచేస్తారు. వీళ్ళను చూస్తుంటే దయ, జాలి కలుగుతుంది.

అనాథలై యితరుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేపిల్లలు కొందరువుంటారు. ఈ పిల్లలు స్వతహాగా యెంత మంచివారయినా ప్రేమ, దయ కరువైనప్పుడు జీవితం అంటే వెగటుకల్గి, మనుష్యులను రాక్షసులుగాతలచి స్వేచ్ఛాజీవితం కోసం పరితపిస్తూవుంటారు. ఏదోవిధంగా చేతికి డబ్బుదొరకగానే సినిమాలకు, కాఫీ హోటళ్లకువెళ్లడం, అడబ్బు అయిపోగానే చిన్నచిన్న దొంగతనాలుచేయడం ప్రారంభిస్తారు.

కొందరుపిల్లలకు చదువు అంటక పోయినా చాల చురుకుగాను, చాకచక్యంగాను వుంటారు. అలాంటివారికి ఏదైనా వృత్తివిద్యలునేర్పిస్తే బాగా రాణిస్తారు. కాని వాళ్ళకు ఆ అవకాశం లభించదు.

పిల్లలు దొంగతనంచేస్తే దానికి ప్రోత్సహించిన పెద్దల్ని, ఆ వస్తువులనుకొన్న ఘరానావ్యక్తుల్ని శిక్షించటము సమంజసముగావుంటుంది. పెద్దవారే పిల్లల్ని దొంగతనానికి ప్రోత్సహించి దొంగలుగా తయారుచేస్తారు. అశుభశుభము తెలియని ఆ అమాయకులు సన్మార్గులుగా తయారయ్యే శిక్షణ యివ్వలేకపోగా అడుగడుగునా వారు అవమానింపబడేలాగ తర్ఫీదు యిస్తున్నారు. నేరంచేయటము, కోర్టులకు వెళ్లటం చిన్నప్పటినుండి అలవాటుచేస్తే రేపు దేశం ఏవిధంగా ప్రగతిని సాధిస్తుంది? ఈ పసివారినివలచి, హింసించి వారిలోనిమంచిని నాశనంచేసి సంఘ విద్రోహులుగా, దేశద్రోహులుగా చేయుడం అమానుషం.

పిల్లలు అర్థంచేసుకొనేవిధంగా ప్రేమతో తెల్పియజెప్పి సన్మార్గులుగా రూపొందించడము అవసరం. పుట్టగానే అందరు మంచివారుకారు, చెడ్డవారుకారు. చెడును ప్రేమతో, దయతో నిర్మూలించాలి. వారి నేరములుదాచి, యింటికి తీసుకుపోయి హింసించి అవమానించినందువల్ల వాళ్ళలోని సున్నితతత్వాన్ని రూపుమాపటం దేశద్రోహం, సంఘద్రోహం అంటాను. వారు తెలియక ఏదైనా నేరాలుచేస్తే తప్పులుసవరించి, తీర్చిదిద్ది, భావిభారత ఉదాత్తనాయకులుగా దేశానికి అందించవలసినబాధ్యత అందరిపైనా, ముఖ్యంగా స్త్రీపైన ఎక్కువగావుంది. నేటిపాపలే రేపటి పౌరులన్నమాట మరువరాదు.

బహుమతిప్రదానం నిష్పాక్షికంగా వుంటున్నదా? రాష్ట్రపతి సన్మానానికి 'పదండి ముందుకు' అర్హంకాదా?

స్వర్ణపతకాన్ని ఆశించి రజత పతకాన్ని పొందిన తమిళ దర్శకుని కినుక

1962వ సంవత్సరంలోని తెలుగుచిత్రాలకు రాష్ట్రపతి బహుమతులు ప్రకటింపబడినవి. గౌతమివారి 'మహామంత్రి తిమ్మరసు' చిత్రానికి రాష్ట్రపతి రజితపతకం లభించటం సంతోషించతగ్గ విషయం. ప్రశంసాపత్రాలు వి. పి. పి. వారి కులగోత్రాలు, పద్మశ్రీవారి 'సిరిసంపదలు' చిత్రాలకు లభించినవి.

మన జాతీయోద్యమాన్ని వెండితెరపై చిత్రించిన జాగృతి చిత్రావారి 'పదండి ముందుకు' చిత్రానికి రాష్ట్రపతి బహుమతి లభించకపోవటంచూస్తే, ఈ బహుమతుల ప్రదానం నిష్పాక్షికంగా జరుగుతున్నదా అనే సందేహం కలుగుతుంది. ఇలాంటి చిత్రాలనుకూడా కేంద్రప్రభుత్వంగుర్తించకపోతే, జాతీయ చిత్రాలను నిర్మించేందుకు ఏ నిర్మాతా ముందుకురాడు! దక్షిణాదినుంచి రాష్ట్రపతి సువర్ణపతకాన్ని పొందే చిత్రాలు రావాలని గోపాలరెడ్డి గారు మాటలు చెప్పగానే సరికాదు. సరైనచిత్రాలకు బహుమతులు లభించేట్లుగాకూడా వారు చూడాలి.

ఈ సంవత్సరం రాష్ట్రపతి రజితపతకాన్ని పొందిన తమిళంలోని 'నెంజిల్ ఓర్ ఆలయం' అనే చిత్రనిర్మాత, తనకు సువర్ణపతకమే వస్తుందని ఆశించారట. నిజానికి ఆయనకు రావలసిందేమరి. కాని యథాప్రకారం బెంగాలీవారికే వెళ్ళింది. ఈ కినుకతో నిర్మాత, దర్శకుడు శ్రీధర్, తనకు రజితపతకం అవసరంలేదనే అంటున్నారట! ఏం జరుగుతుందో చూడాలి.

'కథానాయకుడికథ' ఆవిష్కరణ

ఈపేరుతో ముళ్ళపూడి వెంకటరమణ అక్కినేని నాగేశ్వరరావు జీవితచరిత్రను రచించారు. ఉగాదినాడు హైదరాబాద్ 'రవీంద్రభారతి'లో నీలం సంజీవరెడ్డి అధ్యక్షతన, డాక్టర్ పి. వి. రాజమన్నార్ ఈ గ్రంథావిష్కరణచేశారు.

సన్మానాలు: ఉపన్యాసాలు

ఇష్టాగోష్ఠిలో మాట్లాడుకోవటంవేరు, నలుగురుపెద్దల్ని ఆహ్వానించిన బహిరంగ సభలో మాట్లాడేతీరువేరు. సభామర్యాదలను పాటించకపోతే అసభ్యంగాకూడా వుంటుంది. శ్రోతలకు కటువుగాకూడా వుంటుంది.

మొన్నీమధ్య నాగేశ్వరరావుకు జరిగిన సన్మానసందర్భంలో విజయాగార్డెన్స్ సభలోని ఉపన్యాసాలుచూస్తే ఈ విషయాలు నాకు తట్టినవి. ఆ సభకు కేంద్రమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి, మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ లే కాకుండా సినిమా పరిశ్రమకు సంబంధించిన పుర ప్రముఖులెంతో మందివచ్చారు. అంత మంది పెద్దలసముఖంలో ఉపన్యాసకులు కొన్ని అశ్లీలపదాలనువాడారు. పి. పుల్లయ్య గారికి కొంచెం నోటితొందరఉన్నదని ఈ

చిత్ర జగత్
'శారద'

పరిశ్రమలోనివారందరికి తెలుసు. ఆయన పెద్దవారుకాబట్టి, ఆయనమాటల్ని ఎవరూ సీరియస్‌గాతీసుకోరు. అలాంటి పుల్లయ్య గారుకూడా కొంతవరకు నిబ్బరంగానే మాట్లాడారు. కాని మానసికంగా ఎంతో పెరిగాననిఅంటున్న శ్రీ నాగేశ్వరరావు, తనను సన్మానిస్తున్నసభలో పి. పుల్లయ్య గారు తనను తొలుత 'అంటాకొడకా' అని పిలిచారని, మళ్ళీ 'అర్ధాంగి' చిత్రానికి తనను బుక్ చేయటానికి వచ్చినప్పుడు తనను ఇంకా అలాగేపిలుస్తారాఅని తాను ఆయనను అడిగానని చమత్కరించటం ఆ సభలో బాగాలేదు. ఏ శతదినోత్సవాల సందర్భంలోనోఅయితే అదంతా జులాసాగా వెళ్లిపోయేది. కాని ఒక మహావ్యక్తిని సన్మానించేసభలో, సన్మానితుడే ఆ పద ప్రయోగంచేయటం బాగాలేదు. ఆయన యిలాంటి అశ్లీలాలను ఒకటిరెండు దొర్లించారు. పాశ్చాత్యులంతా మనవాళ్లుకూడా ఉపన్యాసాలను తయారుచేసుకునివచ్చి చదివితే మంచిదేమోననిపిస్తుంది– కనీసం యిలాంటి పెద్దలసమక్షంలోజరిగే సభల్లోనైనా!

తిరుపతిలో భానుమతి - గుమ్మడి

భానుమతి, గుమ్మడి భార్యాభర్తలు. మొదటి భార్య మరణించినఅనంతరం గుమ్మడి ద్వితీయంచేసుకున్నారు. ఆమె సవతికొడుకును యింట్లో వుంచి చదివించాలనుకుంటుంది. కాని ఆ కొడుకు హాస్టల్లోనేవుండి చదువుకుంటానంటాడు. సవతితల్లి, తండ్రి ఎంతబ్రతిమిలాడినా అతను ఇంటికిరాడు. తుదకు ఆమె తనకు స్కాలర్‌షిప్ యిచ్చినదని తెలిసికూడా నిరాకరిస్తాడు. ఆ భార్యాభర్తలకు మనశ్శాంతిలేక తీర్థయాత్రలకు బయలుదేరు మొదటిఘట్టంలో తిరుపతి వెంకటేశ్వరుని దర్శనం చేసుకుంటారు. సదరికొండెక్కుతూ మోకాళ్ళపర్వతం చేరుకుంటారిద్దరూ.

ఈ దృశ్యం అనుపమావారి 'అనురాగం' చిత్రానికి సంబంధించినది. రామినీడు దర్శకత్వాన ఈదృశ్యాన్ని తిరుపతి కొండపై మార్చి నెలాఖరులో చిత్రీకరించుకునివచ్చారు.

రమణారెడ్డి కాలుకు ప్రమాదం

ఒకరోజు పూలతోటలోని పిల్లకాలువపైనున్న చెక్కమీదనుంచి దాటుతుంటే రమణారెడ్డి కాలుజారిపడ్డారు. ఆయన కాలు మడిమదగ్గర దెబ్బతగిలి బెణికింది. తర్వాత కొద్దిరోజులకు నెమ్మదించింది. ఈ సంఘటన చిత్రకళావారి 'కానిస్టేబుల్ కూతురు' చిత్రం షూటింగ్‌లో జరిగింది. ఈచిత్రానికి తాపీ చాణక్య దర్శకుడు. ఇప్పటికి 12 రీళ్లకుపైగా పూర్తయిందీచిత్రం.

బొంబాయినుంచి రాక; పి. ఎ. పి. పోక.

అమలాపురం, ముక్తేశ్వరం ప్రాంతాల్లో నిర్విరామంగా రెండు యూనిట్లతో ఔట్‌డోర్ షూటింగ్ కార్యక్రమాన్ని ముగించుకొని 'మూగమనసులు' నిర్మాతలు తిరిగి వచ్చారు. వీరు ఇండోర్ షూటింగ్ హైదరాబాద్‌లో సాగిస్తారు.

వీరు తిరిగివస్తే, పి. ఎ. పి. వారు తమ నూతనచిత్రాన్ని హైదరాబాద్‌లో సాగించటానికి బయలుదేరి వెళ్ళారు. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి తదితరులు మార్చి 31 తేదీ వరకు ఉంటే షెడ్యూల్లో పాల్గొంటారు. ఈ చిత్రానికి దర్శకుడు ప్రత్యగాత్మ, నిర్మాత అనుమోలు వెంకటసుబ్బారావు.

—కొరవ 11వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

సుధాకరరెడ్డి, నిడిగుంటపాళెం.
ప్ర: సినిమాల్లో నటించే జానకి పాటలు పాడుతుందా?
జ: నటించే జానకివేరు, పాటలు పాడే జానకి వేరు.

కె. శ్రీనివాసులురెడ్డి, అల్లూరు.
ప్ర: అన్నపూర్ణావారి ప్రథమచిత్రమేది?
జ: దొంగరాముడు.

బి. కోటిలింగం, ఉలవపాడు.
ప్ర: సినిమాల్లో చేరడానికి ఏమికావలయును? చేరవలెననుకొనువారు ఏమి చేయవలెను?
జ: సినిమాకు పనికివచ్చే ముఖంగా వుండాలి. ఆ తర్వాత వేషాలిచ్చేవారిని 'కాకా' పట్టగలిగుండాలి.

నరసయ్య, కాటూరివారిపాలెం.
ప్ర: 'బాటసారి'లో నాగేశ్వరరావు, భానుమతి మొదట అసలు కలుసుకోరు. మరి నాగేశ్వరరావుమీద భానుమతికి ప్రేమ ఎలా కలుగుతుంది?
జ: ఆ ప్రేమ తోటల్లో కలుసుకొని డ్యూయెట్లు పాడుకొనే ప్రేమకాదు. అతనంటే ఆమెకు మొదటినుంచీ అనురాగం, అభిమానం, ప్రేమ వున్నాయి. కాని వాటిని వివరించటానికి ఆమె అంతస్థు అడ్డంవచ్చింది. అదే ఆ చిత్రంలోని, ఆ పాత్రలోని ఔన్నత్యం.

టి. వెంకటేశ్వర్లు, కావలి.
ప్ర: అన్నపూర్ణా సంస్థవారు యిప్పటివరకు నిర్మించిన ప్రతిచిత్రమూ శతదినోత్సవం ఖ్యాతినార్జించిందంటే దర్శకత్వ ప్రతిభయా? నిర్మాత నిశితపర్యవేక్షణయా? కథ, ఎన్నుకొనుటలోని విశేషమా? నటుల నటనాకౌశలమా? ఏది ముఖ్యకారణము?
జ: అన్నీ కలిస్తేనే శతదినోత్సవాలు జరుగుతున్నయ్.

శివశంకరరెడ్డి, పినాకినిసదనం
ప్ర: 'పెంపుడుకూతురు'లో జానకి నాట్యం చేయుచుండగా కళ్ళుపోతాయి. ఎందువలన?
జ: కళ్లు పోకపోతే కథ నడిచేదెట్లా?

పి. నాగేశ్వరరావు, కనిగిరి.
ప్ర: ఏ డైరెక్టరయినా ఒక హీరోయిన్‌ను భరించేటప్పటికే తబ్బు ఎక్కువ రావాలంటారే. మరి అన్నపూర్ణావారి చిత్రంలో ముగ్గురు హీరోయిన్లను తీసుకున్నారే. వారికేమైనా ఊరికే వస్తారా?
జ: అన్నపూర్ణావారికి ఆ ముగ్గురినే కాదు, యింకో ముగ్గురినైనా భరించే ఆర్థికస్తోమత వుంది.

బి. వెంకటశేషయ్య, వెంకటగిరి
ప్ర: ప్రతివారు ఉత్సాహపూరితమైన జవాబులతో పాఠకులను ఆనందపరచే మీరు ఎంతవరకు చదువుకున్నారు?
జ: డిగ్రీ సంపాదించలేకపోయినా, అంతకన్నా ఎక్కువ విజ్ఞానాన్నే సంపాదించుకున్నాను.

కృష్ణయ్య, కాటూరివారిపాలెం.
ప్ర: 'పెంపుడుకూతురు'లో పహిల్వాన్ రాజారావు అని నేను, కాదని నా మిత్రుడు. మరి మీరు?
జ: 'మిస్టర్ మెడ్రాస్' రాజారావు.

ఏ. సాయికుమార్, నెల్లూరు.
ప్ర: భార్యాభర్తలు సినిమా చూచినప్పటి నుండి, నా మిత్రుడికి జబ్బువచ్చింది. ఆ జబ్బుకు ఏదైనా మందుందంటే తెలియచేస్తారా?
జ: మందుకూడా ఆ చిత్రంలోనే ఉందిగా.

బి. కోటిసింగు, పెద్దపవని.
ప్ర: విలన్‌గా నటించటంలో రాజనాల, ముక్కామల వీరిద్దరి నటనలో ఎవరి నటన మనస్ఫూర్తిగా మెచ్చుకుంటారు?
జ: ఆ రోజుల్లో ముక్కామల బాగానే నటించేవాడు. కాని యిప్పుడు ఆయన 'వాయిస్'పోయింది. విలన్‌గా ఇప్పుడాయన రాణించలేకపోతున్నాడు. ఇప్పట్లో రాజనాలదే పైచేయి.

ప్రశ్నలను
ఈ క్రింది చిరునామాకే పంపాలి.
"శారద",
69 లేక్‌వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు–33.

షేక్ మహమ్మద్‌ఖాసిం, కోట.
ప్ర: శతచిత్రనటుల్లో అక్కినేని నాగేశ్వరరావు తప్ప యింకెవరైనా వున్నారా?
జ: ఎందుకులేరు. ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, సి. ఎస్. ఆర్., నాగయ్య, కన్నాంబ, అంజలీదేవి, సావిత్రి, రేలంగి యింకెందరో.

దేవపాల్, కనిగిరి.
ప్ర: నాగేశ్వరరావు, దేవికలను 'శాంతినివాసం'లో చూడలేదా? అని ప్రశ్నకు సమాధానమిచ్చారు. వీళ్ళిద్దరు వదినమరదిగా నటించారుకాని, భార్యాభర్తలుగా కాదుగా?
జ: అవును. ఇద్దరూ నటించిన చిత్రమని మాత్రమే నేను వ్రాసింది.

రవిప్రసాద్, నెల్లూరు.
ప్ర: మీరు 8 తేది సంచికలో జవాబిస్తూ కీర్తిశేషుని గురించిగూడా తెలుసుకోవాలా? అన్నారు. కీర్తిశేషుడుగాన తెలుసుకొనుటకు యోగ్యుడు అనుకుంటాను. ఏరుదాటి తెప్ప తగలేసినట్లు మీరు జవాబిచ్చుట బాగాలేదు.
జ: ఇక్కడ ఏరుదాటిందిలేదు; తెప్ప తగలేసిందిలేదు. ఇదంతా సినిమాలోకం.

యం. నాగేశ్వరరావు, కావలి
ప్ర: 'దేవాంతకుడు' చిత్రంలో రామారావు అగ్నిలోకాలు చూచింది కలలోనా లేక.........?
జ: కలలోనే గా...మీరు సరిగ్గా చిత్రం చూడలేదా?

షాగులాంమహమ్మద్, ఆత్మకూరు
ప్ర: 'శ్రీకృష్ణార్జున యుద్ధం'లో ఎవరినటన బాగుంది అన్నప్రశ్నకు రామారావు అని సమాధానం చెప్పారు. అంటే అర్జునుడుగా నాగేశ్వరరావు సరిగా నటించలేదా?
జ: అని అర్థంలేదు! నాగేశ్వరరావు బాగా నటించినా, మొత్తంమీద మార్కులు రామారావుకే వస్తాయి.

వి. మధుసూదనరెడ్డి, గూడూరు
ప్ర: 'శైలామణ్ణా' చిత్రాన్ని నిర్మించినదెవరు?
జ: శరణివారు.

వదన, కోవూరు.
ప్ర: ఈ శీర్షికక్రింద యిచ్చే జవాబులు యెప్పుడూ వ్యంగ్య ధోరణిలో ఉంటాయి. మనస్ఫూర్తిగా వ్యంగ్యంగా ఉంటాయా? లేక కీర్తికే...
జ: యేదీకాదు - రాతలు.

సి. ఎస్. కళ్యాణరావు, నెల్లూరు
ప్ర: 'చదువుకున్న అమ్మాయిలు'లో హీరోయిన్ సావిత్రిఅని నేను, కృష్ణకుమారి అని నామిత్రుడు, మరిమీరేమంటారు?
జ: చిత్రం చూచిన తర్వాత నిర్ణయిద్దామంటాను.

జి. కృష్ణమూర్తి, పెద్దపవని.
ప్ర: 'విరిసిన వెన్నెల' చిత్రములో సంధియార్ భార్య చచ్చిపోయినట్లుగా చూపించి, మళ్ళీ బ్రతికివచ్చినట్లుగా చూపించారు! అదెట్లా?
జ: కాలవలో త్రోసేయగానే, ఆమె మరణించిందని అతను అనుకున్నాడు. కాని ఆమె మరణించలేదు. అక్కడి గ్రామస్థులెవరో ఆమెను రక్షించారు.

జహూర్‌అహ్మద్, నెల్లూరు.
ప్ర: నేను రాజశ్రీగారికి ఫోటో పంపమని జాబువ్రాస్తే యిప్పటివరకూ ఏ సమాధానము అందలేదు - కారణం?
జ: రాజశ్రీకి పబ్లిసిటీ విలువ తెలియదు. తెలియుతే పేచీలేదు! మీలాంటి నిరాశాపరులు చాలామంది ఉన్నారు.

కె. లక్ష్మీమోహన, ఆత్మకూరు
ప్ర: నూతన నేపథ్యగాయకురాలు ఆశాలత కులకర్ణి, సినిమాల్లోకి రాకపూర్వం ఏమిచేస్తుండేవారు?
జ: హైదరాబాద్ ఆలిండియారేడియోలో పాడుతుండేది.


సి. సుగుణ, పినాకినిసదనం
ప్ర: నాగేశ్వరరావు పాడిన 'చెలియా కనరావా' అనే పాట ఏచిత్రంలోనిది?
జ: బాలరాజు

ఎస్. బాలకృష్ణమూర్తి
ప్ర: అక్కినేని నాగేశ్వరరావు గెస్టుగా వచ్చిన చిత్రమేది? అందు కనుపించిన నూతననటి ఎవరు? హీరో హీరోయిన్లెవరు?
జ: రేచుక్క; అనాటి దేవిక; ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

ఎం. అబ్దుల్‌బషీర్, ఆత్మకూరు
ప్ర: 'భార్యాభర్తలు' చిత్రంలో నటించిన నిర్మల, రాజశ్రీ అక్కచెల్లెళ్లని విన్నాను. నిజమేనా?
జ: ఆ నిర్మల వేరు.

పక్షవాతము - తిమ్మెర్లు - మధుమేహములను

గ్యారంటీగ నెమ్మది చేయబడును.
మాతో సంప్రతించండి.
వైద్యవిశారద - కవిరాజ్
కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాతస్పెషలిస్టు
కొలగట్లవారివీధి—నెల్లూరు.



మదనపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. No. 119 of 1962.

E. P. No. 141 of 1963.

అప్పళబట్లు శేషప్ప —వాది.

గార్ల చెన్న కేశవులుశెట్టి సాకిన్ - మదనపల్లె. } —ప్రతివాది.

వాదికి ప్రతివాది యివ్వవలసిన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకుగాను ప్రతివాది కా॥ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టువారి వలన 4-6-63 తేదిన యాలము వేయ బడును. విక్రయషరత్తులకు లోబడి సవాలు దారులు సవాలు చేయవచ్చును.

—: షెడ్యూలు :—

చిత్తూరు డిస్ట్రిక్టు మదనపల్లి సబ్ డిస్ట్రిక్టులో చేరిన మదనపల్లిగ్రామం శెట్టివారి వీధిలో ప్రతివాది స్వాధీనములో యుండు ప్రతివాది కా॥ ఆస్తివివరం:- [తూ] అర వీటి చిన్నక్క ఇల్లు[ప]డమర శ్రీనివాసా చారిగారి ఇల్లు [ఉ] దారి వీధి [ద] మునిసిపాలిటీనంబరు వగైరా. యీ మధ్య యుండు 14 అంకణముల దారు మిద్దె, ఇందుకు చేరిన చేసుఅవసారా, కాళీజాగా, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, అడుగునివేశం, పైకప్పు, వేదజాబితాగ్రా డోర్ నెం. 4/77 కు. పైఆస్తికి 1-1-52 తేది నుండి 18-9-62 తేదివరకు ఇ. సి. దాఖలు చేయబడినది. Costs Fees రూ. 15-20 న. పై. ఇ. సి. 1 ప్రకారము Sale paper దాఖలా ఆస్తిని ప్రతివాది 16-6-61 తేదిన కవం శాశ్వతముగా, గోవిందరావు పేర్లవద్ద ప్రతివాది 4000/- రూపాయలకు విక్రయించుకున్నాడు. అ కిత్తా ప్రతివాదికి హక్కు ఏర్పడినది - అది బాకట్టుబడు.

ఇ. సి. 2 ప్రకారము Sale paper దాఖలాఆస్తిని 15-6-61 తేదిన ధనపాలు రామనాథయ్యశెట్టి అనుమతినికి ప్రతివాది రూ. 2000/- లకు రూపుదాయకం వుంచినాడు.

ఇ. సి. 3 ప్రకారము 22-9-61 తేదిన ప్రతివాదిమిద్దె, ఇంటి సుబ్బరత్నమ్మఅను ఆమెకు రూ. 1500/- లకు రూపుదాయకము వుంచినాడు. 15-6-61 తేదిన ప్రతివాది ధనపాలు రామనాథయ్యకు వుంచియుండు రూ. 2000/- లకు రూపుదాయకం బాకీన్ని, 22-9-61 తేదిన ప్రతివాది మిద్దెయింటి సుబ్బరత్నమ్మకు రూ. 1500/- లకు పెట్టియుండు ఆయకములకు లోబడి వేలము మతింపు రూ. 500/- లు.

Sale paper దాఖలా ఆస్తికి ఇతర బాకట్టులేవు.

—కె. వెంకటసుబ్బారెడ్డి,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

శివారెడ్డి పద్యాలు

నీలం రాజశేఖర రెడ్డి

అంధ్రకమ్యూనిస్టు అధినేత, నవభైన
డియ్యెల్లెప్పుడ్రందు వియ్యంకుడు,
రష్యమేనమామ రాజశేఖరరెడ్డి
చేరె రైలుబండ్లో సింహపురికి.

కమ్యూనిస్టుపార్టీ కార్యాలయమునందు
ముందుకలుపుమాని మూర్డినాలు
దాటుమాటు పార్టీమీటింగు జరిగింది
పద్దెనుకచేరి ప్రతిదినమ్ము.

మన ప్రధానినెహ్రు సెపడికి పుండంట
అమ్మజా సెనంట అమెరికాకు
యిండియాను, మందుగుండుగ్గకొట్లాది
ధనమ్మెయమ్ము పరమదండగంట.

పన్నులెక్కువంట, ప్రతిదిగిరాకంట,
నష్టపుండదంట నన్నగాడు,
మధ్యతరమురైతు మగ్గుతున్నాడంట
ఎబ్బిలిడరులకు విమదయర!

కమ్యూనిస్టుపార్టీ ఖైదీలవిషయంలో
హైకమెండుచర్య అనుచితంగ
వుస్నదంట, త్వరలోపూడిపోతుందంట
కాంగిరేసు, వగటి కలలుతంత్రి!

బయటవుండి ఏమి బావుకుంటారయ్యా
కమ్యూనిస్టుకామ ఖైదీపుంపె
పూరిపుల్లగెడ్డ ప్రొద్దున్నె లేచాపి
దివ్యమైనతిండి దిగులులెల్ల.

కాంగిరేసుపోదు, కమ్యూనిస్టురాదు,
కానిపోనివేరం కంపకోప
బాలయింతమటుకు రైలెక్కుటంచేసి
బయలుదేరుదెంకా బండిలోకి.

శ్రీరామనవమి (రేగుంటపాడు)

చైత్రశుద్ధ నవమి సాటిన యేటేట
పుడతకుడకాక క్తి పుత్ర్వాలు
పూరుదట్లు 'రాము' దూరేగివస్తాడు
నవ్వరంలో మాపు నంవకాజ్లె!

'అవ్వగా'రిదేష్ట ఆకారం పడిమారె,
అల్లుగోళ్లదేష్ట ఆటారలకము,
దాకలోళ్ల దేష్ట నవ్వారికేశాడు
హంసనెక్కి అయ్య అసలదేష్ట

సల్లమంచుగాల్ప, నాగస్వరము, బ్యాండు
డోలువెట్లు తెచ్చి పూలుజాట్లు
పుత్ర్వాల్లో బోగమోళ్లండిరిరాలి
తేకపోతె పల్లులేసుసండు.

కాయగూర్లు

మిరుజాళ్లె? కాయగూరల్ని గురియింది
వ్రాయసాగి శెవరొ వరస పెట్టి
పత్రికల్లో దాన్ని పాటిస్తె లాభంల
గిట్టుకాటుగాదు తట్టులాను

మొయ్యేచేప గుర్తు కయ్యల్లోజల్లెయ్య,
అనలు కోడిగ్రుడ్లు అంటుదొక్క,
పట్టుకొర్చి తేకబొక్లేశ ఎదపెట్టు
అంతకంత లాభముతె స్టైంట్లు!

క్షయానుష్యతి

పట్టువాడు రెడ్డి క్రొత్తసూచకొండు
అయ్య పేరుజెప్పె అనుపత్రి
పద్దరిల్లిపొట్టి పెద్దోడు చిన్నోడు
అందరొకటె మంచి హస్తవాసి

ఎల్లాయపాళెం

హెల్లు సెంటరంట ఎల్లాయపాళెంలో
పిలుపువచ్చె, ఎ. సి., సంపతరెడ్డి,
సంక్కరెడ్డి గావ్యనక దిన్నారన్నారు
మనము పోటరాల మనసునరిల.

ఇతర జిల్లాలు

(4-వ పేజీకొనసాగింపు)

మనకాలంలో శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడు, శ్రీ ముట్నూరి కృష్ణరావుగారల తర్వాత చెప్పుకోదగిన గురుపాదులు ఆచార్య వెంకటరంగయ్య అని జోహారులు చెప్పారు. సభాధ్యక్షులు శ్రీ రామమూర్తి గారు విద్యారంగంలో శ్రీ వెంకటరంగయ్య గారు గడించిన కీర్తిని పొగడుతూ; డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణ, డాక్టరు సి. ఆర్. రెడ్డి, రఘుపతి వెంకటరత్నంనాయుడు కోవలో చేర్చవలసిన వారు శ్రీ వెంకటరంగయ్యగా రన్నారు. శాసనమండలిఅధ్యక్షులు, ఆంధ్ర పితామహులు శ్రీ మాడపాటి హనుమంత రావుగారు శ్రీ వెంకటరంగయ్య దంపతులను 'చిరంజీవ' అని దీవించారు. శాసనసభ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ తెన్నేటి విశ్వనాథం, న్యాయమూర్తి శ్రీ వెంకటేశం, శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజు, మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, శ్రీ దివాకర్ల వెంకటావధాని, ఆచార్య సిరుగురి హనుమంతరావు ప్రభృతులు, అర్ధ శతాబ్దంపాటు విద్యా రంగాన్ని అలంకరించిన మహా వ్యక్తిగా, సత్యస్వరూపులుగా, చరిత్రను ఒక కళగా రూపొందించిన ఆచార్యులుగా శ్రీ వెంకటరంగయ్యగారి సేవలను బహుముఖంగా కొనియాడారు.

"ఈ రోజు నా జీవితంలో పర్వదినం. శిష్యులు గురుపూజ చేస్తారని కలలోగూడా అనుకోలేదు. ఈనాటి కార్యక్రమానికి కారకులు శ్రీ దేవులపల్లి. మహదానందం కలిగింది. మీ అందరికి నా కృతజ్ఞత" అంటూ శ్రీ వెంకటరంగయ్యగారు ధన్యవాదములు చెప్పారు.

• • •

నాను శ్రీ వెంకటరంగయ్యగారికి ఏకలవ్య శిష్యుణ్ణన్నారు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు. శ్రీ రాజగోపాలరావు గారివంటి ఏకలవ్య శిష్యులు శ్రీ వెంకటరంగయ్యగారికి లక్షలమంది వుంటారు. వారిచరిత్ర పాఠ్యపుస్తకాలను చదివిన ప్రతి విద్యార్థి, శ్రీ వెంకటరంగయ్యగారికి ఏకలవ్య శిష్యుడు కావలసిందే. కేవలం వారి చరిత్ర గ్రంథాలను పాఠ్యపుస్తకాలుగా గాక, ఆత్యంతాసక్తిని కల్గించే పుస్తకాలుగా అవి విద్యార్థిని ఆకర్షించేవి. ఏ సబ్జక్టులో తక్కువ మార్కులొచ్చినా, హిస్టరీలోమాత్రం వున్నతస్థాయిలో వుండేవారు విద్యార్థులు. దీనికి కారణం శ్రీ వెంకటరంగయ్యగారి భాష, శైలి.

చెప్పదలచుకున్నది అరటిపండు వలిచి చేతిలోపెట్టినట్లు చెప్పగల్గడం శ్రీ వెంకటరంగయ్యగారిలోని విశిష్టత. ఎంతటి గడ్డు విషయాన్నయినా, విడమరచి, సులభగ్రాహ్యం చేయగల ప్రతిభ వారిది. వేదిక మీద వుపన్యసిస్తున్నా, ఏదైనా వ్రాస్తున్నా ఆ విషయాన్నుండి అటుయిటు ఏమాత్రం ప్రక్కకు తొలగక, సూటిగా, స్పష్టంగా చెప్పగలిగిన నేర్పు శ్రీ వెంకటరంగయ్యగారిలో వున్నంతగా, ఎక్కువమందిలో వుండదేమోననిపిస్తుంది విద్యార్థిగా వారి బోధనామృతాన్ని చవిచూచేభాగ్యం ఈ రచయితకు కలుగలేదుగాని, వారి వుపన్యాసాలను, వ్యాసాలను, పాఠ్యపుస్తకాలను చదివి తన్మయతచెందే అవకాశం మాత్రం లభించింది. అదిగూడా అదృష్టమే.

శ్రీ వెంకటరంగయ్యగారు నెల్లూరు మండలీయులు. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్‌గాగూడా కొంతకాలంపనిచేసినవారు. ఆంధ్ర విశ్వ విద్యాలయంలోనేగాక, బొంబాయి యూనివర్శిటీలోగూడా ఆచార్యత్వాన్ని నిర్వహించినారు. అంతేగాదు, విజయనగరం దివానుగాగూడా వ్యవహరించిన పాలనాదక్షులు. విద్యా విషయాలలోనేగాక, రైతుబాధి సమస్యలపట్లగూడా శ్రీ వెంకటరంగయ్యగారికి ఆసక్తి అనుభవం కలవనేది ఎంతమందికి తెలుసునో చెప్పలేము. వారు స్వయంగా రైతు. భూసంస్కరణలపట్ల, వ్యవసాయ కూలీసమస్యలపట్ల వారి అభిప్రాయాలు విలువైనవి.

వయస్సు 70 కి మించినా వారిలో ఆలోచనాశక్తి, వాదపటిమ, రచనా వైదుష్యం ఏమాత్రం సడలలేదు. ఈనాడుగూడా వారు రాష్ట్ర స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనలో నిమగ్నులైవున్నారు. ఒక రచయిత వెలిబుచ్చినట్లు వారు ఒక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు కాదగినవారు. ఆ అవకాశం, ఎందువల్లనో, వారికి దూరంగానే వుండి పోయింది.

గురుపూజ నందుకున్న ఆచార్య వెంకటరంగయ్యగారికి వారి ఏకలవ్య శిష్యుల పక్షంగా మా నమోవాకములు.

—ఒక విలేఖరి

ఆంధ్ర హైకోర్టులో శ్రీ కృష్ణమీనన్

గతంలో భారతరక్షణ మంత్రిగా ఎన్నో పర్యాయములు హైదరాబాదుకు విచ్చేసిన శ్రీ కృష్ణమీనన్, 2 తేది ఒక ఎలక్షన్ అప్పీలులో ఒకపక్ష న్యాయవాదిగా హైకోర్టులో వాదించుటకు వచ్చారు. శ్రీ మీననను న్యాయవాది దుస్తులలో చూడాలనే ఆసక్తి యిటు పౌరులలో, అటు న్యాయవాదులలో ఎక్కువై, అనాడు ఆంధ్ర హైకోర్టు ప్రేక్షకుల స్థానాలు క్రిక్కిరిసి పోయాయి.

కాకినాడ నియోజకవర్గంనుండి శ్రీ దంటు భాస్కరరావు (కాంగ్రెస్) ఎన్నికను రద్దుచేస్తూ పిఠాపురం ఎన్నిక ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుపై, శ్రీ భాస్కరరావు హైకోర్టులో అప్పీలుచేసుకోగా, వారి పక్షంగా వాదించుటకు శ్రీ కృష్ణమీనన్ వచ్చారు. ప్రధానన్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్‌నాయర్‌గారలు ఈ అప్పీలును విచారిస్తున్నారు. నిర్ణీతపద్ధతిలో అఫిడవిట్ దాఖలుచేయబడలేదు కాబట్టి, ఆ ఎన్నిక దావాయే చెల్లదని శ్రీ కృష్ణమీనన్ మొదటి వాదం. ఐనితాల సరసరాజు భాస్కరరావు - ప్రభుత్వం మధ్యవున్న ఏర్పాటు కాంట్రాక్టు క్రిందకు రాదనిగూడా వారి వాదన.

ప్రతివాది శ్రీ సి. వి. కె. రావు పక్షంగా శ్రీ ఓ. చిన్నప్పరెడ్డిగారు వాదిస్తున్నారు.

మద్యనిషేధపు దుష్ఫలితం

శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామంలో దొంగతనంగా సారాయి కాస్తున్నవారిపై మద్యనిషేధపు పోలీసుదాడి జరిపిందని, పోలీసును చూడడంతోనేకాచేవారు ఎక్కువమందిని చేర్చుకొని పోలీసుపై రాళ్లవర్షం కురిపించారని, ఆత్మరక్షణకు పోలీస్ కాల్పులుసాగించగా ఒకరు మరణించారని వార్త. ఈ విషయమై శాసనసభలోగూడా చర్చ జరిగింది.

ప్రభుత్వ కథనం యిదైతే, కమ్యూనిస్టులుమాత్రం తద్విరుద్ధంగా చెప్తున్నారు. మామూల్లపేరిలో పోలీస్ జరిపిన అత్యాచారంగా వారు అభివర్ణించారు. సారాయి కాస్తున్నవారి సంఖ్యకంటే పోలీస్ సంఖ్య ఎక్కువని వారివాదం. అలాంటి కాల్పుల అవసరమేమిటో వారికేతెలియాలి.

ఏమైనా మద్యనిషేధ విఫల, విషఫలితాలకు ఇదొక సరిక్రొత్త మచ్చుతునక.

గుప్త విడుదల

నీరావపథకాన్ని రద్దుచేసి మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుజరుపవలసిందిగా కోరుతూ శ్రీ మానేపల్లి మల్లికార్జునగుప్త ఫిబ్రవరి 1 నుండి నిరాహారదీక్ష సాగించిన కారణంగా మార్చి 7 తేది అరెస్టు గావింపబడి, రైతులారు కోర్టులో ఆత్మహత్యాభియోగం తేబడి, తిరుగా అది వుపసంహరించుకోబడి, శ్రీ గుప్త విడుదల గావింపబడినారు.

ఈ విషయంలో విజ్ఞతను ప్రదర్శించిన ఆంధ్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము.

శ్రీ గుప్తవంటివాళ్ల ఆందోళనతోను, శాసనరీత్యాను జరుగవలసిన ఇలాంటి పనులను ప్రాయోపవేశంవంటి ఒత్తిడుల ద్వారాసాధించతలపెట్టడం ఆ పవిత్రసాధనాన్ని కళంకపరచడమే అవుతుంది.

పంజాబు

(4-వ పేజీకొనసాగింపు)

మతపిచ్చి మహమ్మదీయులకన్న మించినంత. పొలిమేర ప్రాంతంలో వున్నందువల్ల గొంతులుకోయడంలోగాని, కోయించుకోవడంలోగాని వీరికిమించినవారులేరు. వీరి గురుద్వారాలలో ఎప్పుడు గురునానక్, గోవింద్‌సింగు వ్రాసిన గ్రంథాలను విరామములేకుండా అర్చకులు వంతులువేసుకొని చదువుతుంటారు. క్రమశిక్షణ వారికున్నంత, మరో మతస్థులకులేదు. మల్లారు పంటనాయకులకున్నంత దేశాటనోత్సాహము శిక్కులకుమినహా మరొక్కరికిలేదు. శిక్కులుచేయని వ్యాపారంలేదు. వారు నివసించని రాష్ట్రమేవుండదు. వారికి రానిభాష, చూడని ప్రపంచయుద్ధము, ఆర్మీలేనిపురాని కుటుంబము పంజాబులో వుండనేవుండదు. మోటార్లపని వారికి కరతలామలకము. పెంట్రుకలను దువ్వుకోవడములోను, మీసాలను గడ్డాలను చెదరిపోకుండ భదరించి అణగియుండడానికి దువ్వెనలుగుచ్చి దారాలు చేతిరుమాలాలు కట్టియుంచుటలోను వారిజీవితంలో 1/24 భాగమైనా వృథా అవుతుంటుంది. స్త్రీలు పురుషులు నాపలెనే నిజాలంపనిలి నడవడమువల్ల యముడికి, శివుడికి వెరవనివారనే అభిప్రాయాన్ని ప్రజల్లో కలిగిస్తుంటారు.

స్త్రీల సోయగం

ఇచ్చటి స్త్రీలదుస్తులు తెనుగుజిల్లాలలోనివారివలె మడిమలపైన చిందులు త్రొక్కక, మోకాళ్ళకు కొంచెము దిగజారి, లెక్కలేనికుచ్చెళ్లుగల చీటీల రంగుల దుక్కల పావడాలతో చూరానికి వింత సోయగాన్ని చూపించుతుంటాయి. రాజస్థాను యువిదలకు ఎరుపు, పసుపురంగులపైన ఎంతమక్కువో, వీరికి ఆకుపచ్చ, నీలవర్ణపు రంగులపైన అంతపట్టుదల. పొడుగుచొక్కాలు తొడుక్కొని, వదులు దల్లాదాలను ధరించి, పయ్యెదలపై ఎగిరిపడుచు, వెనక్కు గాలిలో పరుగులిడుచుండు రంగుపమిటలను విలాసార్థము వేసుకొనే యిక్కడి మిటారులకు ఎంతమాత్రం అందమున్నదో; బులాకులు, కసుపోగలు, వంకీలు, నాగరాలు, చేమంతి బిళ్ళలు పెట్టుకుంటుండిన ప్రాతకాలపు వంటకావు కంజాక్షులే చెప్పవలసియుంటుంది.

(హరియానాప్రాంత చారిత్రిక ప్రాశస్త్యమునుగూర్చి మరువారం చదవండి.
—సం. ఐ. రై.) (సశేషం)

పంచాంగం

ప్రాగ్దిశ గురోదయం

ఏప్రెల్ 3 తేది గురుమౌఢ్యనివృత్తి.

అశ్వని కార్తె

ఏప్రెల్ 13 తేది తెల్లవారుజాము 4-45 గం.కు అశ్వనికార్తెప్రవేశం. పూర్ణ జలరాశి-అతివృష్టి.

ఏప్రెల్ తిథులు

6 శని	త్రయోదశి	రా. 1-50 గం.వ
7 ఆది	చతుర్దశి	రా. 3-17 గం.వ
8 సోమ	పూర్ణిమ	రా. 2-58 గం.వ
9 మంగళ	బహుళపాడ్యమి పూర్తి.	
10 బుధ	పాడ్యమి	ఉ. 6-50 గం.వ
11 గురు	విదియ	ఉ. 8-40 గం.వ
12 శుక్ర	తదియ	ఉ. 10-26 గం.వ

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

★★ ఆంధ్ర శాసనసభ ★★

(3 వ పేజీ తరువాయి)

సహకారోద్యమ పురోగమనం

సహకారపద్దు పై జరిగిన చర్చ సందర్భంలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒక ముఖ్యాంశాన్ని వెల్లడించారు. సహకారసంఘాల సభ్యత్వం విషయంలోనేమి, వీర్వహణసంఘాల సంఖ్యలోనేమి, ముఖ్యంగా ఇచ్చిన మొత్తం విషయంలోనేమి ఆంధ్రప్రదేశ్ దాలా ఇతర రాష్ట్రాలకంటె అగ్రగామిగా ఉన్నదని ఆయన తెలియజేశారు.

ప్రాథమిక సహకారసంఘాలు సుమారు 25,000 వున్నాయి. వాటిలో 20 లక్షలమంది సభ్యులున్నారు. సభ్యులకు పంచిపెట్టిన రుణాలమొత్తం 1962-63 లో 22 కోట్ల రూపాయలు. భూమితనఖా బ్యాంకుల విషయంలోకూడ రాష్ట్రం పురోగమిస్తున్నది. తృతీయ ప్రణాళికాకాలంలో ఆరుకోట్ల రూపాయల రుణం మంజారు చేయాలన్న లక్ష్యం నెరవేరడానికి అవకాశాలు ఉన్నాయి.

మొత్తంమీద సహకారరంగంలో అభ్యుదయం సంతృప్తికరంగానే ఉన్నది. కానీ దీనితోబాటు ప్రజలలో సహకార సేవాభావాన్ని పెంపొందించడానికి సంతృప్తికరమైన కృషి జరుగుతున్నదా అన్న ప్రశ్న ఉంది. సహకారసంఘాల నిర్వహణలో అధికారులు తోక్యం కలిగించుకుంటున్నారని, ముఖ్యంగా ఇచ్చే మొత్తాలు దాలినంతగా శేవసీ, బ్యాంకు, సంఘాల డైరెక్టర్ల నియామకం విషయంలోగల అధికారాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదనీ, ప్రతిపక్షంనుంది ఆరోపణలు వచ్చాయి.

అధికారులు తోక్యం కలిగించుకోవడం లేదన్నారు. మంత్రి. ప్రభుత్వం వాటా మూలధనం పెట్టుబడిపెట్టి, సహకార బ్యాంకులకు రిజర్వుబ్యాంకు ఇచ్చేరుణాలకు హామీ ఇచ్చి, సహకారోద్యమం స్థిరపడడానికి దోహదం చేస్తున్నప్పుడు, వాటి నిర్వహణ కొంతవరకు "కంట్రోలు" ప్రభుత్వానికి ఉండక తప్పదనికూడ అయన చెప్పారు. "కంట్రోలు" అన్న పదాన్ని మంది అర్థంలో వాడుకచేయరు కాబట్టి దానికి బదులు "క్రమబద్ధం" అంటే సబబుగా ఉంటుంది.

సమగ్రశాసనం అవసరం

సహకారసూత్రం, వ్యవస్థీకరణం ఇప్పుడు అనేక ఆర్థిక కార్యకలాపాలకు– అంటే ప్రాసెసింగు, గృహనిర్మాణం, వివిధ పరిశ్రమలకూ, వాడుకదారులకు వస్తువుల హాక్కెటింగు, పంపిణీల విషయంలోనూ ప్రజలకు నిత్యావసరమైన వస్తువులు కొనుగోలు, అమ్మకంలకు వర్తింపచేయబడుతున్నది. ఇది జాతీయ అభివృద్ధి సంఘం నిర్ణయించిన జాతీయ విధానం. అంత ముఖ్యమయిన ఉద్యమం క్రమమైన పద్ధతిలో, సహకారసూత్రాలకు వ్యవస్థ స్థాపన లక్ష్యంతో పురోగమించవలసి ఉన్నది. సహకారఉద్యమ నిర్వహణను క్రమబద్ధం చేయడానికి, సహకారసంఘాల కార్యకలాపాల నిర్వహణలోని అక్రమాలు తొలగించడానికి సమగ్రమయిన ఒక శాసనం చేయడం అవసరం. దీనికై ఇప్పుడు శాసనసభయిముట ఉన్న బిల్లు సాధ్యమైనంత త్వరలో చట్టం కావాలి.

ప్రభుత్వశాఖలలో అవినీతి నిర్మూలనం

ప్రభుత్వశాఖలలో విస్తారంగా ఉన్న అవినీతి, పరిపాలనాశాఖగా తెలుగును వాడుకచేయడంలో స్వల్ప అభివృద్ధి, మంత్రిమండలి, రాష్ట్రశాసనసభ, సాధారణ పరిపాలనావ్యవహారాల గ్రాంట్లపై జరిగినచర్చలో సభ్యులు విమర్శించారు. డిపెన్షనులోవున్న కమ్యూనిస్టు నాయకులను వదిలిపెట్టాలని, జైళ్ళలో వారికి ఎక్కువసౌకర్యాలు కల్పించాలని కమ్యూనిస్టుసభ్యులు పట్టుబట్టారు. శాసనసభా సభ్యుల ఆహారం, వైద్యసదుపాయాల విషయాలలో తాము లోనవుతున్న బాధకాల హృదయవిదారకగాథను ఒక కాంగ్రెసుసభ్యుడు వర్ణించాడు.

స్వాతంత్ర్యం వచ్చినతరువాత పాలకవ్యవస్థలో కానవస్తున్న దుర్వ్యవస్థలలో అధికారుల లంచగొండితనం ముఖ్యమయినది. అవినీతి నిరోధకశాఖను ఏర్పాటు చేసి దానిని విస్తరింపజేసినాకూడ దాని దారిని అవినీతి జోరుగానే సాగుతున్నది.

అవినీతి నిరోధానికి ప్రభుత్వంతీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి వివరించారు. అవినీతినిరోధకశాఖ కార్యాలయోద్యోగులు ఉచ్చులుపన్నడం, జిల్లాలలో ప్రత్యేకవుద్యోగులను వుంచడం, లంచగొండులుఅని పేరుగడించిన వుద్యోగుల గురించి సమాచారం సేకరించడం మొదలైనవికొన్ని. అవిగాక వివిధ ప్రభుత్వశాఖలలో అంతర్భాగంగా వేరువేరుగా లంచనివారణ ప్రత్యేకసంఘాలు వున్నాయి.

పాలకసంబంధమయిన పద్ధతులను మెరుగువరిచి ప్రజలకు ప్రభుత్వంతోగల కార్యకలాపాలవిషయంలో జాప్యం తొలగించడానికి వ్యవస్థీకరణ విధానాలశాఖ చేసిన కృషినిగురించిన ప్రస్తావనకూడ వచ్చింది. అధికారుల లంచగొండితనానికి, ప్రభుత్వకార్యాలయాలలో ప్రబలంగావున్న జాప్యానికి అవినాభావసంబంధంవుంది. దరఖాస్తులు, మహజర్లు, పిటీషన్లు మొదలయినవాటినిగురించి సత్వరనిర్ణయాలు చేయకపోవడం, వాటికోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగవలసి రావడం, అలస్యం లంచాలయిచ్చి వుత్సుకోవడాలకు దారితీయడం జరుగుతున్నది.

కమ్యూనిస్టుల వాకవుట్

శాసనసభలో జరిగిన ఇతరవిషయాలలో ఒకటి కమ్యూనిస్టుపార్టీ అజ్ఞంగ నాయకురాలు కమ్యూనిస్టు డిమాండ్లను విడుదలచేయాలని, వారికి హేబియస్ కార్పస్ కల్పించాలని పట్టుపడుతూ, జైలు విషయంలో భారతప్రభుత్వ విధానాన్ని ఖండిస్తున్నామని భారత కమ్యూనిస్టు పార్టీ హోమంత్రిచ్చినతర్వాతకూడ వారి నాయకులను డిటెన్షన్‌లో వుండడంలో న్యాయంలేదని అమెచేసిన వాదన.

ఇతే డిటెన్షన్‌లోవున్న కమ్యూనిస్టు నాయకుల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించలేదు. డిమాండ్ల విషయం నిరంతర పరిశీలనలో వున్నదనీ, డిమాండ్ల విడుదల అఖిలభారత విధానంతో ముడిపడి వున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. దేశరక్షణదృష్ట్యా వారి విడుదల ఎప్పుడు వీలవుతుందో అప్పుడే అది జరుగుతుందని చెప్పారు.

నష్టిమెంటరీ పద్ధతులనుగురించి చర్చ వచ్చినప్పుడు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అదే విషయాన్ని తిరిగి ప్రస్తావించగా ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిచెప్పిన జవాబే చెప్పినప్పుడు కమ్యూనిస్టు సభ్యులు సభనుంచి నిష్క్రమించారు. శాసనసభ యీ సమావేశంలో ఇదే తొలి నిష్క్రమణ.

పార్లమెంటుకు బిహ్తారునుంది జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థి ఓటమి గురించి ముఖ్యమంత్రి పేర్కొని, కాంగ్రెసుపార్టీ యాసారి వివేకంతో వ్యవహరిస్తుందనీ, రాష్ట్రశాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలలో కమ్యూనిస్టు మద్దతును కోరకనే, స్వీకరించదనీ చేసిన ప్రకటన గమనించతగ్గది.

రాష్ట్ర సహాదారశాఖ కృషినిగూర్చి ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన జరిగిన తరువాత యీ శాఖచేసిన కృషి ప్రశంశార్హంగావుందని ఒప్పుకోవాలి.

శాసనసభ హక్కులు

కొంతమంది న్యాయశాఖాధికారులు కొంతమంది శాసనసభ్యులపై 'సమనులు' అమలుజరిపే నిమిత్తం వారిని శాసనసభ స్పీకరుకు పంపించిన విషయంపై స్పీకరు చేసిన ప్రకటనలో ముఖ్యసూత్రం ఇమిడి వున్నది. సమనులు అవిధంగా తమకు కాని, శాసనసభశాఖ ఉద్యోగులకుగాని పంపడం శాసనసభ హక్కారం. శాసనసభా హక్కులకు భంగకరమని స్పీకరు ప్రకటించడం సమంజసమయిన విషయమే. ఐతే యీ విషయాన్ని శాసనసభాహక్కుల సంఘానికి పంపవలసిన అవసరంలేదనీ, ఆబ్జి సంఘటనలు తిరిగి జరగకుండా చూడవలసిందని ముఖ్యమంత్రికి సూచించారు.

ప్రభుత్వోద్యోగులలో వ్యక్తులకు సంబంధించిన కేసుల విషయంలో శాసనసభలో అందోళన చేయడం, ప్రభుత్వోద్యోగులను వ్యక్తిగతంగా శాసనసభలో విమర్శించడం పనికిరాదని ముఖ్యమంత్రి సభాపతి దృష్టికి తెచ్చిన విషయంపై స్పీకరు ఇచ్చిన తీర్పు అతిముఖ్యమయినది. దానిని విధిగా పాటించాలి. ఏ ప్రభుత్వోద్యోగి చర్యలనైనా శాసనసభలో సభ్యులు విమర్శిస్తే, ఆ ఉద్యోగి తనపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పుకోడానికి అవకాశం లేదు. విడిపక్షాల కొక్కెలను పట్టుకు శాసనసభలో ప్రస్తావించి వాదించడలుచుకుంటే ప్రభుత్వోద్యోగులను బయటవారి సహాయంతో తమ కోక్కెలను తీర్చుకోవడానికి ప్రోత్సహించినట్లవుతుంది. అది ప్రభుత్వోద్యోగుల ప్రవర్తననిబంధనావళికి విరుద్ధం. ప్రభుత్వశాఖలు రాజకీయాలకూ, పార్టీరహితంగా, అపక్షపాతంగా ఉండాలనేది మూల ముఖ్యసూత్రం. శాసనసభ్యుడు సభలో ఒక ప్రభుత్వ వుద్యోగి విషయం వాదించడం మొదలిడితే ఆ ఉద్యోగిని తెలిసో, తెలియకో రాజకీయాలలోకి లాగుతున్నాడు అన్నమాట. పైగా యీ ధోరణి ఎప్పటికైనా ప్రభుత్వోద్యోగికే నష్టదాయకం కావున్ను.

(కాపీరైటు:– ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్సు.)

ఉపఎన్నిక

(3 వ పేజీ కొనసాగింపు)

టుందని మీరు భావిస్తున్నారా? లేక కాంగ్రెసులోని ఒక బలమైన వర్గం తమను సమర్థిస్తుందని ఆశిస్తున్నారా? ఏమైనా ఐద్వేలులో పిరిపాటి సాహసంతోకూడినదే.

ఇక స్వతంత్రపార్టీ అభ్యర్థికి లాభించే విషయాలు స్వర్గీయ చిదంబరం మంచిపేరు; కాంగ్రెసు ప్రభుత్వ అధికవన్నుల విధానం; కాంగ్రెసులోని విభేదాలు; స్వతంత్ర పార్టీ బలము. కాని యివి ఎంతవరకు సహాయకారులు కాగలవో వూహించలేము.

ఇప్పుడు స్వతంత్రపార్టీవారుగాని, కమ్యూనిస్టుపార్టీవారుగాని ఎక్కువగా అధారపడుతున్న అంశం, అభ్యర్థిత్వాన్ని నిరాకరింపబడిన శ్రీ రత్నసభాపతి బలం. నిజంగా శ్రీ రత్నసభాపతి ఈ నియోజకవర్గంలో బలంగలవ్యక్తి. వ్యక్తిగా తిమ్మకుంటే యింతబలంగల వ్యక్తి స్థానికంగా శేడనే చెప్పవలసివుంటుంది. అభ్యర్థిగా నిర్ణయింపబడినంత మాత్రాన పీరు లోపాయికారీగా వ్యవహరిస్తారా? ఇప్పుడు ఇప్పుడు కాంగ్రెసు ఓడితే ఆ చెడ్డపేరు శ్రీ సిలం సంజీవరెడ్డిని కాబట్టి, వారు అలాంటి పొరపాటు జరగనిస్తారా? గతపర్యాయం తనను ఓడించిన శ్రీ చిదంబరం కుమారుడు కాబట్టి స్వతంత్రపార్టీ అభ్యర్థిని బలపరచడని; ఇప్పుడు తన అభ్యర్థిత్వంతో పోటీ పడడమేగాక, యిందులో తనకు వరోక్షంగా ఉపకారం చేసినవాడు కాబట్టి, కాంగ్రెసులో తన వ్యతిరేక పర్టీయుడు కాబట్టి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుబ్బారెడ్డిని బలపరచడని; వారి మొగ్గు కమ్యూనిస్టుల వైపే వుండవచ్చునని–ముఖ్యంగా కమ్యూనిస్టులు గంపెడాశతో వున్న ట్లున్న ది. కడకు పీరికి ఆశాభంగం తప్పకపోవచ్చునని రాజకీయపండ్ల దృఢనమ్మకం.

చిత్రజిగత్

(3 వ పేజీ కొనసాగింపు)

ఉగాది వేడుకలు

సరోజాదేవి: ఉగాదిపండుగ తెలుగువారికి, కన్నడిగులకి ఒకేరోజు వస్తుంది. మొన్న ఉగాదినాడు సరోజాదేవి తెల్లవారుఝామునేలేచి, తలంటుకుని స్నానంచేసి, పట్టుచీరకట్టుకుని, శివపూజ చేసింది. పరిశ్రమలోనివారు ఆమెకు ఉగాది శుభాకాంక్షలందజేయడానికి వచ్చారు. వారికి లడ్డు, మైసూర్‌పాక్, పోళి మొదలైనపదార్థాలతో విందుచేసింది. ఆమధ్యాహ్నమే ఆమె ఆర్.ఆర్. పిక్చర్స్ షూటింగ్‌కు వెళ్ళింది.

జానకి: ఈఉగాదికి జానకియింట్లో కళకాంతులులేవు. ఆమె చిన్నపిల్లకు అక్షరంరోజే చిన్నమ్మవారు చూపింది. అందుకని ఆమె వండుగేమీ చేసుకోలేదు.

వాసంతి: ఆ క్షితిరాత్రి 'అనురాగం' షూటింగ్ కార్యక్రమంలోవుండి, ఉగాది ఉదయం 11 గంటలకులేచి స్నానానికి బయలుదేరింది.

గిరిజ: గిరిజకూడ వాసంతివలె 'అనురాగం' షూటింగ్‌లోంది ఉగాది ఉదయం 6 గంటలకుపచ్చి నిద్రలోయింది. 11 గంటలైనా నిద్ర లేవలేక లోయినవారికి, ఆమెతల్లి పూజకు కూర్చుంది.

రంగారావు: ఉగాదివండుగను పూర్తిగావిశ్రాంతికి వినియోగించుకున్నారు. కాకినాడ, రాజమండ్రిలలో అయన ప్రదర్శింపబోయే 'పంజరంలో పక్షులు' బాటకానికి కావలసిన పెట్టింగులను సమకూర్చుకుంటున్నారు. భోజనానంతరం అయన మహాబలిపురం లోవలో నిర్మించుకున్న గార్డెన్స్‌లో విశ్రాంతికోసం ప్రోగ్రాం వేసుకున్నారు.

మిగతా ఆర్టిస్టులు బాలామంది ఉగాది పండుగనాడు షూటింగ్ కార్యక్రమాలలో మునిగిపోయిఉన్నారు.

For Ferguson Tractor

Spare Parts and other Tractor Parts, Tractor Tyres - Tubes & A D V Equipment

Enquire:-

MAHALAXMI AGENCIES

Trunk Road—Nellore.

Tel : 390.

కేవల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. No. 26 of 1963.

తలసిల కోటయ్య ... —వాది.

(1) అలపాటి శేషమ్మ W/o వెంకయ్య, సాకిల - గోవాడ - కావలి తాలూకా

—ప్రతివాది.

యీ నెంబరువాది 1-వ ప్రతివాది వగైరాలమీద దావా మెహర్బాలు దాఖలాభూమి వగైరాలను స్వాధీనము నిమిత్తము దావా దాఖలుచేయగా నముష్టిబ్యూబో సర్వీస్ & పబ్లిక్‌కేషన్ నిమిత్తం 18-4-1963 తేదికి వాయిదావేసినారు. గాన ఆజ్ఞాపణలను వాయిదారోజు పగలు 10 గంటకు ముద్దుగాని, వకీలుద్వారాగాని తెల్సుకొనవలెను.

—మండలి సుబ్రహ్మణ్యం—అడ్వకేటు.

ప్రెస్‌అప్రెటిస్ కావాలి

ఎమ్మెల్యే ప్రెస్‌లో కంపోజిటరుగా పనిచేయుటకు యింగ్లీషు – తెలుగు చదువుకున్న కుర్రవాడు కావాలి. పనినేర్చుకొను కాలమున స్టయిపండు ఇవ్వబడును. —మేనేజరు.

ప్రపంచ ఖ్యాతిగాంచిన, కేంబ్రిడ్జి ఇంగ్లండ్, చిస్విక్ ఇంగ్లండ్‌లలో యుండే "హై" - "బుష్" రేడియో కంపెనీల అధ్వర్యాన తయారుచేయబడిన

"బుష్"

మరియు

"హై"

రేడియోలు

మా వద్ద కొనుగోలు చేసిన

అన్నితరగతుల వ్యాజులకు సరిపడే రేడియోలు - రూ. 250/- మండి, రూ. 800/- వరకు కలవు.

వెంటనే మా షోరూమును విచ్చేసి, పరీక్షించి, సంతృప్తిచెంది మా రేడియోలనే కొనండి.

రేడియో హౌస్

(గాంధీవిగ్రహంఎదుట)

ట్రంకురోడ్డు–నెల్లూరు

మరొక ప్రత్యేకత:-

అధునాతన ఎలెక్ట్రానిక్ పరికరాలతో, అత్యధికానుభవ ముగల రేడియో ఇంజనీర్లచే మీ రేడియోలను సకాలంలో సంతృప్తికరముగా రిపేరు చేసి యివ్వబడును.

చంద్రభవన్

నెల్లూరు



30 సం॥ములుగా నెల్లూరులో అందరి మన్ననపొందుతూ యున్న విలక్షణ

కాఫీ భోజనహోటల్

నెర్వీటాల్

కరముల బలహీనత - - కర్కవుపోటుకు

అంగారము, ముంబిముత్యములు మొదలగు బలవర్ధక ద్రవ్యసంపుటితో తయారుచేయబడినది. ఎట్టి నరముల బలహీనతనైనను హరించి, దక్కని దేహదారుఢ్య మొసగును. నిక్కార, నిస్సత్తువ, మలబద్ధకము, కాలుతిత,తలతిరుగుట,పాలుమాలిక, కాళ్ళు, చేతులు ముంజలు, తిమ్మిరులు, తెవిలో ధ్వని, సరిగా నిద్రపట్టకుండుట, గుండెదడ, దాతునష్టము మొదలగువాని నన్నిటిని నిర్మూలించి, ముంబికాంతిని, మతోల్లాసమును కలిగించుటలో మింతకు మించిన బొదవము మరొకటి లేదు.

8 ఔన్సీసా ₹-75 నయా పై.

ఇండియన్ మెడిసిన్‌హౌస్

విజయవాడ

బ్రాంచీలు : కాపిడి - నెల్లూరు.
కాపిడి - గూడూరు.
బజారు వీధి - కాయలుపేట.

శ్రీ పెనుశిల నృసింహ స్వామివారి
దేవస్థానము - పెంచలకోన (నెల్లూరుజిల్లా)
కళ్యాణ మండప శంకుస్థాపన

కడపజిల్లా, బ్రాహ్మణపల్లె వాస్తవ్యులు
శ్రీ నారాయణ సుబ్రహ్మణ్యంగారి
ధనసహాయముతో నిర్మింపబడిన స్వామివారి కళ్యాణమండపమునకు
కడప కాపసస్తవ్యులు
శ్రీ పుల్లగూర శేషన్నగారిచే
19-4-63 తేది శుక్రవారం ఉషఃకాలమందు
శంకుస్థాపన జరుపబడును. - భక్తులెల్లరు పాల్గొన ప్రార్థన.
—ఎ. ఎల్. నరసింహయ్య - ట్రస్టీ.

**** బ్రహ్మోత్సవము ****

శ్రీ స్వామివారికి 5-5-63 తేది నుండి పంచాహ్నిక బ్రహ్మోత్సవములు అతివైభవముగా జరుపబడును. సదరు క్షేత్రములో :- (1) కేశఖండనశాల (2) రాజగోపురము (3) ధర్మశాల (4) ప్రాకార పునర్నిర్మాణము వగైరా అభివృద్ధి కార్యక్రమములు జరుగుచున్నవి. భక్తులు తమ అమూల్య సంభావనొసంగి క్షేత్రాభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రార్థన. —ట్రస్టీ.

సమితులు

(5వ పేజీ తరువాయి)

24 తేది శాసనమండలి సభ్యుడు డాక్టరు ఎం. వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి, శ్రీ తిరుమేపల రామకృష్ణయ్య, బి. డి. ఓ. శ్రీ ఎం. శంకరయ్య ప్రభృతులు ప్రసంగించారు. —ఎ. వి.

చింతవరం: గూడూరు సమితికి చెందిన చింతవరంలో సమితి ఆధ్వర్యాన 19 నుండి 21 వరకు కుటుంబ నియంత్రణముపై గోష్ఠి జరిగినది. సమితి ప్రెసిడెంటు శ్రీ వేమా రెడ్డి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన 3 రోజుల కార్యక్రమాన్ని ఆర్. డి. ఓ. శ్రీ మొయినుద్దీన్ ప్రారంభించారు. జిల్లా మెడికల్ ఆఫీసరు డాక్టరు ఎతిరాజులు, జిల్లా హెల్తుఆఫీసరు డాక్టరు బి. శేషాద్రిరెడ్డి, శ్రీమతి వనజాక్షమ్మ, డాక్టరు అబ్దుల్ ఖుద్దూస్, డాక్టరు డి. జయరామారావు, డాక్టరు వి. ఆనందమూర్తిగారలు ప్రసంగించారు. ఈ సమ్మేళనములో 60 మంది ప్రతినిధులు హాజరై వివిధ అంశములను చర్చించారు. చింతవరం పంచాయతి ప్రెసిడెంటు శ్రీ దువ్వూరు బలరామిరెడ్డి కుటుంబనియంత్రణ ప్రదర్శనమును ప్రారంభించారు.

24 తేది జరిగిన సభలో జిల్లా పౌరసంబంధాధికారి శ్రీ రామిరెడ్డి, పిల్లి పల్లి సిటి ఆఫీసరు శ్రీ శ్యామలరావు, డాక్టరు అబ్దుల్ ఖుద్దూస్‌గారలు ప్రసంగించారు. ఎస్. ఇ. ఓ. శ్రీ చిత్రకవి ఆత్రేయ వ్రాసిన 'అంటుకోనం' అను నాటికను జయరామ స్మారక కళానమితివారు ప్రదర్శించారు. శ్రీయుతులు లోకిరెడ్డి, నరసింహారావు, ప్రసాదరావు, కృష్ణయ్య వినోద కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమారి పి. తిలకం, మాలకొండయ్యగారలు దేశభక్తి గీతాలను ఆలపించారు. హెల్తు ఇన్‌స్పెక్టరు శ్రీ సూరం శ్రీరాములు వందన సమర్పణంగావించారు.

శిబిర నిర్వహణలో శ్రీయుతులు రమణారెడ్డి, రంగారెడ్డి, సుబ్బారావుగారల సహకారం ప్రశంసనీయం. —ఎ. వి.

పొదలకూరు:- సమ్మేళనానికి కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ప్రారంభోత్సవం గావించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి అధ్యక్షత వహించిన సభలో జిల్లా ఆరోగ్యశాఖాధికారి శ్రీ శేషాద్రిరెడ్డి, ఆరోగ్యకేంద్ర డాక్టరు శ్రీ సి. లక్ష్మీనరసారెడ్డి, కుటుంబనియంత్రణ హెల్త్ విజిటరు శ్రీమతి వనజాక్షిగారలు పరిమిత కుటుంబావశ్యకతను గూర్చి ప్రసంగించారు. సమ్మేళనంలో బి.డి.ఓ. శ్రీ వి. నారాయణస్వామి, హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. రామయ్య, ప్రోగ్రెసివ్ అసిస్టెంటు శ్రీ వి. రాఘవయ్య ప్రభృతులు పాల్గొని సహకరించారు. గ్రామసేవకులు సింగు, దాంద్‌బాషాగారలు "సి బ్రతుకెంత" ఏకాంకికను ప్రదర్శించారు. డాక్టరు లక్ష్మీనరసారెడ్డిగారు వందనసమర్పణం గావించారు.

—ఖాదర్‌బాషా.

మర్రిపాడు: ఉదయగిరి సమితి ఆధ్వర్యంలో గత 15 నుండి 17 తేది వరకు కుటుంబనియంత్రణ వుత్సవాలు జరిగినవి. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకమనాయుడుగారు ప్రారంభోత్సవం జరిపారు. డాక్టరు ఎం. వి. ఓబయ్య, ఆర్. శ్యామల, కుమారి ఎం. అగస్టీన్‌గారలు ప్రసంగించారు. 26 తేది సమితి అధ్యక్షుడు శ్రీ బి. వి. చలమారెడ్డిగారి అధ్యక్షతన ప్రారంభమైన కార్యక్రమాలలో డాక్టరు శేషాద్రిరెడ్డి, శ్రీమతి వనజాక్షమ్మ, డాక్టరు సుబ్రహ్మణ్యం, డాక్టరు సి. బి. ఎతిరాజులుగారలు పాల్గొని ప్రసంగించారు. రాత్రి శ్రీ కృష్ణరాయబారం ప్రదర్శింపబడింది. మూడవరోజు సభలో శ్రీ పి. మల్లికార్జునరావుగారు జరిగిన కార్యక్రమాన్ని సమీక్షించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 200 మంది గ్రామస్త్రీలు పాల్గొన్నారు.

** పల్లెలు **

(5-వ పేజీ తరువాయి)

'ఇంటికి దీపం'లో రమేష్ పాత్రధారి వి. వెంకయ్యకు ప్రథమ బహుమతులు లభించినవి. సారస్వత, చిత్రలేఖన, క్రీడారంగ విజేతలకుగూడా అర్హతాపత్రాలు బహూకరించబడినవి.

ఉత్సవ ప్రారంభంలో హెడ్మాస్టరు శ్రీ గుర్రం రాధాకృష్ణయ్యగారు స్కూలు కార్యకలాపాలను నివేదించగా; చివర శ్రీ ఎస్. రామమూర్తి మంగళాచరణం చెప్పారు. —గో. రామానుజాచార్యులు.

లేగుంటపాడు పంచాయతీ

గత 26 తేది జరిగిన పంచాయతీ సమావేశంలో, పంచాయతీ కొన్ని స్థలంలో అక్రమముగా వేయబడి, రాకపోకలకు, గ్రామప్రజల జీవనానికి ప్రతిబంధకంగావున్న ఇండ్లను సాధ్యమైనంత త్వరగా తొలగింపవలసిందిగా తీర్మానించామని; దానిని వ్యతిరేకిస్తూ శ్రీ గుమ్మపాటి రామచంద్రారెడ్డి, వారి సహచరులు మరికొంతమందితమపైబడిమినిట్సు పుస్తకాన్ని లాగివేయుటకు ప్రయత్నించారని, దుర్భాషలాడారని, నిజాదలిస్తు మీటింగు జరుగకుండ ఆటంకం కల్గించారని, బెదిరించారని, ఈవిధంగా ఈ గ్రామంలో కమ్యూనిస్టుల దౌర్జన్యం రోజురోజుకు పెరిగిపోతున్నదని పంచాయతీ అధ్యక్షుడు శ్రీ శెట్టి బలరామరెడ్డిగారు వ్రాస్తున్నారు.

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ ఏప్రెల్ నెల పర్యటన కార్యక్రమం—

5 తేది ఇర్రిగేషన్‌మంత్రి ఉదయగిరి పర్యటనలో పాల్గొని సా. నెల్లూరు; 6 తేది మధ్యాహ్నంవరకు నెల్లూరు, సాయంకాలం కనిగిరి; 7, 8 తేదులలో ఇర్రిగేషన్ మంత్రితోపాటు వెలిగండ్లసమితిలో పర్యటన; 8 రాత్రి కందుకూరు; 9 తేది కందుకూరు, మ. 3 గం. నెల్లూరు; 10 తేది నెల్లూరు, గూడూరు, నెల్లూరు; 11 తేది నెల్లూరు, సా. కావలి; 12 తేది కోశాధికారిమంత్రి కార్యక్రమంలో పాల్గొని, రాత్రి నెల్లూరు; 13 తేది నెల్లూరు, పొదలకూరు, రాత్రి కనుపర్తి; 14 తేది కనుపర్తినుండి నెల్లూరు; 15 తేది నెల్లూరు.

జాయింటు కలెక్టరు పదవి తాత్కాలికంగా రద్దయి, ఆ కార్యభారమంతాగూడా తనపైబడిన కారణంగా శ్రీ రాజగోపాల్ తనను చూడగోరేవారికి వేళలు నిర్ణయం గావించారు. బంగళాలో ఆయా తేదీ. 9 నుండి 10 వరకు, ఆఫీసులో 10-30 నుండి 11-30 వరకు వారిని చూడవచ్చు. సెలవురోజులలో బంగళావద్ద ఉదయం 9 నుండి 11 వరకు వారిని కలుసుకోవచ్చు. తక్కినవేళలో ముందు ఏర్పాటుతో రావలసిందిగా వారి విజ్ఞప్తి.

పాస్టుపాళెం శిక్షలు

గత 19 తేది రాత్రి నెల్లూరు తాలూకా పాస్టుపాళెంలో, కాల్వతగాదాను పురస్కరించి రైతులపై దౌర్జన్యం జరిపారన్న ఆరోపణపై ఎడవల్లి రాగయ్య, కృష్ణయ్య, వెంకయ్య, రామయ్య, వడిగనేని చెంచురామయ్య, గాజుల గున్నయ్య, పారా మస్తయ్యలను రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ సుబ్బరామయ్య అరెస్టుచేసి వారిని డిప్యూటీకలెక్టరు వద్ద హాజరుపరచగా, వారు నేరం ఒప్పుకున్నందున, ఒక్కొక్కరికి రూ 200 లు జామీనుమీద విడుదలచేయబడినట్లు తెలుస్తున్నది. —ఎ. వి.

గూడూరు వార్తలు

(5-వ పేజీ తరువాయి)

రెడ్డి, మద్దెమాల సుందరరామరెడ్డి, కమీషనరు శ్రీ వెంకటరమణారెడ్డి ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు. శాసనసభ్యుడు శ్రీ ఆర్. నాదమునిరెడ్డి, డిస్ట్రిక్టు బోర్డు సభ్యులు శ్రీ కె. ఆదికేశవులు నాయుడు, శ్రీ ఎస్. యం. విలియమ్స్ గారలు వెంటరాగా మంత్రి కాళహస్తి బయలుదేరివెళ్లారు.

రైసుమిల్లు యజమానులు

31 వ తేది శ్రీ పి. సి. రెడ్డిగారి అధ్యక్షతన శ్రీ వెంకటేశ్వర రైసుమిల్లునందు రైసుమిల్లు, పిండిమిల్లు యజమానుల సర్వసభ్యసమావేశం జరిగింది. ఆ సమావేశంలో 1963-64సంవత్సరమునకు కార్యవర్గఎన్నిక జరిగింది. శ్రీ పి. సి. రెడ్డి అధ్యక్షుడుగాను; శ్రీ ముక్కామల మురహరిరెడ్డి ఉపాధ్యక్షుడుగాను; శ్రీ మనుబోలు రమణయ్య కోశాధికారిగాను; శ్రీ కె. రంగనాథమొదలియారు కార్యదర్శిగాను ఎన్నికయినారు. సభ్యులుగా ఎన్నుకొనబడిన 13 మందిలో గూడూరువాస్తవ్యులు శ్రీయుతులు బెజవాడ బాలయ్య, ఎం. వెంకటసుబ్బారెడ్డి, పోకల పాపారావుగారలు కలరు.

శ్రీరామనవమి

రైల్వే ఓవర్‌బ్రిడ్జికి తూర్పునవున్న శివసన్నిధి అవరణలో సాయంత్రం కైలాసకోన శాంత్యాశ్రమ స్థాపకులు శ్రీ జ్ఞానానంద స్వామియోగి వేదాంతముసుగూర్చి పండలాదిభక్తుల సమావేశంలో గంభీరోపన్యాసమిచ్చారు.

, , ,

2 వ తేది సాయంత్రం భక్తబృందం ఆధ్వర్యాన మాళవ్యా నగరములో జరిగిన సభాసనామార్చన పూజానంతరము ఆకాశవాణి గాయకులు విద్వాన్ శ్రీ టి. కె. సుబ్రహ్మణ్యంగారి గాత్ర సంగీత కచేరి మనోరంజకంగా జరిగింది. వారికి భక్తబృందంసాళ్వవస్త్రాలనిచ్చి సన్మానించింది. భక్తబృందం తరఫున శ్రీయుతులు డి. యస్. కృష్ణారావు, వి. వీరరాఘవయ్య, రాధాకృష్ణయ్యగారలు చక్కని ఏర్పాట్లు చేసారు.

కోట తారురోడ్డు

(5-వ పేజీ తరువాయి)

పూలమాలను చెన్నవల్లిపాళెం గ్రామస్థులు రూ 600 లకు, ఆర్. డి. ఓ. శ్రీ ఖాజా కబీర్ మొయినుద్దీన్‌గారికి వేసిన దండను కోట సమితిసభ్యులు తమ జత్తాలనుండి రూ 116 లకు, గూడలి ప్రారంభోత్సవ వెండికత్తెరను శ్రీ సారంగం శివయ్యగారు రూ 58 లకు, కోట కత్తెరను శ్రీ సారంగం మధుసూదనరావుగారు రూ 58 లకు పాడిరి. ఈవిధంగా రక్షణనిధికి రూ 832-00 లు చేకూరింది. సభకు పరిషత్తుఅధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతవహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వాకాడుసంస్థల నిర్వాహకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ప్రసంగించారు. కోటసమితిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి కలెక్టరు ప్రశంసిస్తూ మాట్లాడారు.

ఈ సభలోనే కలెక్టరుగారిచే దుగరాజపట్నం, చంద్రోదు, గూడలి, వీరారెడ్డి సత్రం, చీమలదిబ్బ, కోటగ్రామాల యానాదులకు వస్త్రదానం జరిగింది. శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి ధన్యవాదములతో నాటి కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

—వస్తగిరిఅహమ్మద్.

కనుపర్తి నిర్మాణకృషి

(5 వ పేజీతరువా)

మీద ఆధారపడకుండా గ్రామాభివృద్ధికి కృషిచేయవలసిందిగా కలెక్టరు ప్రబోధించారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, పొదలకూరు సమితి అధ్యక్షుడు శ్రీ కాకాణి రమణారెడ్డి, బి. డి. ఓ. శ్రీ నారాయణస్వామి గారలుగూడా ప్రసంగించారు. గ్రామ మహిళామండలి అధ్యక్షురాలు కుమారి నాగిశెట్టి కాంతమ్మ తాము సర్వోదయపాత్రలద్వారా సేకరించిన బియ్యాన్ని కలెక్టరుగారికి సమర్పించింది. కలెక్టరుగారి బృందం ఆ రాత్రి హరిజనవాడలో బసచేశారు.

24 తేది గ్రామ స్వచ్ఛంద దళసభ్యుల వందనాన్ని స్వీకరించి, రైతులతో చర్చలు జరిపి, గ్రామాభివృద్ధికి అవసరమైన వివిధ సంస్థలను కలెక్టరు ఏర్పాటుచేశారు. గ్రామంనుండి హరిజనవాడరోడ్డు నిర్మాణపు శ్రమదాన కృషిలో కలెక్టరుగారుగూడా పారచేపట్టి, మట్టిమోసి ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరు శ్రీ రాజగోపాల్ రెండురోజులపాటు గ్రామస్తులలో ఒకరుగా మెలగి, గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల స్వయంకృషికి ప్రోత్సహించడం, హరిజనవాడలో బసచేయడం, ప్రజలలో నూతనోత్సాహాన్ని, చైతన్యాన్ని కల్గించింది. —ఎ. వి.

కృష్ణకాంగ్రెస్ రద్దు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ మరుపిళ్ళచిట్టిగారు తాత్కాలికంగా అధ్యక్ష బాధ్యతలనుగూడా నిర్వహిస్తుంటారు. ఐతే ఆయన కార్యదర్శిని మారుస్తారా అనేదే మీమాంసాంశం. ఈ విషయంలో శ్రీ సంజీవయ్యగారి పరోక్షవుత్తిడిని చేయుటో కార్యదర్శి ఒక్కరు మారిపోయిందా మారిపోవచ్చును. మొత్తానికి ఏవిధంగాచూచినా చిట్టిగారి రొట్టె నేతిలోపడుతుంది. కాగా, పోగా, కాకాని వారికే కంటకం! ఆశెట్టి పరిణామాలకు దారితీయునో!

గ్రామ్సు : భారత్ * టెలిఫోన్ : 44
కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి
* రెడ్డీస్ కాఫీపొడి
* భారత్ వక్కపొడి
పేరు - ప్రఖ్యాతి చెందినవి.
: విక్రేతలు :
పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డికంపెని
ట్రంకురోడ్డు—కావలి

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparaju[illegible] Street, Nellore.